



జ్ఞాన యోగం


విచారణ

యోగ సంకలనము-జ్ఞాన యోగం- 1









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

కాకినాడ నాట్యకళా విజ్ఞాన గ్రంథమండలి

అయిదవకుసుమము.

యోగసంకలనము.

(శ్రీ అరవింద ఘోషుగారిచే రచింపఁబడిన యోగసంకలనమునకు
తెలుఁగు తర్జుమా.)

వాల్యూము II. భాగము I.

జ్ఞానయోగము.

వ్యాసావళి, సంపూర్ణమహాభారతము, శ్రీకృష్ణావతారము, వనసుందరి,
విహారలీల, మొదలగు పదినాటకములు వ్రాసిన
మధ్వశ్రీ) [illegible] గోపాలకృష్ణారావు, B. A., గారిచే
ఆంధ్రీకరింపఁబడి ప్రకటింపఁబడిరి.

మొదటికూర్పు 500 ప్రతులు

కాకినాడ:
రంగా అండ్ కో., యందు ముద్రింపఁబడెను.

1933.

 [వెల రు 0-12-0.



విజ్ఞాపనము.

హిందూదేశమందుఁ బ్రస్తుతమున్న యోగులకెల్ల మిన్న శ్రీ అరవింద ఘోషుగారని లోకప్రసిద్ధమే. వీ రాంగ్లేయభాషలో The Synthesis of Yoga యను గొప్పయోగశాస్త్రము రచించినారు. ఇందు సమస్త యోగమార్గములు పూర్ణముగా విమర్శింపఁబడినవి. ముఖ్యముగాఁ గర్మయోగము, భక్తియోగము, జ్ఞానయోగము, హఠయోగము, రాజయోగము, తాంత్రికయోగము, చర్చింపఁబడి, పరస్పరసంబంధములు నిర్ణయింపఁబడినవి. వివిధయోగమార్గముల నభ్యసించు విధానములు చెప్పఁబడినవి. వానిసారము సంకలన మొనరించి పరిపూర్ణయోగమార్గ మొకటి యభ్యసించుటకు సులభసాధ్యమగునట్లువర్ణింపఁబడినది. ఈగ్రంథ మాంగ్లేయభాషనుండి తెనుఁగులోనికి నాచే భాషాంతరీకరణ మొనరింపఁబడినది. దీనికిఁ దెనుఁగున యోగసంకలన మని పేరిడితిని. కొంతకాలమునకుఁ గ్రిందట నేను తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురంతాలూకా జగ్గంపేట రివిన్యూ యినస్పెక్టరుగాఁ బనిచేయుచుంటిని. అప్పుడు నాకొక యభిప్రాయ ముండెను. శ్రీ వ్యాసమునీంద్రునిచే రచింపఁబడిన శ్రీమద్భాగవతమును బద్యగద్యరూపమున నున్న దానిని సంస్కృతమునుండి తెలుఁగులోనికి మార్చవలెనని తలంచియుంటిని. కాని యాగాగ్రనివాసులగు మ॥రా॥శ్రీ కోమాండూరి రంగాచార్యులవారు దీనిమాతృకగ్రంథమును నా కొసంగి తెనుఁగుభాషలోనికిఁ బరివర్తన మొనరించిన బాగుండునని తమకుతూహలమును వెల్లడించిరి. అంతకుపూర్వమే నాకు కొన్ని యాధ్యాత్మికభావములు నాంత

యోగసంకలనము.

13 అధ్యాయము.

జ్ఞానఫలము.

కర్మయోగమార్గము పరిశీలించి, యహంకార కామవర్జితుఁ డై జీవుఁడీశ్వరునందు స్వతంత్రతగాంచునో యా ముఖ్య సోపానములనన్నిటిని విపులముగా స్పష్టీకరించితిమి. కర్మలద్వారా, దేవుని యీశ్వరుని యుత్తమాత్మను తెలుసుకొనుట, కర్మలవలన, కర్మలయందీశ్వరునితో ఐక్యమగుట, యహంకారమునుండుగాక యతని సమత్వమును యతని యునికియందు నివసించుట, యీమార్గముచే మనమాకాంక్షించు గమ్యస్థానము. ఈకర్మయోగమార్గమున, జ్ఞానయోగమిచ్చు యుత్తమజ్ఞానము, భక్తియోగమిచ్చు యుత్తమ ప్రేమావేశములు మనకు సంభవించుననుట స్పష్టము. కాని కర్మమార్గమున మనకు మొదట సంభవించు ప్రత్యేకజ్ఞానమేదియనగా సృష్టిజీవులందు స్వభావకార్యముల నిర్ణయించి చేయుంచు సర్వవ్యాపకాతీత యుత్తమపురుషుఁడా యాత్మయని. ఈకర్మమార్గమునందే గలిగెడి ప్రత్యేకభక్తి యేదనగాఁ బ్రపంచముయొక్క, తత్కార్యము

లయొక్క ప్రభు వీశ్వరుఁడేగాన నతనికి యాత్మార్పణ మొనర్చుట భక్తి యోగము. సమస్త కర్మనివేదనము చేయుట. నిరాకారుఁడగు నుత్తమాత్మ యనఁబడు నీశ్వరుని సాన్నిధ్యమందునిలిచి, యతనిలోఁ నివసించునప్పుడు సమస్తజ్ఞానము, సమస్తభక్తి మనకు రాఁగలవు. త్రిమార్గములయొక్క తక్కిన రెండుమార్గములకు సంబంధించిన ప్రత్యేకవిధాన శిక్షవలన యీభక్తిజ్ఞానములు తమంతట తాము ప్రాప్తముగా కలుగుచున్నవి. ఈమార్గముల నొకటి తరువాత నొకటి విమర్శింతము.

మనము కర్మయోగముతోఁ బ్రారంభించితిమి. ప్రస్తుతకాలమున బహుజనులయందు మేల్కాంచిన జీవత్వ మనుసరించుచున్న మార్గమిదే. కర్మజీవితములు ప్రస్తుతపు మనుష్యాభ్యాసకు సంబంధించినవి. భక్తిజ్ఞానములకన్న జాతీయ మనోవ్యాపారమందెక్కువ పని చేయుచున్నవి. కాని తామునిమసించు యుగవర్ణనములనుబట్టి, లక్ష్యార్థములబట్టి, జాతికొఱకు, దేవునికొఱకు చేయఁబడు కర్మలయందాసక్తతనుంచు ప్రకృతి స్వభావమునను భక్తిజ్ఞానము తక్కువగా నున్నవి. అట్టివారు భక్తిజ్ఞానములతోఁ బ్రారంభింపుదురు. కర్మమార్గముతో వారు ప్రారంభింపరాదు. మనము నిర్ణయించినదానికన్న పొందిన లక్ష్యార్థములకన్న మనకు స్వభావమే దారి చూపింపఁగలదు. అది చూపించుమార్గ మవలంబించితిమా త్వరలో తప్పక గమ్యస్థానము చేరఁగలము. కర్మయోగమునకుఁగల ముఖ్యవిషయములు, ముఖ్యవిధానముల విపులఫలముల నెల్లు పరిశీలించితిమా యిప్పుడు జ్ఞానయోగమును బరిశీలింతము. ఈయోగమునకున్న ప్రస్తుతవిధుల, నియమిత శబ్దములుగాక, యీవిధిశబ్దాంతర్గత విషయములఁ బరిశీలింతము. జ్ఞానయోగమునకు ముఖ్యముని హిందూదేశమందు చిర

కాలమునుండి యంగీకరింపఁబడిన ప్రపంచస్థితి వినాశమనిగాక, పూర్ణయోగమునకిది యొకభాగమని పరిశీలింతము. ఆ పూర్ణయోగమీశ్వరుఁడు స్వచ్ఛమగు నిర్వికారాత్మకన్న వేరుకాదనియు, ప్రపంచమందున్న దేవుఁడు ప్రపంచాతీత నిశ్చలునికన్న వేరుకాదనియు, తెలుసుకొనుచున్నది. ఆపూర్ణయోగము దివ్యప్రశాంతత్వమే మూలముగాఁగల దివ్యవిలాసమును, దివ్య నిర్వికారముచే నేర్పడిన దివ్యకర్మను, నిశ్శబ్దమునుండి స్వయముగా నుద్భవించునదే యాశబ్దమని యంగీకరించుచున్నది.

కాబట్టి మనము మూలమునకుఁ బోవలెను. జ్ఞానయోగమునుగురించి మనము ప్రశంసించునప్పుడు, సాధారణముగా జనులు తెలుసుకోనట్టియు, మనము పొందఁ గాంక్షించునట్టియు, ఫలము జ్ఞానమునకుఁ గలదని మనమెంచవలెను. ఆఫలము ననుసరించి మన భావసూప వస్తుసాధారణ జ్ఞానమునకన్న వేరగుస్థితి జ్ఞానమునకుఁ గలదని తలచవలెను. ఆస్థితినొందుటకు, నాఫలము సాధించుటకు, సాధనములు సామర్థ్యములు జ్ఞానమునకు గలవని గ్రహించవలెను. ఈసాధన సామర్థ్యములు సాధారణ జ్ఞానోపకరణములతో ప్రారంభించుట కావశ్యకమైనను, మనము వెదుకుచున్న యింద్రియాతీత మనోతీతఫలము నొందుటకువానినితప్పక నతిక్రమించవలెను. కాబట్టి మనకుసాధ్యమైనంత పూర్ణముగా మొదట యాజ్ఞానఫలము, జ్ఞానస్థితి జ్ఞానసాధన సామర్థ్యముల నిర్ణయించవలెను. ఆ నిర్ణయానుగుణ్యముగ మన యోగముయొక్క యుద్దేశ్యవిధానము లుండును.

మన పూర్వఖండమందు స్థిరపడియున్న జ్ఞానయోగమతము నిర్ణయించినరీతి నీఫలస్థితి సాధనములన నెట్టివో స్పష్టముగా మనము మొదట చెప్పవలసియున్నది. ఆపేర్లే మనముపయోగించిన

ను వేరర్థమున నుపయోగింతుము గనుక, కర్మలను [illegible]
కలుగకుండునటుట్లు చేయకతప్పదు. ఈమనోమముల [illegible]
స్థను, స్థితిశూన్యము, లేక బహిర్వ్యాపస్థితి శూన్యమ[illegible]
మగు సతీతస్థితి కలదని, యదేజ్ఞానమునకు ఫలమని [illegible]
డస్థితి యజ్ఞానమని వప్పుకొనుచున్నది. [illegible]
మస్థితులుసహింపను గాఢాజ్ఞానములని, [illegible] పరిపూర్ణ [illegible]
న్వేషించువారు [illegible] చెప్పుచున్నది. [illegible]
రాత్మ [illegible] శూన్యము (Nihil) జ్ఞాన [illegible] నిరా
యహంకార (ego) వినాశమే, [illegible]
య కార్యవినాశమే, [illegible] శూన్యమే,
ణశాంత నిర్మలానందమే జ్ఞానస్థితియనిరి. [illegible]
మనస్కమునుసాధనమనిరి. [illegible]
కొఱకు, జ్ఞానమార్గము [illegible]
ఈకర్మ హింసాశాస్త్రములు [illegible]
నుసరించి పూజావిధానము [illegible]
పరోపకారియుండునా త్మ వినా [illegible]
యుంచు యస్తవిధమార్గమునుం [illegible]
తునకు నిర్వాణావస్థ నొందుటకు గర్మలు [illegible] నే. నిర్వా
సము కానప్పుడు కాని ముక్తినిష్ఫలము. [illegible]
యుండుట జ్ఞానయోగికిమునకు [illegible]
ఘ్యమగు నభ్యంతరము. ఉ [illegible] నిర్వాణావస్థ [illegible]
గాన, కర్మలనే నమ్మిన వానికిది [illegible]
పేరిమ, పూజలు, పరిపక్వము కాని [illegible]
విధానములనబడుచున్నవి. ఆభక్తి [illegible] పూజలు [illegible]

నుత్తమునకు పునఃశోన్నతమున కర్పింపఁబడుచున్నవి. కాని యుక్తము జ్ఞానమందట్టి వేగునస్తువలేదు. అంతరాత్మ యొక్కటో, లేక యాత్మ శూన్యమో నిలచియుండును. కాబట్టి పూజచేయువాఁడు, భక్తిప్రేమలఁ జూపువాఁడుండఁడు. వానిని ప్రతిగ్రహించు వాఁడుండఁడు. భావముమట్టుకే నిలచియుండును. జ్ఞానమందాభానము సహితము స్థిమితమొంది సమస్తమునకు స్థితినిచ్చుచున్నది.

కేవలజ్ఞానయోగమునకు ముఖ్యవిషయములిట్టివి. బుద్ధిచేత నది కలుగుచున్నదని మనకు తోఁచఁగలదు. మనలోని యోచకుఁడు తనకంటె వేరగువానియందు ప్రత్యేకసంసిద్ధినొందుట కింద్రియ హృదయమానస జీవితములనుండి వేరగుచున్నాఁడు. ఇట్టి యభిప్రాయము కలుగుటకు కారణమేమనగా, మన సమస్తకార్యములు నిర్మాణములు తనవృద్ధిమార్పుల కంటనట్టి, నిజతత్వమందు మార్పు లేనందున సమస్తకార్యములకు మించినట్టి, యీశ్వరుఁడు వ్యక్తితోఁ జేయు నిర్మాణములగుటే. మానసవ్యాపారముల నన్నిటిలో యోచన (thought) సమస్తకార్యములఁ జూచుచు, నన్నిటిని మించు జ్ఞాతయను విషయమున యీముఖ్యపురుషునకు సామీప్యము కలదగుటే. హృదయము మొదలగు నితరవృత్తులు సహితము వాని వ్యాపారములందు బాహ్యసంతుష్టిచేతనో లేక సదా యసంతుష్టిచే వినాశమొందుటచేతనో యప్రయత్నముగా బ్రశాంతత్వమొందినను ముఖ్యముగా నవి కర్మలఁ జేయుంను వృత్తులే. కాని యోచన (thought) సహితము పనిచేయు వృత్తియైనను, తాను స్వయముగా వ్యక్తితో నిచ్చగించి నెన్నుకొనుటచేతను, సమస్తకార్యముల మించినయాత్మను ప్రకాశమాన మేధాశక్తిచే గ్రహించుటచేతను, నిర్వికారత్వమొందుట కెక్కువ సామర్థ్యముకలది. అంతేగాక, మనము

మానసికజంతువులమగుటచేతను, మానసములను వికసింపచేయుటకు యోచన మనకు ముఖ్యసాధన మగుటచేతను, యోచనాన్యస్థులగు ధ్యానధారణాసమాధులు మనము వెతుకుదాని గ్రహించుటకు ముఖ్యోపకరణము లగుచున్నవి. మన ప్రయాణమందు మార్గప్రదర్శకులగుచున్నవి.

ఇది పూర్వభావము కాదు. నిజమునకు యోచన సాహాయ్యము చేయువాఁడు. మార్గము చేయువాఁడు. యజ్ఞమునకు ముఖ్యకార్యకర్తయగు యధ్వర్యుఁడు, ప్రయాణమున మార్గప్రదర్శకుఁడు, సంఘమునకు నాయకుఁడు, యిచ్ఛ (will) యగుచున్నది. ఆయిచ్ఛ మనము కోరునట్టి హృదయమందలికోరిక మానసికాంగీకారము కాదు. తన యందాగియుండు మనలోని బలవత్తరమైన శక్తి. అది మన వ్యాపారమును నిర్ణయించుచున్నది. మనహృదయము బుద్ధి దానికి వ్యక్తి లేని కింకరులు. ఉపకరణములు. ఆత్మ సమస్తవ్యాపారములకుందని వానిచే బంధింపఁబడదన్నమాట నిజమే. కాని సమస్తవ్యాపారము లాత్మజన్యములని యాత్మచే నిర్ణీతములని, యాత్మకన్న భిన్నపదార్థకార్యములుగాక, జ్ఞానస్థితియందు తన స్వశక్తియొక్క రూపములని చెప్పుటసహితము నిజమే. ఈవ్యాపారమందాత్మ తన సంసిద్ధికొఱకు బ్రయత్నించుచున్న వ్యక్తిగల యిచ్ఛను (will) వెల్లడి జేయుచున్నది. ఆయిచ్ఛకు (will) తన స్వానుభవజ్ఞానముతో నేకత్వమెట్లో తాను వెల్లడించ ప్రయత్నించుచున్న జ్ఞానముతో నట్లే. దానిలో భాగమగు మనలోని యిచ్ఛ, మనలోనిప్రబలశక్తి, స్వస్థిరూప మొందుచున్నది. యోచనయొక్క బహిరంగవ్యాపారములకన్న నగాధమగు నుత్తమునితో నది యెక్కువ సన్నిహితసంబంధము కలదై యున్నది. కేవలజ్ఞానయోగము సాధనకు ముఖ్యమైన యుక్త

ము మార్గమని మన మంగీకరించక పూర్వము యిచ్ఛ (will) ప్రపంచమునం దెట్లున్నదో మనయం దెట్లున్నదో తెలుసుకొనవలెను.

యోచన (thought) తన ప్రత్యేక సంతృప్తికే చూచుకొనకూడదు. కొంతవరకది హృదయప్రాణముల మరి యితర యవయవముల నడపించునది. కాబట్టి తనయొక్క పూర్ణసంతృప్తిగాక, యితర యవయవములకుసహితము పూర్ణసంతృప్తిసంకల్పింపబడినదో లేదో చూడవలెను. ప్రపంచమం దీశ్వరేచ్ఛ కుద్దేశ్య మింద్రియజనితజ్ఞానముద్వారా, మనసుచే కల్పింపబడు సజ్ఞానవ్యాపారమందవతరణమేయై, యోచనద్వారా మనోనిర్మితమగు జ్ఞానముయొక్క నిర్వికారత్వమం దారోహణమేయైన యెడల, నప్పుడు ప్రత్యేక నిర్విషయిక యోచనమార్గ మొప్పుకొనదగినదే. కాని ప్రపంచతత్వమిట్టి స్వల్పభావముగాక, ఘనమై బహుముఖమై కాన్పించుచున్నది. యోచన తన నిర్విషయిక ధోరణి ననుసరించక, హృదయప్రాణములు శరీరము సహితము దివ్యజ్ఞాన పురుషునియొక్క రూపములని యవి యిప్పుడు తన పరిపూర్ణాత్మ వ్యక్తిని తిరిగి పొంది యనుభవించుటకు సాధనములని తలచినయెడల, సర్వస్థితుల దివ్యసంతుష్టి నొందించు పరిపూర్ణస్వామి యీశ్వరేచ్ఛ (Supreme will) కుద్దేశ్యమని యెప్పుడు యోచన తెలుసుకొనవచ్చును.

ఇంతకు మన మాత్మజ్ఞానమునందు నవలంబింపవలసినది లయవిధానమా? నిర్వికారత్వమం దైక్యమొందుటకు దేహము, జీవిత మింద్రియములు, హృదయము, యోచన నొకదానితరువాత నొకటి విడువవలసినదేనా? లేక యుపకరణమేదైనను, పరిపూర్ణమగు నాత్మ సంసిద్ధి నొందుటా? విడువతగినది యజ్ఞానమొకటే.

అహంకార రూపమగు దేహభ్రమ. మనోమయ ప్రాణమయ సంతుష్టిరూపమగు జీవితభ్రమ. వస్తువికారములకు ద్వంద్వవిషయములకు లోబడు నింద్రియభ్రమ. కోరికలు ద్వంద్వగుణములుకల హృదయభ్రమ. వస్తుసత్యత్వత్యాగములు ప్రత్యేకధారణలుగల యోచనభ్రమ. పరిపూర్ణయాత్మ సంసిద్ధి కావలసియున్న యెడల ప్రేమ; యానందము, భక్తిపూజలను స్వతస్సిద్ధహృదయవృత్తుల సమర్థించు హృదయముయొక్క యనుభవ పరిపూర్ణత్వముండవలెను. వస్తురూపములయందు దివ్యసౌందర్య శ్రేష్టత్వముకొఱకు ప్రయత్నమును సమర్థించు యింద్రియపరిపూర్ణత్వముండవలెను. కర్మలసమర్థించు జీవితపరిపూర్ణత్వ ముండవలెను. నిర్వ్యమయిక జ్ఞానేచ్ఛగలయోచన పరిపూర్ణత్వముండవలెను. దేనియందీవృత్తులు దమనతిక్రమించి కలసి యేకమై తమయనంతస్థితులనొందగలవో యట్టియుత్తమస్థితియేదో కలదు. అది యీవృత్తులకన్న భిన్నమై వానిని బాఱదరునది కాదు

ఇదే మనము పెట్టుకున్న యుద్దేశ్యము. పూర్ణయోగమునకిదేయర్థము. జ్ఞానయోగము నీపూర్ణభావముతో నీసంకలన విధానముతో సరిపుచ్చునప్పుడు మనజ్ఞానఫలము, జ్ఞానస్థితి కేవలజ్ఞానయోగమందున్న శబ్దములతోగాక, విపులార్థముగల వేరు శబ్దార్థములతోఁ జెప్పవలసియున్నది. మనముపయోగించదలచిన సాధనసామర్థ్యముల సహితము విపులముగా దెలుపవలసియున్నది.

జ్ఞానఫలమొక్కటె. అది దైవము—వ్యష్టిజీవునితో వాని సంబంధములందును బ్రహ్మాండముతో దాని సంబంధములందును వాఁడువ్యష్టి సమిష్ట్యతీతత్వమం దేకముగా నున్నాఁడు. నిజజ్ఞాన

మనగా మన కిట్లు తెలియుచున్నది. ప్రపంచము వ్యష్టిమనుజుండు పైకి మనకుం గాన్పించునదే కాదని, యుత్తమజ్ఞానశక్తిచే వికాస మొందువరకు మనమానసేంద్రియ జన్యజ్ఞానము నిజమైనది కాదనియు, ప్రపంచము వ్యష్టిమనుజుం డేదిగాం గనుపించుచున్నాఁడో యది వారి నిజస్వరూపవిగ్రహమే. తద్విగ్రహద్వారమున మనము నిజతత్త్వ ప్రవేశ మొందఁగలము. మానసేంద్రియజ్ఞానమంత ప్రమాదభరితమైనను, పనిచేయుటకు నొకటి సోపానము. తద్విషయముల నింద్రియజ్ఞానతీర్మానముల, స్థూలమేధాశక్తితీర్మానముల సరిచేసి వికసింపఁజేయునట్టి స్వచ్ఛమగుబుద్ధిచే దిద్దవలయు. తరువాత తెలివిని యతిక్రమించునట్టియు స్వచ్ఛమగు నిర్గుణవిషయిక తార్కిక శబ్దార్థముల ప్రత్యక్ష జ్ఞానానుభవముగా మార్చి జీవ సాక్షాత్కారము గలిగించునట్టియు, జ్ఞానముచే దిద్దవలెను. ఇది నెరవేరిన మానసేంద్రియముల యజ్ఞానము, మానుష సామర్థ్యములు జ్ఞానపురుషుఁడు (ఈశ్వరుఁడు) చేయు గొప్పతప్పిదములు, నిరుపయోగ నిగ్రహములుగాక, యాపురుషుని యాత్మావిర్భావముకొఱ కేర్పడిన గరిడీస్థానమనియు, ప్రపంచరూపమున యాత్మవికాస స్వాధీనములకొఱ కేర్పడిన భౌతికసంబంధమైన పునాదియనియు మనకుఁ దెలియఁగలదు.

వ్యష్టిమనుజుని సందర్భమున నానిజతత్త్వము మనయుత్తమాత్మయే. జ్ఞానమా యుత్తమాత్మను వెతుకుచున్నది. గనుక భ్రమపెట్టు పైయాకారముల నిరాకరించుచున్నది. మన శరీర మాత్మగాదనియు, దానియాకారమని చెప్పుచున్నది. అనాత్మవాదమునకు (Materialism) మూలమేదియనగా స్థూలనాశమస్తిష్కానుభవము సమస్తము వస్తుతత్త్వమనుట. ఆయనుభవము, పైయాకారమే నిజస్వరూపమను, భ్రమపడుటచే మాయ యనబడుచున్నది స్థూలనా

శమేధస్సులు ప్రాణశక్తి పనిచేయుటకు మూలములు. అవియాత్మను దాని కార్యస్వరూపముతోఁ గలుపుట కుపయోగపడుచున్నవి. భౌతికవ్యాపారములు స్థూలవిషయములు. వానివలన జీవుఁడు తన జ్ఞానములవెల్లడించి జడమందు స్థాపించుచున్నాఁడు. అవిభాష, లేఖ, చిత్రలేఖనము, గుర్తులు. స్వయముగా వస్తునిజతత్వము కానేరవు. శరీరనాశమేధస్సులందు పనిచేయు ప్రాణశక్తిసహితము మనయాత్మ కాదు. అదియొక యాకారము. ప్రాణవాదమునకు (Vitalism) మూలమేదనగా, వస్తుసముదాయమునకు కారణమగు జడమును సాధనముగా ప్రాణముచేసుకున్నదనుట. అట్టి ప్రాణశక్తియొక్క (Life force) యనుభవముకూడ భ్రమయనబడుచున్నది. అది నిజస్వరూపమునకు మారుగా బహిరాకారమునే గ్రహించును. ప్రాణశక్తియనగా తన్నుమించినవ్యక్తి యాశక్తిస్వరూప మొందుట. ఆ వ్యక్తి మానసమునకే తెలియఁబడుచున్నది. మనస్సు వెలికి ప్రాణనిర్మితముగాఁదోఁచినను నిజమునకది ప్రాణరహస్యము. దాని తుదిభావమగుచున్నది. ఎందుకనగా, మనస్సు, ప్రాణముయొక్క బహిస్స్వరూపముగాక ప్రాణమే దేనియొక్క ప్రకాశరూప్యమగు స్వరూపమో యట్టి దానిస్వరూపము. కాని మనమానసత్వముసహితే మాత్మకాదు. అదియొక యాకారముమాత్రమే. స్థూలప్రపంచము కల్లయను వాదమునకు (idealism) మూలమేమనగా, మనస్సునందు వస్త్వాకారములున్నననుట. అట్టిమనస్సు వస్తురూపముల సృష్టించుచున్నదను యనుభవము సహితము భ్రమయనబడును. ఏలననగా, నీయనుభవముసహితము నిజస్వరూపమును తెలుసుకోనక, పైయాకారమునే తెలుసుకొనుచున్నది. మానసత్వముచే బంధింపఁబడక, దానిమించునట్టి వ్యక్తస్థితియొక్క విలాసమే మనస్సు. ఈవిధమున జ్ఞానము, మనస్థితియొక్క మొదటి ముఖ్యస్వభావమైనట్టియు, మనో

ప్రాణశరీరాబాధ్యమైనట్టియు నాత్మానంద యాత్మజ్ఞాన విశుద్ధస్థి
త్యానుభవమిచ్చుచున్నది. ఇదే మన యుత్తమాత్మ.

బ్రహ్మాండసందర్భమున నానిజతత్వము, బ్రహ్మమనఁబడును. బ్రహ్మాండమును విభజింపగా నేర్పడినవి, శక్తిజడములు, నామరూపములు, పురుషప్రకృతులనఁబడుచున్నవి. బ్రహ్మాండము నిజమున కేదో యది కానేకావు. మన సమస్తము మనో ప్రాణ దేహా బాధ్యమైన యుత్తమాత్మయొక్క విలాసరూపములైనట్లే బ్రహ్మాండము, శక్తి జడములచే నామరూపములచే, పురుషప్రకృతులచే నబాధ్యమైన యుత్తమస్థితియొక్క విలాసరూపము లగుచున్నది. అంతట మన యుత్తమాత్మయు బ్రహ్మాండస్వరూప మొందిన యుత్తమస్థితియు నొకస్థితేననియు గ్రహింతుము. వ్యష్టిమనుజుఁడు సర్వవ్యాపకుని స్వరూపమైయున్నాఁడు. తన యుత్తమాత్మను తెలుసుకొనగా తన స్వ స్వరూపము సగుణత్వ వ్యష్టత్వములుగాక, యీసర్వవ్యాపకుఁడేనని తెలుసుకొనుచున్నాఁడు.

కాని యీయుత్తమస్థితి వ్యష్టి ప్రపంచములచే బాధింపఁబడకుండుటవలన, జ్ఞాన మీరెండువిషయముల త్యజించి, వాఙ్మనసముల కగోచర మనామిక మతీత మనఁబడు పరిపూర్ణత్వభావము కలిగించుచున్నది. ఆపరిపూర్ణమును సగుణమని గాని నిర్గుణమనిగాని చెప్పఁజాలము. అది సగుణ నిర్గుణముల కతీతమైనది. దాని నేకత్వమనిగాని బహుళత్వమనిగాని చెప్పఁజాలము. అది యేకత్వ బహుళత్వభేదరహితమైనది. దానికి గుణముగాని గుణరాహిత్యముగాని నిరూపింపఁజాలము. గుణమున కతీతమైయున్నను, నిర్గుణముచే బాధింపఁబడదు. అనంత గుణభరితమై యున్నది. ఉత్తమనిర్గుణాత్మగాను వ్యష్టిజీవుఁడుగా నావిర్భవించునదదే. అదే యీశ్వరుఁడు,

యుత్తమాత్మ, యుత్తమపురుషుఁడు. సమస్తము. కాని జ్ఞానము కలిగించునది మేధాసంబంధమైనభావమే కాదు. అది మానసమున కగోచరమైనను మనవ్యష్టిద్వారమున, బ్రహ్మాండరూపనామద్వారమున బ్రహ్మమనఁబడు నాయాత్మను మనము తెలుసుకొన్నట్లు యాత్మయొక్క జ్ఞానమువలననే మననిజాత్మ దేని స్వస్వరూపమగుచున్నదో యాపరిపూర్ణత్వస్థితియని తెలుసుకొనుచున్నాము.

ఇదే యంత్యమగు సమగ్రజ్ఞానము. మానుషయోవస దీనిని మించి పోఁజాలదు. మన మానసము లనేకవిధముల దానిఁ జర్చించవచ్చును. మన కిష్టమువచ్చిన వేదాంతముల గల్పించవచ్చును. దాని తగ్గించి మార్చి యొకపక్షము బలపరచి మరియొక పక్షము క్షీణింపఁజేసి యసంపూర్తియగు తప్పు తీర్మానములఁ జేయవచ్చును. మన యోచనానుభవముల తుదివరకు పొడిగించితిమా మనకువచ్చుజ్ఞానమిదే. జీవునిపూర్ణానుభవము నిరాకరించి తగ్గించి యీయనంత సత్యమును బారదరమైనము. కాని మనభావములు మన మేధావికారములు, యసంపూర్తి విమర్శలాసత్యమును మార్పఁజాలవు. మనము దానినుండి దేనిని తీసివేయఁజాలము. ముఖ్యమైన దేదియు దానికిఁ గలుపఁజాలము. అట్టి ప్రయత్నము భ్రష్టత్వము దెచ్చును.

కాబట్టి జ్ఞానయోగమునకు ఫలము సమస్తమందును సమస్తమునకు వెలిని నివశించునట్టియు, వ్యష్టిమనుజునందును బ్రహ్మాండమందు నావిర్భవించునట్టియు, నాయనంత నిజతత్త్వముకన్న నాత్మ బ్రహ్మ మతీతమునకన్న వేఱులేదు. ఆత్మజ్ఞానముగాని, బ్రహ్మాండజ్ఞానముగాని, యేజ్ఞాన మభ్యసించినను, దానిలో మధ్యనిలుచుటకు మనము కోరినఁదప్ప, లేకున్న తుద కీస్థితికే వచ్చెదము. జ్ఞానమార్గము తుదివరకభ్యసించిన ఫల మేమని ప్రశ్నించవలసియున్నది.

స్పష్టమగు మూఁడు సాధ్యములు గాన్పించుచున్నవి. (1) అగోచరమంశవ్యక్తమందు సమస్తప్రపంచత్వవ్యష్టిత్వములవిడచుట. నిర్వాణమనఁగా బౌద్ధులకుగల యభిప్రాయమిదే. (2) నిర్విషయిక నిర్గుణాత్మయందు సగుణత్వము విడచి ప్రపంచస్థితితో సంబంధముపెట్టుకొనకుండుట. (3) వ్యష్టి ప్రపంచవృద్ధికి సహాయపడుటకు మనలో వ్యక్తమగుచున్న దివ్యేచ్ఛకలిగి, యాత్మ బ్రహ్మమతీతుఁడెట్లు ప్రపంచస్థితి నంగీకరించెనో యట్లే మన మంగీకరించుట. ఈమూఁడవది పూర్ణయోగమునకు ముఖ్యమని సదా యంగీకరించుచుంటిమి.

జ్ఞానమార్గమునకు బ్రహ్మాండస్థితివినాశమవుసరముకాదు. ఎందుకనఁగా మనము దేనితోఁ జేయుదుమో దేనియందు బ్రవేశింతుమో దానికిఁ బరిపూర్ణజ్ఞానము కలిగియున్నది. తత్ జ్ఞానముచేతనే ప్రపంచవిలాసమును భరించుచున్నది. జ్ఞానప్రాప్తిరాగా ప్రపంచము యొక్క ప్రయోజనము సిద్ధించును. కాబట్టి దానితోఁ బనిలేదు. కాని బ్రహ్మాండ మంత్యమొందునని మనము భావించరాదు. ఏలనన, మనకు మొదట కలిగినదేది ? వ్యష్టిమనుజునకు తన నిజస్వరూపమందాత్మజ్ఞానముమాత్రమే. కాని సృష్టియందు బ్రహ్మముయొక్క యాత్మసంసిద్ధి కావలసియున్నది. (వ్యష్టిద్వారమున మనుజునందును, సమష్టిద్వారమున యతని కర్మలచే నితరులందును) గొప్పవారుచేయవలసిన పనియిదే. మన మహంకారవ్యక్తితో నెంతకాలముందుమో యంతవరకు నాయాత్మసంసిద్ధి పొందఁజాలము. ఆయహంకారవ్యక్తి దానిజ్ఞాన్ని తయారుచేయును. దేనిని సంపూర్ణమొందింపఁజాలదు. సృష్టిలో బ్రహ్మముయొక్క యాత్మసంసిద్ధి బ్రహ్మజ్ఞానమొందుటచే సాధ్యమగుచున్నది. కాబట్టి జీవన్ముక్తుఁడు జీవయాత్ర నంగీకరించుటయే సరి సంభవించును.

కాబట్టి జ్ఞానఫలము ద్వివిధము. కేవలయాత్మను తెలుసుకొనుటకుద్దేశించుచున్నాము. కాని సృష్టిలోనియాత్మను జ్ఞానముద్వారా తెలుసుకొనుటకుద్దేశించవలెను. బ్రహ్మగును బ్రహ్మము నేగాక, బ్రహ్మాండమందు తెలుసుకొనవలెను. అనిర్వచనీయుఁడగునతనిని గాక, వ్యష్టిసమిష్టులందతని వికాసమునుకూడ తెలుసుకొనవలెను. ఇది పరిపూర్ణజ్ఞానము. దానిని పూర్ణ్యముగా సంగీకరింతము. సర్వప్రదేశములు, సర్వస్థితులు, సమస్తమొక్కటే యనియు, తానదేనననకు సంబద్ధముగాననంతయేకత్వమందు జ్ఞానము భిన్నత్వమంర్పు రుచుననియుఁ తెలుసుకొనవలెను. జీవన్ముక్తుఁడు ప్రపంచమునందు నివశించి పనిచేయుచున్న మాత్రమున తనయేకత్వమును గోల్పోఁడు. తనజ్ఞానమును విడునఁడు. కారణ మేమనఁగా, నుత్తమము స్వరూప వినాశమందే గాక; ప్రపంచమందు సహితమావిర్భవించియున్నది.

యోగసంకలనము.

14 అధ్యాయము.

జ్ఞానస్థితి.

కేవల దేవత్వమేగాక, ప్రపంచమం దావిర్భూతమైన దేవత్వమునహితమగునాత్మయే యోగజ్ఞానమునకు ఫలమగునేని, ప్రాణజడభావకర్మలయొక్క బహిరాకారములగు మనసాధారణప్రయోజనములే జ్ఞానఫలమెంతమాత్రముకాదేని, యోగముపొందగోరు జ్ఞానమునగా సాధారణజనులనుకొన్న యర్థముకాదని స్పష్టమగుచున్నది. మనయింద్రియజన్యజ్ఞానముపై తత్ జ్ఞానవిమర్శపై నాధారపడి స్వచ్ఛనుగు మేధోసంతుష్టికి, మనతోటిప్రాణిజనుల రక్షించి బాగుచేయుటకు, బాధించి నాశముచేయుటకు, సహాయముచేయుటకు, హానిచేయుటకు మానుషోపయోగములకై స్వభావశక్తులవినియోగించుటకు, మనజీవితముల పరులజీవితముల నడుపునపుడు జ్ఞానమొసగునట్టి శక్తిసామర్థ్యములకు, పరిగ్రహింపబడి, ప్రాణమానసస్థూల విషయముల తద్ధర్మములవిమర్శనమే సాధారణముగా జ్ఞానమనుకొందుము. సమస్త జీవితమునకు సంబంధించిన వగుటచే యోగమున కీవిషయముల

న్ని కావలసినవే. పరుల హానికొఱకు, పరుల సంరక్షించుకొఱకు నాత్మజయముకొఱకు, నాత్మసంతుష్టికొఱకు వినియోగించదగిన యోగముకలదు. కాని "సమస్తజీవిత"మనగా ప్రజలిప్పుడు నడుపుచున్న జీవితమేగాక, జనమున కసాధ్యమై వారిచే నింతవరకు పొందఁబడని గొప్పస్థితి. ఇదే యోగశిక్షకుగల విచిత్రఫలము.

మన మనుకొనుచున్న యీయున్నతస్థితి వృద్ధిఁజెందినమానసముకాదు. గొప్పబలముగల శక్తికాదు. స్వచ్ఛమై నీతియుక్తమగు నడవడికగాదు. దాని యాధిక్యత యూహింపఁబడిన సోపానమందేగాక రకమందున్నది. అది మన విధానముయొక్క మార్పునందేగాక మనమూలముయొక్క మార్పునందుసహితమున్నది. యోగజ్ఞానము మన సమస్తస్థితిమూలమేదో దానికొఱకు బ్రయత్నించుచున్నది. ఉపనిషత్తు చెప్పుచున్నట్లది దేనియొక్క సరియైన జ్ఞానముచేత సమస్తముయొక్క సరియైన జ్ఞానము కలుగుచున్నదో దానిఁగనుకొని పొందఁ బ్రయత్నించుచున్నది యోగజ్ఞానము మనకు గాన్పించు నీసమస్తప్రపంచము,మనకు గోచరముగాక నందుండుసమస్తము మానసేంద్రియాతీతమగు దానియొక్క బహిర్వికారముతేయను నూహతో ప్రారంభమగుచున్నది.దాని పొందుటచేతనే ప్రపంచమును సరిగ తెలుసుకొనగలము. ఏలననగా నింద్రియము లింద్రియజనిత మేధోవిమర్శన లిచ్చు జ్ఞానము నిజమైనజ్ఞానముకాదు. అవి పై యాకారముల శాస్త్రము. ఈయాకారములు సహితమవి దేని యాకృతులో యానిజతత్వ మెరుగువరకు బాగుగఁ దెలియఁబడనేరవు. ఈనిజతత్వము వానియాత్మ. అన్నిటికి యాత్మయొక్కటే.

స్థూలమును మన మెంత పరిశోధించిన తసూక్ష్మముగ మన యాత్మయొక్క, మనయొక్క, దేవుఁడని చెప్పఁబడు దానియొక్క

జ్ఞాన మొందజాల మనుట నిశ్చయము. దూరదర్శనయంత్రము (telescope) సూక్ష్మదర్శనయంత్రము (microscope) స్థూల సంబంధమైన నతి సూక్ష్మవిషయముల నవి వెల్లడించినను స్థూలమును విడచి పనిచేయఁజాలవు. ఇంద్రియములు స్థూలోపకరణములు వెల్లడించువానినే నమ్మకొనియుంటిమా, మఱియొక నిజతత్త్వము, మఱి వేరు జ్ఞానసాధనము లున్నవని మొదటినుండి నిరాకరించితిమా, స్థూలముకన్న వేరు సత్యములేదనియు, మనలోగాని బ్రహ్మాండములోగాని యాత్మలేదనియు, బహిరంతరముల దేవుఁడు లేఁడనియు, మన మేధోనాళదేహ సంఘాతముకన్న వేరు కాదనియు, తప్పక నిర్ణయింతుము. మనమేల దీనిని తప్పక నిర్ణయించెదమనగా మొదటినుంచి దీనినే సాక్షిగానమ్మితిమి. ఆ మొదటి నమ్మకమే మరల మరలఁ గలుగును.

ఇంద్రియములకు గోచరముకాని యాత్మ, నిజతత్త్వమున్న యెడల, దానిని శోధించి తెలుసుకొనుటకు పదార్థవిజ్ఞాన శాస్త్ర సాధనములకన్న వేరుపకరణము లుండవలెను. తెలివి (intellect) యీసాధనము కానేరదు. నిశ్చయమునకు, తెలివిచే గ్రహింపఁబడునట్టి, దానిచే భావములుగా వెల్లడిచేయఁదగినట్టి యింద్రియముల కగోచరములగు విషయము లనేకములున్నవి. శాస్త్రమంత ముఖ్యమని చెప్పుచున్న శక్తి (force) యనునదిసహిత మొకభావమే. తన యుపకరణములగు నింద్రియములనుంచి తెలివిగ్రహించుచున్న తత్త్వమే. మనకీశక్తి యింద్రియగోచర మగుటలేదు. దానిఫలము లింద్రియగోచరము లగుచున్నవి. ఈఫలములకు గారణము శక్తియని నిర్ణయించుచున్నాము. ఈవిధముననే తెలివి (intellect) యొక విధముగు శోధనజేసి, యాత్మయనగా నిట్టిదని యొకభావము

నమ్మకము పుట్టించుచున్నది. ఇతర వస్తుప్రారంభములనవలెనే యీ భావముసహితము మిక్కిలి సత్యమై ప్రకాశమానమై స్థిరమై యుండును. మేధోపరిశోధనయందు నిర్మలభావములు కలుగుచున్నవి. బహుశహా సత్యమైనభావములు కలుగవచ్చును. కాని యోగము కోరుచున్న జ్ఞానమిదికాదు. ఇది తనంతటఁ దానుపచరించు జ్ఞానము కాదు. మనుష్యుఁడు దీనిఁ బూర్ణముగాఁ గలిగియుండవచ్చును. మేథోప్రకాశ మెక్కువగా నొందినాఁడను విషయముదప్ప మొదటనెట్లుండెనో యట్లె యుండును. యోగముగోరెడి మనస్థితియొక్క మార్పెంతమాత్రము కలుగకపోవచ్చును.

జ్ఞానయోగమునకు సరియైన యుక్తాయుక్తవివేకము, మేధో నిర్ణయము ముఖ్యభాగములనుట నిజము. కాని వాని ప్రయోజన మీ మార్గమునకుగల తుదిఫలమును పొందించుటకన్న నభ్యంతరములఁ దొలగించుటయైయున్నది. మనకున్న సాధారణ మేధోభావములు జ్ఞానమార్గమున కభ్యంతరములు. అవి యింద్రియజనిత ప్రమాదముచే నడుపఁబడుచున్నవి. పదార్థదేహములు సత్యములనియు, రాగానురాగములు, భావవిషయములు సత్యములను యుక్తేశ్యముచే స్థాపింపఁబడుచున్నవి. వీనితో మన మైక్యమొందుచున్నాము. మనము వీనితో నేకీభావమొందుటచే నిజమగు నాత్మను పొందఁజాలకున్నాము. కాబట్టి జ్ఞానము సంపాదించకోరువాఁడీ యభ్యంతరములఁ దొలంగఁద్రోచి, తనవిషయమున ప్రపంచవిషయమున సరియైన భావమొందవలెను. ఆత్మయెట్టిదో మన మెరుగక, సత్యమునకు విరుద్ధమైన భావములతో మనము నిండియుండగా నిజమైన యాత్మజానమెట్లు పొందఁగలము? సరియైనభావము ముందు ముఖ్యముగా నుండవలెను. ఒక పరియాయ మీ సరియైన భావ

(thought) యింద్రియప్రమాదము, కామము, వెనుకటియలవాటు మేధోతీర్మానమువిడచి స్థిరపడినప్పుడు, గ్రహింపుశక్తి శుద్ధికాబడి మొదటి జ్ఞానవిధానమునకు విశేషాభ్యంతరము కలిగించదు. కాని శుద్ధికాబడిన గ్రహింపుశక్తి కంతరవిధానములనగాదృష్టి (vision) యనుభవము (experience) పరిజ్ఞానము (realisation) తోడ్పడి నప్పుడు సరియైనభావము (thought) ఫలదాయకమగుచున్నది.

ఈవిధానము లెట్టివి ? అవి మానసికయాత్మ శోధనయాత్మ పరిశీలనకాదు. అట్టి పరిశీలన పరిశోధనలు సరియైన భావవిధానము వలెనె విశేషప్రయోజనకారులు. తప్పనివి. క్రమముగ నభ్యసించి న నవి విశేషశక్తి ఫలములనిచ్చి సరియైన భావము కలిగించును. యుక్తాయుక్తవివేకమువలెనే ధ్యానవిధానముచే వానికి శుద్ధిచేయు ప్రయోజనము కలుగును. అదియొక విధమైన యాత్మజ్ఞానమిచ్చును. జీవహృదయకల్లోలముల సరిచేయఁగలవు. గ్రహింపుశక్తియొక్క కల్లోలముసహిత మణచఁగలవు. అన్నివిధములైన యాత్మజ్ఞానము నిజమగు నాత్మజ్ఞానమునకు దగ్గిరదారి. స్వయంభువు, జీవునిద్వార వెలికితెరచుటకు వీలగునట్లు నిర్మించినాఁడు. ఆకారణమున బహు జనులు వస్తువుల వెలియాకారములే గాంచుచున్నారని యుపనిషత్తు చెప్పుచున్నది. ప్రశాంతభావ నిశ్చలవివేక పరిపక్వముగల యారుదగు జీవుఁడుమట్టుకే దృష్టిని లోనకుఁద్రిప్పి యాత్మను జూచుచున్నాఁ డు. సత్యత్వమొందుచున్నాఁడు. ఇట్లు దృష్టిలోనికి ద్రిప్పుటకు మా నసికయాత్మ పరిశోధన పరిశీలనలు గొప్పప్రయోజనకారులు. వెలి నున్న పదార్థములలోనికిఁజూచుటకన్న మనలోనికిఁ జూచుట మిక్కి లిశులభకరము. బహిర్వస్తు సముదాయమందు మొదటరూపము క ల్లోలబెట్టును. అంతేగాక వానియందు స్థూలపదార్థముకన్న వేరు

విషయమున్నదను పూర్వానుభవము మనకులేదు. పరిశుద్ధమై ప్రశాంతమొందిన మనస్సు ప్రపంచమందీశ్వరుని ప్రతిఫలింపఁజేయవచ్చును. బలవత్తరమైన యేకాగ్రత ప్రపంచమందు దేవుని కనిపెట్టవచ్చును. స్వభావమందీయాత్మను మనలో దాని గ్రహించుటకుఁ బూర్వమే యట్లు కనిపెట్టవచ్చును. కాని యది యరుదు. కష్టసాధ్యము. (ఒకవిషయమునమట్టుకది శులభమే. మనుజులందునలె వెలినున్న వస్తువులయందు యహంకారబాధ యుండదు. గనుక దేవుని గ్రహించుటకొక యభ్యంతరము తొలగినది.) ఆత్మయొక్క యావిర్భావవిధానము కనిపెట్టి తెలిసికొనుట, స్వస్వరూపములోనికది యెట్లు చేదుకొనఁబడుచున్నదో యావిధానము ననుసరించుట మనలోమాత్రమే కలదు. కాబట్టి "నిన్నరుగము" యను ప్రాచీన వాక్యము జ్ఞానప్రాప్తికి ముఖ్యము. కాని మనోజనిత యాత్మజ్ఞానమాత్మయొక్క పద్ధతుల యనుభవమేగాని యాత్మయొక్క స్వస్వరూపజ్ఞానము కానేరదు. యోగముకోరునట్టి జ్ఞానస్థితి (status) సత్యమిట్టిదను మనోభావము నిర్మలవిమర్శనము మాత్రమే కాదు. మన పద్ధతులిట్టివని వికాసమొందిన మన మానసికానుభవమే కాదు. అదియొక ప్రత్యక్ష పరిజ్ఞానము. (realisaton). అది మనకు, మనలో సర్వవ్యాపకాతీతుఁడగు నీశ్వరుని యాత్మను ప్రత్యక్షము చేసికొనుట. తదనంతరంబది మనపద్ధతుల నా యాత్మానుగుణ్యముగాఁ జూడక, వేరుగాజూచుటకు వీలుకాకుండుట. ఆపద్ధతుల నిజతత్వము బ్రహ్మాండమందు మానసస్థూలరూపమున నాత్మ ప్రతిబింబమని తలంచుట. ఈప్రత్యక్ష పరిజ్ఞానత్వమునకు మూఁడు విధానములు కలవు (1) అంతర్దృష్టి (2) అంతరానుభవము (3) ఐయిక్యము.

ప్రాచీనఋషులచేఁ బరిగణింపఁబడి మనుజుని యోచకుని మాత్రమేగాక, ఋషిగా కవిగా చేయఁజాలిన సీయంతరద్రుష్టి—మేధోశక్తికిమాత్రమేగాక,జీవునకు-స్థూలనేత్రములకెట్లు వస్తువులు గాన్పించుచున్నవో యట్లు కంటికి గోచరించని వస్తువులఁ బ్రత్యక్షముగాఁ గనుపింపఁజేయు నొకవిధమైన జీవునిప్రకాశత—స్థూలప్రపంచమందు జ్ఞానము ద్వివిధము. ప్రత్యక్షము. పరోక్షము. ప్రత్యక్షమనగా కంటికెదురుగాఁ గాన్పించునది. పరోక్షమనగా ద్రుష్టికి దూరమైనది. వస్తువు మనకుఁ గనుపించనప్పుఁ డనుమానము, పోలిక, లయూహ వలన దాని భావమేర్పడుచున్నది. లేకఁ జూచినవారి వర్ణనలఁబట్టి, ప్రతినిధిపటముల విమర్శించుటనుబట్టి కలుగుచున్నది. ఈసాధన సామగ్రిలనన్నిటి నుపయోగించుటచే నేదోయొక ప్రతిరూప మేర్పడును నేగాని వస్తుప్రత్యక్షజ్ఞానము కలుగదు. సత్యము గ్రహింపఁబడలేదు. అది సత్యముయొక్క భావకల్పితమగు ప్రతినిధిస్వరూపమే. కంటితో నొకసారి చూచితిమా (మరియొక యింద్రియమునకా సామర్థ్యము లేదు) మనకు స్వాధీనమగును. మనకు ప్రత్యక్షమగును. మనసంతుష్టి యందు స్థిరపడుచున్నది. మనలో జ్ఞానభాగమగుచున్నది. మానసిక విషయములందాత్మ విషయమందాసూత్రమే పూర్తిగా వర్తించుచున్నది. వేదాంతులవల్ల, భోధకులవల్ల, ప్రాచీనగ్రంథములవల్ల, మనము స్పష్టమగు నాత్మబోధ నందవచ్చును. యోచన యనుమానముఁ లయూహ, పోలికలవలన దానిస్వరూపమనుమానసమందేర్పడఁ బ్రయత్నించవచ్చును. తీవ్రమగు నేకాగ్రతవలన దానిని మనస్సునందు లగ్నపరచి స్థిరపరచవచ్చును. కాని మనకది ప్రత్యక్షముగా లేదు. మనము దేవునిఁజూడలేము. ఏకాగ్రత చిరకాల మభ్యసించుటచే నీసుసుగు చినిగి విడిపోవుచున్నది. మేల్కాంచిన మానసమం

దు "జ్యోతిర్మయబ్రహ్మమనెడి" కాంతిసమూహము బ్రవేశించినపుడు స్థూలనేత్రమునకు స్థూలపదార్థ మెంతసత్యముగాఁ గాన్పించునో యంత సత్యముగా నాత్మ కాన్పించునట్లు ప్రత్యక్షజ్ఞానము భావమునకుమూఁదుగా కలిగినప్పుడు, మనకది జ్ఞానమందు స్వాధీనమగుచున్నది. ఏలననగా మనము దానినిఁ జూచితిమి. అట్టి ప్రత్యక్షజ్ఞానమొందినతరువాత నెట్టియంధకార మెట్టిచీకట్లు జీవుని బాధించిననొకతరి కలిగినదెన్నఁడు పూర్తిగానశించదు. అనుభవము తప్పక మరల నుద్భవమై స్థిరపడువరకు తరుచు సంభవించుచునే యుండును. ఎప్పుడెంత శీఘ్రములో ? దాగియున్న దేవతకొఱకు మనమెంత శ్రద్ధాభక్తులతోఁ బ్రయత్నింతుమో యంతత్వరలో.

ఈయంతరదృష్టి యొకవిధమైన మానసికానుభవమే. జ్ఞాని యంతరానుభవ మాచూచుటతో సరిపోదు. దృష్టికనుపడుచును. కౌఁగలించఁజాలదు. స్థూలనేత్రము మొదట వస్తుజ్ఞానవ్యక్తి నిచ్చుటకుఁ జాలినను పూర్ణజ్ఞానప్రాప్తికొఱకు స్పర్శము మొదలగు నితరేంద్రియముల సాహాయ్యము కోరుచున్నది. అట్లె యాత్మదృష్టి యితరేంద్రియముల యనుభవమువలన పూర్తిచేయఁబడవలెను. ప్రకాశతగాంచిన మన జ్ఞాననేత్రమేగాక మన సమస్తస్థితి దేవుని గాంక్షించవలెను. మనలోని ప్రతివిషయమీశ్వరుని యావిర్భావమే గాన ప్రతిది తన నిజతత్త్వమును తిర్గిపొంది యనుభవించఁగలదు. ఆత్మయెట్టిదో మనస్సుచే ననుభవించఁగలము. మనస్సునకు స్థితిగాదోచు వ్యక్తి, శక్తి, యానందము తద్ద్వివిధపరిణామ కార్యములనఁబడు బహిర్విషయముల సత్యములుగా గ్రహింతుము. ఆవిధమున మనస్సు దైవవిషయమున దృష్టినొందుచున్నది. ప్రేమద్వారమున విషయానందద్వారమున, మనలోని యాత్మయొక్క బ్రహ్మాండమందు

న్న యాత్మయొక్క మనకు సంబంధించిన సమస్తములందున్న యాత్మ యొక్క విషయానుభవ మొందగలము. ఆవిధమున హృదయము దైవవిషయమునఁ దృప్తినొందుచున్నది. సౌందర్యద్వారమున యాత్మయొక్క సౌందర్యానుభవ మొందగలము. సౌందర్యాసక్తతగల యింద్రియమానసముల ద్వారమున మానుషసృష్టియందు స్వభావ సృష్టియందు సమస్తమందున్న పరిపూర్ణానంద సత్యముయొక్క యానందానుభవ మొందగలము. ఆవిధమున యింద్రియములు దేవు నివిషయమునఁ దృప్తినొందుచున్నవి. ఆత్మయెట్టిదో స్థూలనాశప్రాణములచే ననుభవించగలము. సమస్తజీవితములందు, మనద్వారా యితరులద్వారా ప్రపంచములోఁ బనిచేయుచున్న సిద్ధులు శక్తులు యధికారములందు నాయనుభవము రాగలదు. ఆవిధమున జీవితము శరీరము దేవుని విషయమునఁ దృప్తినొందుచున్నది.

ఈసమస్త జ్ఞానానుభవము లైక్యమునకు ముఖ్యసాధనములు. మనము వీక్షించి యనుభవించునది మనయాత్మ. ఐక్యములేకున్న దృష్ట్యనుభవములు సంపూర్తికాఁజాలవు. "సోహం"యను యుక్త మవేదాంత జ్ఞానానుసారముగ మన సమస్తస్థితి యుండకున్న సంపూర్తికాఁజాలవు. మనము దేవునిజూచి యనుభవించుటేగాక యాసత్యత్వము మనముకావలెను. తీర్మానముచే, నించనూదుటచే యహంకారావిర్భావముల విడిచి యట్టి యహంకారాదులు దేనినుండి పుట్టుచున్నవో దానియందుఁ బ్రవేశించుటచే సమస్తరూపావిర్భావాతీతత్వమందు నాత్మతో నేకీభావ మొందవలెను. అంతేగాక యావిర్భావస్థితులయందు సహిత మాత్మతో నేకీభావ మొందవలెను. మనలో వ్యక్తముకాగల యానంద శాంతజ్ఞానానంతస్థితితో నేకము కావలెను. మరియు ప్రపంచమందది వేసుకున్న వేషమునఁబడు

నాత్మసంకల్పముయొక్క విలాస నిర్మాణకర్మలయందు సహిత మేకముకావలెను

ఆత్మను, దేవుని మానసికముగా గ్రహించుటకన్న వేరు మార్గ మేమున్నదో తెలుసుకొనుట నవీనులకు కష్టము. ఇంగ్లీషు కవియొకఁ డైరోపావారి కీస్వభావముయొక్క యంతర్వ్యక్తియందు నమ్మకము పుట్టించినాఁడు. ఆవ్యక్తివలన దృష్టియనుభవ మైక్యముల చ్ఛాయనుమాత్రమే వారు తీసుకొనుచున్నారు. వర్డ్సువర్త్తు (Wordsworth) స్వభావమందు తనకుగల ప్రత్యక్షజ్ఞానమును వెల్లడించినకావ్యముల చదివిన ప్రత్యక్షజ్ఞాన మనగా నెట్టిదో కొంత మన కుద్దేశ్యము కలుగును. ప్రపంచమందున్న సమస్తవస్తువులకంతె రాత్మయైనట్టి యాకారములు తానుగాక యాకారములకు గారణమై సమస్తావిర్భావమగుచున్న జ్ఞానశక్తియొక్క దృష్టి యతనికిగలదని మనము చూడఁగలము. అతనికీదృష్టితోపాటు యాదృష్టివలన కలుగు సర్వవ్యాపకత్వము, శాంతత్వము, సంతోషములుండుటేగాక మానసికసౌందర్యప్రాణస్థూలవ్యక్తిసహితము కలదు. దాని నిజస్వరూపదృష్టి జ్ఞానములేగాక, సమీపమందున్న పుష్పము, సామాన్యజనుఁడు, యచలసోపానములందుకూడ నట్టి దృష్టిజ్ఞానములతనికి గలవు. అప్పు డప్పుఁడతనికి నైక్యముసహితము తటస్థించినది. అతని కావ్యమందు " A slumber did my spirit seal" నన్శ్లోక నిద్ర యావహించినది". యనుచోట భూమితో తన కేకీభావముకలిగి రాళ్లతోను చెట్లతోను దినమంతయు దిరుగుచున్నట్లు వర్ణించి యున్నాఁడు. ఈప్రత్యక్షజ్ఞానమును స్వభావమునుండివిడతీసి యాత్మకుఁగొనిపోఁను. యోగమునకు సంబంధించిన జ్ఞానవిషయములు మన కప్పుడు కాన్పించును. ఈయనుభవము సర్వము సమస్తరూపముల

కంటని యతీతునియొక్క యింద్రియాతీత మానసాతీత ప్రశ్నత జ్ఞానమనఁబడుచున్నది. వ్యక్తికతీతమందు ప్రవేశించి యితరానుభవ జ్ఞానములనన్నిటి నచ్చట యతీతబ్రహ్మమందైక్యముచేయుటే జ్ఞానము నకంత్యశిఖరము. అదే దివ్యజ్ఞానమునకు సమాప్తి. అదే దివ్యానందమునకు దివ్యజీవితమునకు మూలము.

అట్టి జ్ఞానస్థితే యీమార్గమునకుగల యుద్దేశ్యము. ఈమార్గమునకేగాక తుదివరకభ్యసించిన సర్వమార్గములకుగల యుద్దేశ్యమిదే. ఈజ్ఞానస్థితికి వివేకజ్ఞానము, భావము, సమస్తయేకాగ్రత, మానసికయాత్మజ్ఞానము, ప్రేమద్వారమున సమస్తహృదయప్రయత్నము, సౌందర్యద్వారమున నింద్రియప్రయత్నము, శక్తికర్మలద్వారమున, చిత్తప్రయత్నము, శాంతానందద్వారమున జీవప్రయత్నములు, మన మనంతవైశాల్యప్రదేశముల నొందువరకనంతప్రకాశత్వమునకు దివ్యద్వారములు తెరువబడునంతవరకు మన మొక్క వలసినదానికి సాధనములు మార్గములు ప్రారంభములు.

యోగ సంకలనము.

15 అధ్యాయము.

శుద్ధికాఁబడిన గ్రహింపుశక్తికి శుద్ధబుద్ధి.

మనము పొందవలసిన జ్ఞానస్థితివర్ణన, జ్ఞానసాధనములెట్టివో నిర్ణయించుచున్నది. మన వివిధమానసవిషయములద్వారా, మానసవ్యక్తిచే సంసిద్ధమగు మానసాతీతప్రత్యక్షమే జ్ఞానస్థితియని చెప్పవచ్చును. అట్టిది మన కొకతరి సంభవించిన భౌతికోపకరణములందు మిక్కిలి పూర్ణముగ ప్రతిఫలించుచున్నది. అది పునర్వ్యక్తీకరణము. కాబట్టి పై వికారములకు వస్తుబహిరాకారములకు లోనుగాక నిత్యమద్వైతయమగు దివ్యతేజస్సు ననుసరించి మన సమస్తస్థితిని పునర్నిర్మాణము చేయవలెను.

మానుషత్వమునుండి యీశ్వరత్వమునకు భిన్నత్వమునుండి యేకత్వమునకు యనిత్యమునుండి నిత్యత్వమునకు, మారుచున్నట్టియీ మార్గమునకు, జీవునియట్టి పునర్జన్మమునకట్టి నూతనజన్మకు రెండు తప్పని సోపానములుండవలెను. జీవుఁడుపకరణయుక్తుఁడై పాత్రత వహించుటకు ప్రయత్నమొకటి. పాత్రతగాంచిన యుపకరణముల

ద్వారా సంసిద్ధుఁడైన జీవునియందు ప్రత్యక్షజ్ఞానప్రకాశత్వము రెండవది. కాలవిషయమున నీరెండుసోపానములకు హద్దులేర్పడియుండలేదు. అవి యొకటితో నొకటి సంబంధించి యేకకాలమున వర్తించును. జీవుఁడు పాత్రతవహించినకొలఁది ప్రకాశత క్రమక్రమమున వృద్ధియై ప్రత్యక్షజ్ఞానము పరిపూర్తినొందును. ఇట్టి ప్రకాశత్వప్రత్యక్షజ్ఞానములు వృద్ధిజెందినకొలఁది జీవునకు జాగ్రత కలుగుచున్నది. ఉపకరణములు కార్యనిర్వాహకమునకు తగినవగుచున్నవి. ఆప్రకాశతగల ప్రయత్నమునకు ప్రత్యేక కాలములుగలవు. ప్రకాశతగల వృద్ధికి ప్రత్యేకకాలములు గలవు. ప్రకాశతగల సంసిద్ధిచే పరిపూర్ణత తేగల దీర్ఘములగు ప్రత్యేకకాలములుగలవు. మెరుపువలె క్షణభంగురములైనను యాకాలములు భవిష్యత్తును పూర్తిగా మార్చగలవు. సత్యమను సూర్యతేజస్సుతోనిండిన గంటలు రోజులు వారములు బట్టు దీర్ఘములగు కాలములు గలవు. వీటివలన జీవుఁడొకతరి దేవునివైపునకుఁ దిరిగెనా తననూతనజన్మయును యీనిజస్థితిని పరిపూర్తిజేసి స్థిరపరుచుటకు వృద్ధి జెందుచున్నాఁడు.

సంసిద్ధుఁడగుటకు మొదటి యావశ్యకతమన సర్వావయములశుద్ధిచేయుటే. ముఖ్యముగా, జ్ఞానమార్గమున, సత్యద్వారమును తెరుచుటకు తాళపుచెవ్వి యనబడు గ్రహింపుశక్తిని (బుద్ధిని) శుద్ధిచేయవలెను. ఇతరావయముల శుద్ధిలేనిది బుద్ధియొక్కశుద్ధిసాధ్యముకాదు. అపరిశుద్ధహృదయ మపరిశుద్ధేంద్రియముల పరిశుద్ధజీవితము బుద్ధిని కలతబెట్టును. దాని సామగ్రిని కల్లోలపరచును. దానితీర్మానముల క్షోభబెట్టును. దానిదృష్టిని మలినపరచును. దాని వ్యక్తిని తల్లక్రిందు జేయును. అపరిశుద్ధదేహము దానికార్యముల కడ్డుపడిచెడఁగొట్టుచున్నది. పరిపూర్ణపరిశుద్ధత్వమహావశ్యకము. ఇంకను సహింతమొ

కదానితో నొకటి సంబంధించేయున్నవి. ప్రతి యవయవపరిశుద్ధి యితరయవయవపరిశుద్ధివలన లాభ మొందుచున్నది. అందు కుదాహరణముగా వృద్ధిజెందుచున్న హృదయ శాంతత్వము బుద్ధి నిర్మలత్వమునకు సహాయముజేయుచున్నది. అట్లే శుద్ధిజెందిన బుద్ధి యపశుద్ధరాగద్వేషాదుల మాలిన్యకర్మలకు ప్రశాంత తేజముల నొసగుచున్నది. ప్రతియవయవమునకు ప్రత్యేకశుద్ధి విధానమున్నను మనుష్యునకు శుద్ధబుద్ధియే ముఖ్యముగా మలినకల్లోలముల శుద్ధిజేయునది. ఇతరావయవములచే కర్మల క్రమముగా జేయించునది. జ్ఞానమే యుత్తమశుద్ధియని గీత పలుకుచున్నది. అజ్ఞానాంధకారము మన పతనముల కెట్లు కారణమగుచున్నదో యట్లు నిర్మలతకు సమరసత్వమునకు మూలమై తేజమగుచున్నది. ఇందుకుదాహరణము. హృదయమును శుద్ధిచేయునది ప్రేమ. రాగద్వేషాదుల దివ్యప్రేమగామార్చి హృదయము పరిపూర్ణమై సంసిద్ధినొందుచున్నది. కాని ప్రేమసహితము దివ్యజ్ఞానముచే శుద్ధికావలెను. దేవునియడల హృదయమునకుగల ప్రేమ, వివేకరహితమై, ధారాళముగాక, యంధకారబంధురమై మతోన్మాదము (fanaticism) తేగలదు. అది మరియొకరీతిని శుద్ధత్వముగాంచినను, కించిత్స్వరూపమందు తప్ప మరియొక విధముగా నీశ్వరుని జూడఁజాలక యనంతప్రత్యక్షమునుంచి వైదొలగి మన పరిపూర్ణత్వమునకు హద్దులేర్పరుచును. అదేవిధమున మనుష్యునియడల హృదయమునకుగల ప్రేమసహితము కర్మజ్ఞానానురాగములకు కల్లోలత తెచ్చిపెట్టును. కాపట్టి బుద్ధియొక్క శుద్ధిచే నవి సరికాబడవలసి యున్నవి.

బుద్ధి యనగా నేమి ? దానిశుద్ధిచేయుటనగా నెట్లని మనము పూర్తిగా యోచించవలసియున్నది. బుద్ధియను వేదాంత సంస్కృత

శబ్దమున కింగ్లీషులో గ్రహింపుశక్తి (understanding) యనుమాట కన్న సరియైనమాట దొరకదు. యుక్తాయుక్త వివేకశూన్యమై, నిత్యానిత్యవస్తు జ్ఞానరహితమై, సకల సంకల్పాత్మకమగు మానస కార్యమునందుండి తొలగింతము. తీర్మానము, విచక్షణయను యుత్తమవిషయములులేక మనోవ్యక్తిచే కల్పితమగు సంకల్పపరంపరలనందుండి తొలగింతము—యోచనాశూన్యుఁడగు సాధారణ మానవునకు బుద్ధికి మారుగా నుపయోగపడువాడుకలోనున్న భావప్రవాహమం దాలోచింపము. ఆభావప్రవాహము వివేకజ్ఞానముచేఁ బరిశీలింపఁబడక నంగీకరింపఁబడు యానువరణ జన్యమగు నూతనసంకల్పపరంపరలచే నిండినను, ముం దలవాటుపడిన కాంక్షలపక్షపాతముల యకాల తీర్మానముల పూర్వార్జితరుచుల పునరుక్తి కాని వేరు కాదు. నిస్సంశయముగా జంతువునుండి మనుష్యజాతికి వృద్ధియగుటకిది యుపయోగపడు నొకవిధమైన గ్రహింపుశక్తి (understanding). కాని జంతుమానసమున కొక మెట్టుపైది. అది యలవాటున కింద్రియములకు, కామమునకు లోఁబడిన యర్ధజంతుజ్ఞానము. శాస్త్ర వేదాంత మతజ్ఞానమున కుపయోగపడదు. మనము దానిని మించవలెను. దాని తొలగించుటచేగాని పూర్తిగా శాంతినొందించుటచే గాని యది శుద్ధిచేయఁబడుచున్నది,

గ్రహింపుశక్తి (understanding) యనగా, తక్షణమే గ్రహించి తీర్మానించి విమర్శించగలది. ఇంద్రియములకు, కామమునకు, వివేకరహితమగు నలవాటుకు లోఁబడక జ్ఞానముకొఱకు, యాధిపత్యముకొఱకు పనిచేయుచున్న నిజమగు మానుషవివేకము. నిశ్చయముగా నిప్పటి మానుషవివేక మెంతప్రయాసపడిన నిట్టిస్వేచ్ఛావ్యాపారము కలిగియుండలేదు. అది యెందుకట్లున్నదనగా, నది

యింకను క్రింది, యర్ధజంతుకర్మతోఁ గలసియున్నది. ఇంక నదియుపరి శుద్ధమై దాని నిజస్వభావకార్యమునుండి దిగలాగబడుచున్నది. శుద్ధత్వమునందది హీనవిషయముల జిక్కుకొనరాదు. విషయమునకు వెలియై స్వార్ధపరత్వము విడిచి కనిపెట్టవలెను. అట్టి విషయమును దానికి గల సామగ్రితో బోల్చి, సరిచూచి, తర్కించుటవలన కలిగిన లాభమును జ్ఞప్తియుంచుకొని, క్రమశిక్షనొందిన వివేకముచే క్రమముగా నడుపబడిన యోచనతో వృద్ధిపరచి యావిషయమును నస్వస్థానము ననుంచవలెను. అట్టిదే స్వచ్ఛమగు తెలివికి సంబంధించిన గ్రహింపుశక్తి (understanding). స్వార్ధపరత్వములేని విమర్శ, తీర్మానము, తర్కము దాని ధర్మము. దాని నిజకార్యము.

కాని బుద్ధి యనుమాట యింకొక గాఢమగు నర్ధమం దుపయోగింపఁ బడుచున్నది. మేధోసంబంధమైన గ్రహింపుశక్తి (Intellectual understanding) హీనబుద్ధి యనబడును. మరియొక యుత్తమబుద్ధికలదు. అది మేధస్సంబంధమైన తెలివిగాక ప్రత్యక్షమనబడుచున్నది. అది గ్రహింపుశక్తికాదు. జ్ఞానమునం దధ్యక్షత. అది తాను పరిశోధించిన సామగ్రి ననుసరించి జ్ఞానము నన్వేషించి పొందదు. కాని సత్యము నిదివరకే స్వాధీనపరచుకొని సహజజ్ఞానమూలకమున వెల్లడించుచున్నది. ఇట్టి శుద్ధబుద్ధజ్ఞానము మనుష్యమానసమున కెంతమట్టుకు గోచరించు ననగా భావమునకు మిక్కిలి యొత్తిడికలిగి, చాటునుండి రాబడిన విద్యుతుచే మేధస్సునకు త్తము యుత్సాహముకలిగి, యప్రయత్నజ్ఞానశక్తి ప్రవాహము ప్రవేశింపగా సంచరించు యసంపూర్తియగు ప్రకాశ మెంతకలదో యంత గోచరించును.

మనుష్యునకు సహజజ్ఞానమానసము (intutive mind)కలదు. అది మానసాతీతసామర్థ్యమునుండి రాఁబడు ప్రవాహమునకు స్థాన

మగుచున్నది. కాని మనలో సహజజ్ఞానమాన సావేశముల కార్యము సంపూర్తిస్వభావక్రియలు కలది. సాధారణముగా సదా శ్రమపడి పరితపించు హృదయమేధస్సుల ననుసరించి జవాబుగా వచ్చుచున్నది. దాని చిహ్నములు మనోవ్యక్తికి దోచకముందే యట్టిచిహ్నముల నెదుర్కొనఁబోయిన భావముచే కలుష మొందుచున్నవి. ఇక స్వేచ్ఛములుగాక హృదయమేధోయావశ్యకతల కనుకూలముగ మారుచున్నవి. అవి మానసవ్యక్తియందు బ్రవేశించిన తరువాత తత్క్షణమే మేధోగ్రహింపుశక్తిచే (intellectual understanding) పట్టుకోబడి పరిపూర్ణముగాని మేధోజ్ఞానమునకు దగినట్లు భిన్నమగుచున్నది. లేదా హృదయముచేఁ బట్టుకోబడి మనయవివేకములగు రాగయుక్తాపేక్షలచే మార్పునొందింపఁబడుచున్నవి. లేదా హీనకాంక్షలచేఁ బట్టుకోబడి మన రాగద్వేషాదులచే వికారమొందింపఁబడుచున్నవి.

ఈయుత్తమబుద్ధి హీనావయవముల ప్రేరేక్షణలేక స్వేచ్ఛముగాఁ బనిచేయఁ గలిగెనా తత్వములయొక్క నిర్మలస్వరూపముల నియ్యఁగలదు. పరీక్షించుటకు బదులుగా నిందిృయజన్యజ్ఞానమున కింద్రియమానస జన్యజ్ఞానమునకు లోఁబడక చూడగల దృష్టికలుగును. ఊహాకుమారు తనకుదాఁ బ్రబోధింపఁబడిన తత్వముయొక్క ధ్యానకలుగుచున్నది. తర్కవివేకమునకు మారుగా సంబంధముల యొక్క నిర్హేతుకవిచక్షణ కలుగుచున్నది. తీర్మానమునకు మారుగా మేధోతీర్మానము తొలగించ ప్రయత్నించు సత్యమునకుగల ముసుకు తీసివేయఁబడి సత్యము దేనిచే వ్యక్తమగుచున్నదో యా భావప్రత్యక్షము కలుగుచున్నది. అప్పుడు స్మృతి (memory) యనుదానికర్థము గ్రీకుభాషయందా శబ్దమునకున్న విపులార్థమాగాని యీప్రస్తుతజీవితమందు సరుఁడార్జించిన మొత్తములోని స్వల్ప

హీనభాగము కానేరదు. అది మనము కష్టపడి సంపాదించుచున్నా మనుకొను సమస్తమును తనలోనుంచి సదా యిచ్చునట్టియు రహస్యముగా నున్నట్టియు సర్వగుప్తజ్ఞాన మనంబడుచున్నది. నిజమునకా జ్ఞానమందు భూతభవిష్యత్తులు సమత్వమొందినవి. ఈశుద్ధబుద్ధజ్ఞానమునకు (truth conscious knowledge) మన పాత్రత వృద్ధిచేసికొనవలెను. కాని దాని పూర్ణానుభవము దేవతలకేగాని ప్రస్తుత మానుషాకారమునకు కడుదూరము.

గ్రహింపుశక్తి యనగా (understanding) నేదో స్పష్టముగా మనకిప్పుడు తెలసినది. దీని సదుపాయముకొఱకు ప్రమాణిక సామర్థ్యమని (ideal faculty) పిలచెదము. వృద్ధికాబడిన మేధాశక్తిని మూర్ఖుని యర్థమృగవ్యక్తికిని తారతమ్యమెంతకలదో యంత తారతమ్యమీ ప్రమాణిక సామర్థ్యమునకును వృద్ధినొందిన మేధాశక్తికిని కలదు. సరియైన జ్ఞానప్రాప్తికి తోడుపడవలెనన్న నీగ్రహింపుశక్తిని (understanding) యేవిధముగ శుద్ధిచేయవలెనో తేటపడుచున్నది. సకల యపరిశుద్ధము కర్మసంకర మనంబడుచున్నది. అది ధర్మత్యాగమే. న్యాయమగు స్వతసిద్ధమగు కర్మయే యథాధర్మము. అట్టి సరియైన కర్మచే సమస్తవస్తువులు స్వచ్ఛములై మన పరిపూర్ణత్వమునకు సహాకారులగుచున్నవి. ఈకర్మత్యాగ మజ్ఞానయుతమగు ధర్మసంకరమువల్ల కలుగుచున్నది. అందు ధర్మవిరుద్ధములగు గుణములు పుట్టుచున్నవి.

బుద్ధిమాలిన్యమేదియనగా, యోచనాసామర్థ్యములందు కామము ప్రవేశించుటే. కామము, మన ప్రాణరాగములలో చిక్కుకొనిన చిత్తముయొక్క మాలిన్యమే. ప్రాణరాగములకు సంబంధిం

చిన కామములు పరిశుద్ధమగు జ్ఞానేచ్ఛతోఁ గలసినపుడు, యోచ నాసామర్థ్యము వానికిఁలోబడి, తనకుఁ బనికిరాని పనులయందుఁ జొరఁబడుచున్నది. దాని వ్యక్తులడ్డగింపఁబడి వికార మొందుచున్నవి. బుద్ధి కామరాగములబారిఁ బడకుండ లేవనెత్తఁ బడవలెను. దానికి పూర్ణనిర్మలత్వ మబ్బవలెనన్న ప్రాణరాగముల మొదట శుద్ధిచేయ వలెను. సుఖించవలెనను యిచ్ఛ ప్రాణపురుషునకు సరియైనదే కాని దాని నెన్నుకొనుట యనుభవించుట యతనిపనికాదు. అవి ఫలతర మగువృత్తులచేఁ బొందఁబడి నిర్ణయింపఁబడవలెను. కాబట్టి ప్రాణి యీశ్వరేచ్ఛనుబట్టి జీవితమందే ఫలానందములు సచ్చునో వానినే నంగీకరించునట్లు శిక్షపొందవలెను. కాంక్షబంధము తెగింపుకొన వలెను. అదేవిధమున హృదయ మింద్రియ ప్రాణముల కాంక్షలకు లోనుగాక తప్పించుకొనవలెను. అసత్యవిషయములనబడి హృదయ మాలిన్యములగు భయక్రోధ మదమాత్సర్యాదుల తోసివేయ వలెను. ప్రేమయం దిచ్ఛహృదయమునకు మంచిదే. కాని ప్రేమను నెన్నుకొనుట ప్రేమప్రాప్తికై ప్రయత్నించుట, విడిచి స్థిమిత మొం దింపవలెను. గాఢముగాను తీవ్రముగాను హృదయము ప్రేమించుట నేర్పబడవలెను. కల్లోలము బాధగల తీవ్రముగాక స్థిమితమొందిన గాఢత్వముతో ప్రేమించుట నేర్పఁబడవలెను. ఈయుభయవనముల యొక్క శమదమములు (tranquilisation and mastery) బుద్ధి కిపొరపాటు, యజ్ఞానము, తప్పిదమునుండి తప్పించుకొనుటకు ముఖ్య ములు. ఈశుద్ధి హృదయసమత్వము, ప్రాణసమత్వము తెలుపు చున్నది. కాబట్టి కర్మమార్గమునకు సమత్వ మెట్లు ముఖ్యమో యట్లే జ్ఞానమార్గమునకు సహితము సమత్వము ముఖ్యము.

బుద్ధిమాలిన్యమునకు రెండవకారణ మింద్రియజన్యభ్రమ.

యోచనా సామర్థ్యమం దింద్రియ మానసము ప్రవేశించుట. ఇంద్రియములవశమైన జ్ఞానము నిజమైన జ్ఞానముకాదు. వేనిసాధనసామగ్రిసరిచేయఁబడి నిరాకరింపఁబడవలసినదో యట్టి యింద్రియముల మొదటిసాధనములని తలంచునట్టి జ్ఞానము నిజమైనజ్ఞానమనఁబడదు శాస్త్రముల ప్రారంభము మన యింద్రియములు దెలుపునట్టి క్రియలకంతర్వర్తియగు బ్రహ్మాండశక్తియొక్క తత్త్వమును బరీక్షించుటే. వేదాంతమునకు బ్రారంభము, మన కింద్రియములు వేరుగాఁదోఁపింపఁజేయు వస్తువిషయములఁ బరీక్షించుటే. విజ్ఞానప్రారంభ మింద్రియ జీవితమందున్న హద్దుల నిరాకరించి మనకు గాన్పించు సర్వము సత్యముయొక్క పైవికారమని భావించుటే.

ఆవిధమున నింద్రియమానసమును స్థిమిత మొందింపవలెను. గ్రహించి తీర్మానించగల యంతఃకరణమునకు యోచనాసామర్థ్యమునిచ్చివేయవలెను. మనబుద్ధి యెన్నఁడు యోచనాసామర్థ్యమును విడచి దాని సంబంధముల విడఁద్రొక్కుచున్నదో యప్పుడింద్రియ మానసము బుద్ధినుండి తొలగిపోవును. అప్పుడు దాని ప్రత్యేకవ్యాపారము బోధపడఁగలదు. అప్పు డది నిజప్రయోజనక్రియావ్యక్తి శూన్యమై యలవడిన భావముల, స్నేహముల, గ్రహింపుల, కోరికెల, సుడిరూపమగు సంతఃప్రవాహముగా వ్యక్తమగుచున్నది. తెలివిలేని యుపయోగములేని చక్రమందది పునరుక్తి. సాధారణముగా బుద్ధి యీయంతఃప్రవాహము నంగీకరించి దానిని కొంతమట్టునకు క్రమస్థితికి దెచ్చుటకు బ్రయత్నించును. అట్లొనర్చుటలో బుద్ధిదానికేలోఁబడి, దాని యక్రమమునకు నస్థిమితమునకు, సాధారణమానుషవివేకమునఁ బారఁబెట్టి నిరర్థక సాధనముగాఁజేయు గ్రుడ్డివగు పునరుక్తి యలవాటులకు తానే వశమగుచున్నది. ఈచపలశాంతరహిత,

తీవ్రకల్లోల కరభూతమును తొలగించి స్థిరిమిత మొందించుటకన్న, సంకరకారియగు నీవిదేశవస్తువును నిరాకరించగల భావమునకే గాత్రత కలిగించుటకన్న వేరుపనిలేదు.

మూడవ మలినమునకుఁ గారణము బుద్ధియందేకలదు. జ్ఞానేచ్ఛయొక్క యక్రమకార్య మందది యిమిడియున్నది. అట్టి యిచ్ఛ బుద్ధియందుండుట మంచిదేకాని యిందుసహితమెన్నికజ్ఞానప్రాప్తి యందసమానత్వములడ్డి వికారము తెచ్చిపెట్టును. అవి పక్షపాతానుబంధముల గలిగించుచున్నవి. అందువలన తెలివి కొన్నిభావోద్దేశ్యములనే పట్టుకొని పరభావోద్దేశ్యముల సత్యమును నిరాకరించుచున్నది. సత్యముయొక్క కొన్నిభాగముల మాత్రము గ్రహించి దానిపరిపూర్ణత్వమున కావశ్యకమగు మఱికొన్నిభాగములం జొరఁదరుముచున్నది. కొన్నిజ్ఞానవిషయముల గ్రహించి తన పూర్వార్జిత భావగుణమునకు విరుద్ధమగు నితరజ్ఞానమును నిరాకరించుచున్నది. దీనికి మంతఃకరణమందు పరిపూర్ణసమత్వము, పరిపూర్ణన్యాయభావోత్పత్తి, మానసమందు నిష్పక్షపాతపూర్ణత్వము. శుద్ధికాబడిన బుద్ధి కామకాంక్షలకెట్లంటదో యట్లే యొకప్రత్యేక భావనత్వముల యంద భిరుచి కలిగియుండదు. తనకు పూర్తిగా సమ్మకముగల భావములయందు సహితము బంధము నిరాకరించును. అట్టి భావముల యందెక్కువ యాధిక్యతనుంచి సంపూర్ణజ్ఞానమునకు సంబంధించిన పరవిషయముల నెన్నడు నిర్లక్ష్యపెట్టదు. సత్యముయొక్క స్థిమితమును జెడగొట్టను.

అట్లు శుద్ధికాఁబడిన బుద్ధిమేధోయోచనకు సాధ్యము పూర్ణము నిష్ఠూమ్యమగు సాధనమగుచున్నది. హీనములగు బంధవికారములులేక మేధోశక్తి యెంతవట్టు కాత్మ ప్రపంచతత్త్వముల నెరు

గంజాలునో యంత్రసామర్థ్యము కలిగియుండును. కాని నిజమైన జ్ఞానమునకిది చాలదు. నిజమైన జ్ఞానము మనసూత్రమును బట్టి మానసాతీతమనబడుచున్నది. కాన నిజజ్ఞానప్రాప్తికింతకన్న మెక్కువ యావశ్యకము. నిజజ్ఞాన సిద్ధికి బుద్ధియభ్యంతర మెట్టకుండుటకు మనమా వేరువిషయమును బొంది, క్రియాభరితుండగు మేధోయోచకునకు కష్టసాధ్యమైనట్టి, యతని గుణములకు రుచించనట్టి, మేధోనిష్క్రియత్వమను శక్తిని సాధించవలెను. దానికి ప్రయోజనములు రెండు. కాబట్టి ద్వివిధ నిష్క్రియత్వముల బొందవలెను.

తెలివికి సంబంధించిన యోచనప్రత్యేకము శ్రేష్ఠతమమగు యోచనకాదని మొదటనే మనము కనిపెట్టితిమి. శ్రేష్ఠతమమైనది యేదియనగా స్వతస్సిద్ధముగా నంతఃకరణజనితము. మానసాతీత సామర్థ్యమునుండి వెలువడినది. మేధస్సంబంధమగు నలవాటున కింతవరకు మనము బద్ధులమై యుందుమో యంతవరకు నంతఃకరణమును వ్యక్తముకాని వార్తలనంపును. అట్టివార్తలు మానసమునందు గోచరములుగాక, ముందేవికారమొందుచున్నవి. ఒకవేళ వ్యక్తితో నది పనిచేసినను దాని వ్యాపారముల సంపూర్తిగా నుండును. మనలో శ్రేష్ఠతరమగు జ్ఞానశక్తిని వృద్ధిజేయవలెనన్న నిదివర కింద్రియమానసమునుండి బుద్ధిని విడతీసినట్లు మేధోవిషయములనుండి యంతఃకరణవిషయముల విడతీయవలెను. ఇది సులభసాధ్యముకాదు. అంతఃకరణజనితములు మేధోకార్యములచే నాచ్ఛాదింపంబడి వచ్చుటేగాక, మానసికకార్యములనేకము లాయుత్తమ శక్తినిపోలి దానివలె నటించునవి కలవు. దీనికిముందు నిజమగు నంతఃకరణమేదో నెరుగునట్లు మేధస్సును తయారుచేయవలెను. సరియైన యంతఃకరణమేదో విభజించి మేధోవ్యక్తిగా నవిమారునప్పుడు, దానికొక యర్థము కల్పిం

పక, పైకిచూచి, దివ్యవిషయమునేనియు, సంపూర్ణ ప్రశాంతముతో నై నుండివచ్చు వెలుతురు కొఱకు కాచియుండవలెను. ఈవిధమున మేధోయోచనయొక్క గొప్ప భాగము ప్రకాశమానమగు సత్య జ్ఞానప్రత్యక్షముగా మార్చుటకు సాధ్యమగును. లేక (పరిపూర్ణమగు మార్పే ప్రామాణ్యముకొఱ కేర్పడు లక్ష్యార్థము) మేధస్సునకు లోపల పనిచేయుచున్న లక్ష్యార్థజ్ఞానముయొక్క శక్తి, పవిత్రత, ప్రియశత్వము వృద్ధిచేయవలెను. మేధస్సులక్ష్యార్థమునకు లోబడి, ప్రశాంతముగా నుండవలెను.

కాని యాత్మజ్ఞానము రావలెనన్న పరిపూర్ణ మేధో ప్రశాంతత్వ శక్తియావశ్యకము. యోచనను బారదరుముశక్తి, గీతచెప్పినట్లు, యోచనాశూన్యమగు మనోశక్తి. యోచనే శ్రేష్టతరమని పరిగణించు పాశ్చాత్యులకిది సరిపడదు. యోచనాశూన్యమగు మనోశక్తి (పరిపూర్ణనిశబ్దము) యనగా యోచనయొక్క యసమర్థతయని వారు పొరబడుచున్నారు. కాని యీనిశబ్దము సామర్థ్యము కాని యసామర్థ్యముకాదు. శక్తికాని యశక్తతకాదు. అది పరిపూర్ణమగు గాఢమగు ప్రశాంతత. సమమగు చలనరహిత నిర్మలోదకమువలె మానసము పూర్ణపవిత్రప్రశాంతములందు స్థిమిత మొందినపుడు, జీవుఁడు యోచనను దాటినపుఁడేది సమస్తకార్యముల, సంభవముల, పుట్టించుచున్నదో యట్టి యాత్మ, యేది సమస్తశబ్దజాలమునకు పుట్టుకస్థానమగుచున్నదో యట్టి నిజశబ్దము, సమస్తసృష్టి దేనియొక్క యసంపూర్తి ప్రతిబింబమగుచున్నదో యట్టి యఖండము మనయొక్క నిర్మలత్వమం దావిర్భవించుచున్నది. పరిపూర్ణనిశబ్దమందుమాత్రమే యీనిశబ్దము వినఁబడుచున్నది. నిర్మల శాంతత్వమందుమాత్రమే దానిస్వరూపము వెల్లడికాఁబడుచున్నది. కాబట్టి మనకు తన్నామమేమునగా నిశబ్దము (silence) ప్రశాంతము (peace).

యోగసంకలనము.

16 అధ్యాయము.

ఏకాగ్రత.

శుద్ధికి తోఁడేకాగ్రత. శుద్ధ్యేకాగ్రత లోకస్థితికొక్క- స్త్రీ పురుష నిష్క్రియాక్రియత్వద్విముఖములు. శుద్ధత్వమం దేకాగ్రత పూర్ణమై, సర్వశక్తి ఫలప్రదమగుచున్నది. ఏకాగ్రతవలన శుద్ధత్వముతనపనులఁ జేయగలదు. అదిలేకున్న శాంతనిష్క్రియత్వమనంత ప్రశమనముమట్టుకే తేఁగలదు. వాని విరుద్ధగుణములు సహితము విశేషసంబంధము కలిగియున్నవి. అపరిశుద్ధ మనగా ధర్మ సంకరము, లోపము, విపథవిషయకార్యసమ్మేళన మని మనము కనిపెట్టితిమి. ఈసంకరము జీవశక్తులయందు జ్ఞానముతో నేకాగ్రత పొందకుండుటచేఁ గలుగుచున్నది. నీమనియమములులేక కల్లోలముగా మనస్సునందుఁ బ్రవేశించు వస్తుబాహ్య స్పర్శలకు లోనగుట మన స్వభావమునకు మొదటి లోపము. తదుపరి యుత్తమజీవునకు రుచించక నిర్ణయించి విమర్శించు మేధస్సునకు రుచించక, మనవృద్ధికి శత్రువగు చంచల ప్రశాంతరహిత యధోమానసమునకు రుచించు

నట్టియేదో యొక విషయముపై నియతిలేక క్రమము దప్పిపోండిం
పఁబడిన యపరిపక్వమగు నేకాగ్రతరాఁగలదు. అట్టి స్థితిలో శుద్ధ
త్వము క్రమముగా విధుల జేయుట, నిర్మలమగు ప్రకాశమానమగు
స్వచ్ఛమగు వస్తువయుసంభవము. ఆవరణమునకు, బహిశ్శక్తులకు
లోఁబడిన వివిధకార్యములు తప్పక మిశ్రమము నొంది, యాఁడి,
మార్చి, వికార మొందించి, చెడగొట్టుచున్నవి. అట్టి శుద్ధత్వములేక
సరియైన యోచనయందు, చిత్తమందు, స్పర్శజ్ఞానమందు, విజ్ఞానాను
భవస్థితియందు, పరిపూర్ణమైన, సమానమైన, వశకరమైన, యేకా
గ్రత సాధ్యము కాదు. కాబట్టి యీ రెండునుజంటగా నడువవలెను. దేని
నుంచి మానవత్వమందు, సర్వవ్యాపక, సర్వశక్తియుత, యనలస
కార్య మాభాసించునో యట్టియనంతప్రకాశాంశము వచ్చునదకు నొక
దాని కొకటి సహాయపడవలెను.

కాని హిందూదేశమం దభ్యసింపఁబడుచున్న జ్ఞానమార్గమం
దేకాగ్రత యనుమాటకు ప్రత్యేకార్థముకలదు. మనోవ్యాపార
కల్లోలమునుండి యోచనను తొలగించుటే దానియర్థము. దేనివ
లన జీవుఁడు వికారములమానిఁ సత్యమందుఁ బ్రవేశించునో యట్టి
యొక్కఁడేయను భావమందు యోచన నేకాగ్ర మొందించుటే
దానియర్థము. యోచనచేతనే బహిరంగవికారమందు లగ్నమగు
చున్నాము. అట్టి భావమును భావములోనికి లాగుకొనుటచే సత్య
మందుతిరిగి ప్రవేశించఁగలము. ఇట్టి ఫలప్రాప్తి నొందవలెనన్న
నేకాగ్రతకు మూఁడుశక్తులు కలవు. ఏదోయొకవస్తువుపై నేకాగ్రత
వలన నావస్తువెట్టిదో తెలుసుకొందుము. ఆవస్తురహస్యముల గ్ర
హింతుము. ఈశక్తిని వస్తువులఁ దెలుసుకొనుట కుపయోగింపఁ
గూడదు. సర్వవస్తుతత్వ మెరుగుట కుపయోగింపవలెను. ఏకాగ్రత

వలన మన యింకను పొందనట్టి, మనకు సరిగానున్నట్టి దాని సంపాదించుటకు మన యిచ్ఛారాశిగాఁ జేర్పఁబడును. ఈశక్తి క్రమశిక్షనొందినయెడల తగినంత యేకమనస్కమైనయెడల తగినంత నమ్మకము, సత్యము, నిజము, కలిగినయెడల యెట్టికార్యప్రాప్తికైన నుపయోగించవచ్చును. కాని ప్రపంచకార్యముల కుపయోగించరాదు. పొందదగిన తెలుసుకొనదగిన యొకవిషయమునకే యుపయోగించవలెను. ఏకాగ్రతవలన మనము కోరినదానియందు తదేకత్వముచే యాకోరినవస్తువే యగుదుము. మనము భయ, బలహీనసంఘాతమని తలఁచితిమా, భయ బలహీనములే యగుదుము. లేక గొప్ప పవిత్రత, శుద్ధము, శాంతము, సర్వవ్యాపకప్రేమస్వానము కాఁగలము. ఇది యెంతఘనముగాఁ గాన్పించినను మన మీశక్తిని వానికొఱకుపయోగించరాదు. కాని వస్తువుల కతీతమగుటకు నామగుణరహితమగుటకు పరిపూర్ణమగుటకుపయోగించవలెను. ఇతరమైన సమస్త యేకాగ్రతలు భిన్నమై వికారమొందిన భావమును తయారు చేయుటకు, క్రమశిక్ష నొందించుటకుఁ, శ్రేష్ఠమగు గొప్పఫలప్రాప్తికిఁ, బనికివచ్చును.

ఏకాగ్రతకుగల యీప్రయోజనమునకు ని[illegible]లెనే ముందు శుద్ధి యావశ్యకమని తోఁచుచున్నది. తుదకు సన్యాసము, త్యాగము, చిట్టచివరకు పరిపూర్ణాతీత సమాధిలోఁ ప్రవేశముతోఁ చఁ బడుచున్నది. అట్టి సమాధి సిద్ధినొందిన, కోటికొకఁడు తప్ప, యెవరు దానినుండి తిరిగిరారు. ఆసమాధివలన, నేధామమును పొంది తిరిగిరారో, యట్టి యుత్తమానందస్థితి నొందుదుము. ప్రపంచము నుండి తప్పించుకొనఁదలచిన యోగి శరీరత్యాగసమయమున నిట్టి సమాధిలోఁ బ్రవేశించఁగోరుచున్నాఁడు. ఈక్రమపద్ధతి రాజయోగ

ముందు మనకుఁ గాన్పించును. రాజయోగి మొదట నానావిధమైన నీతిజ్ఞానసంబంధమైన శుద్ధినొందవలెను. వాఁడు తన హీనమనోవ్యాపారములఁ బారఁదోలవలెను. అనంతరమతఁడు, మనోవ్యాపారములఁ గట్టిపెట్టి, వ్యాపారమును బోనడచి, నిష్క్రియత్వమును తేఁగలభావమందు తానేకాగ్రత నొందవలెను. రాజయోగ యేకాగ్రతకు సోపానములు చాలగలవు. వస్తుగ్రహణ మొకటి, వస్తుధారణయొకటి, వస్తువుచేఁ దెలుపఁబడు, లేక నేకాగ్రతవలనఁ బొందింపఁబడు స్థితియందమనస్క మొదట యొకటి. కడవరమెట్టుకే రాజయోగమందు సమాధియనిపేరు. కాని గీతయందు సమాధికి విస్తృతార్థము కల్పింపఁబడినది. కాని రాజయోగసమాధియందు స్థితిభేదములు కలవు. మనస్సు, బహిరంగవస్తుజ్ఞానములేకున్నను, భావప్రపంచమును దింకను విచారించి యోచించి వీక్షించగలిగి యుండుటొకటి. మనస్సింకను సంకల్పభావములఁ బుట్టించు సామర్థ్యము కలిగి యుండుట యొకటి. మనస్సునందు మనోవృత్తి నశించగా జీవుఁడు భావమునతిక్రమించి, స్థిరము యనిర్వచనీయమగు నిశ్శబ్దమునందుఁ బ్రవేశించుట యొకటి. సమస్తయోగములందు భావ యేకాగ్రతకు కావలసిన వస్తువులు, రూపములు, మంత్రములు, నామములు గలవు. ఇవి సర్వమీమార్గమందు మానసికావలంబనములు. వీనినన్నిటి నుపయోగించి విడువవలసినదే. ఉపనిషత్తుల ననుసరించి ముఖ్యావలంబనము (ఓం) కారము. ఈ (ఓం) కారమందున్న యక్షరత్రయము బ్రహ్మముయొక్క జాగ్రత్ జీవుఁడు (waking soul) స్వప్నజీవుఁడు (Dream soul) సుషుప్తి జీవుఁడు (sleep soul) యను మూఁడు స్థితులఁ దెల్పును. పూర్ణమగు నోంకారనాదము స్థితికర్మల దాటిన దానికై ప్రకాశించుచున్నది. సమస్తజ్ఞాన యోగములకు గమ్యస్థాన మతీతమై యున్నది.

పరిపూర్ణ యోగాద్వైత మింతకన్న ఉపయోగమని తత్త్వవి
నిషేధము కలదని మనమూహించితిమి. ఉత్తమజీవస్థితి నిషేధించు
నది కాదని, దివ్యప్రభాసమని నిషేధించునది కాదని, మనమూహించి
తిమి. మనము మహోన్నతము, సర్వకారణ మతీతమగు దానిఁ గోర
వలెను. కాని దేనికది యతీతమగుచున్నదో దాని నిరాకరించి కాదు.
అది మన ప్రపంచజ్ఞానమును ప్రపంచరహస్యతత్త్వ రూపముగా
మార్చునట్టి, యితరస్థితులను మార్పు నొందించునట్టి, స్థిరానుభవ
మునకు, జీవయుక్తమస్థితికిఁ గారణ మని భావించవలెను. మనలో
నుండి ప్రపంచజ్ఞానమును బూర్తిగాఁ దొలగించఁ బ్రయత్నించము.
దేవుని యాత్మను, సత్యమును బ్రహ్మాండము లోన నతీతమందునఁ
దెలుసుకొనఁ బ్రయత్నింతుము. కాబట్టి స్థిరుని వెనుకనేగాక, బ్ర
హ్మాండమందు వ్యాపించి యాడుకొనుచున్న సచ్చిదానందస్వరూప
మగు నతని యావిర్భావమును సహితము దెలుసుకొనఁ బ్రయత్నిం
తుము. అట్టి యనంత త్రిమూర్త్యాత్మకమే యతని యావిర్భావము.
దాని దెలుసుకొనుటకు దానిలోఁ బాలుగొనుట కనియుగుటకు బ్ర
యత్నింతుము. ఈత్రిమూర్త్యాత్మకమును, దాని నిజతత్త్వముం దేగాక
బ్రహ్మాండవిలాసమందుసహితము, పరోక్షమొందుటకు బ్రయత్నిం
తుముగాన యతని దివ్యసంభవము లేక ద్వితీయావిర్భావ మనంబడు
సర్వవ్యాపక దివ్య సత్యజ్ఞాన చిత్తశ్రీమలయం దనుభవజ్ఞానముల
కొఱకుఁ బ్రయత్నింతుము. ఈత్రిమూర్త్యాత్మకముతో నేకీభావ
మొందుటకు యత్నింతుము. ప్రయత్నకాలము గతించగా మనయ
హంకారమును బూర్తిగా త్యజించుటచేఁ దనలోనికి మనలఁ జైకీప్పు
కొనుటకంగీకరింతుము. అప్పు డిది మనలో కవతరించ, మనసమస్త
స్థితుల నావహింప నొప్పుకొందము. అతని యుత్తమాతీతత్వ సన్నిధి

నొందుట కిది మార్గము మాత్రమేగాక మన కతీతము స్వాధీనమై మనల నావహించినపుడు, బ్రహ్మాండావిర్భావమందు దివ్యజీవిత మునకు కాబట్టిన యవసరమగుచున్నది.

మన మిది చేయుటకు నేకాగ్రత, సమాధియను శబ్దములకు విపుల గాఢార్థము కల్పింపవలెను. మన సమస్త యేకాగ్రత దివ్య తపస్సుయొక్క రూపాంతరమే. అట్టి తపస్సువలన నాత్మ తనలో ని మిడివశించును. తనలో దానావిర్భావమొందును ; అట్టి యావిర్భా వమును నిలపి కాపాడును. సమస్త యావిర్భావమును తనయుక్తము యేకత్వములోనికి తిరిగి యాకర్షించును. సత్తు (Being) చిత్తునందు (consiousness) తనలో నానందము కొఱకు నివశించుటే దివ్యతప స్సనఁబడును. జ్ఞానశక్తము (knowledge-will) చిత్ప్రకాశమందు (force of consiouness) తనలో తనయావిర్భావములో నివశించు టేదివ్యయేకాగ్రతా సారమనియు యోగేశ్వరుని యోగమనియుఁ జెప్పఁబడుచున్నది. మన మెవనియందు నివశించుచున్నామో యట్టి యీశ్వరుని యాత్మవిభాగము సంభవింపగాఁ వ్యష్టిజీవుఁడు యాత్మ యొక్క భావస్థితిరూపములయందు బ్రవేశించి దానితో నైక్యమగు టకు నేకాగ్రత సాధనమగుచున్నది. ఈశ్వరునితో నైక్యముందుట కీసాధనమునుపయోగించుట దివ్యజ్ఞాన ప్రాప్తికి కారణమని సమస్త జ్ఞానయోగమునకు ముఖ్యవిషయ మని చెప్పఁబడుచున్నది.

ఈయేకాగ్రత భావానుగుణ్యముగ వృద్ధిఁజెందును. భావనా మరూపములు సాధనములై తదంతర్గత తత్త్వము నేకాగ్రతనొందు చున్న మానసమునకుఁ గలిగించును. భావముద్వారా మనుజుఁడు వ్యక్తమునుండి వ్యక్తికాఁబడిన దాని నధిష్ఠించుచున్నాఁడు. భావము

దేనికి సాధనమగుచున్నదో దానిసహిత మారోపించఁగలఁడి భావముం దేకాగ్రతవలన విస్తృతమైనన స్థితిబంధముల ద్రెంచుకొని, భావము దేనిని పోలునో, దేనికి బదులు గుర్తుగా నున్నది యట్టి సచ్చిదానందస్థితిగా మారును. భావము నేకాగ్రత, వ్యక్తికతీతమగు లోకస్థితులఁ గలిగించుటకు సాధనము. ఏకస్థానమొందిన మనసమస్త స్థితిని వ్యక్తికతీతమగు సత్యైకానంత యాత్మజ్ఞానానందస్థితినొందించుటె యేకాగ్రతకుగల యుద్దేశ్యము. పరిపూర్ణత్వము. సమాధియనుమాటకు నానీయర్థము చెప్పుదును. ఆసమాధియనగా, బహిరంతర వ్యాప్తులనుండి వైదొలగి, బహిరంతరముల మించి, తద్బీజమైనట్టియు, బీజస్థితికి సహిత మతీతమైనట్టియు స్థితిగాక, యనంత మేకత్వమందు స్థాయిగాంచి దానితోఁగలసి యేకము కావలెను. అట్టి స్థితి, వస్తురూపజ్ఞానమిచ్చు జాగ్రత్స్వప్నమందు మనముండనీ, వస్తునామరూప విలాసభరితమగు నంతర్వ్యాపారమందును మనముండనీ, విషయముల కన్నిటికి ముఖ్యమైనట్టియు, నామరూపములకు బీజమైనట్టి యంతరసత్యమును మనమధిరోహింపనీ మనము సదాయుండవలెను. ముఖ్యసమాధినొందిన జీవుఁడు, గీత చెప్పినట్లు సమాధిస్థజీవుఁడు, సర్వానుభవములు నొందుచున్నాఁడు. శిఖర మారోహింపనివారికి మిక్కిలి భంగకరముగాఁ దోచెడు యెట్టి యనుభవము రానీ వాఁడు మూలమునుండి జారిపడఁడు. వాఁడు తన సామర్థ్యానుగుణ్యముగా దేనికిఁ జంటక, భ్రమపడక, బంధింపఁబడక సర్వము నాలింగన మొనరించుచున్నాఁడు.

మనమట్టి సమాధినొందినప్పుడు మనసమస్తస్థితి జ్ఞానముం దేకాగ్రత నొందుటచే భావముం దేకాగ్రత నొందవలసిన యావశ్యకత యుండదు. అట్టి మానసాతీత స్థితియందు సమస్తవస్తువుల స్థితులు

మూయును. భిన్నమునందు క్రమానుసరణమందు మానసము పనిచేయును. ఒకకాలమం దొకవస్తువునం దేకాగ్రత నొందగలదు. ఏకాగ్రత లేనప్పుడు తనకిష్టమగు రీతిని యొకవస్తువునుండి మరియొకవస్తువుపైకిపోవును. దేనినైన గ్రహించి స్వాధీనపరచుకొనవలసినప్పుడా యొకభావమందే, యా యొకధ్యానవిషయమందే, యా యొకధారణవిషయమందే యాయొక చిత్తవిషయమందే యేకాగ్రత నొందవలెను. తత్కాలికమునకై నాతక్కినవస్తువుల నన్నిటినివిడచి యొకదానియందే యేకాగ్రత నొందవలెను. ఏది మనస్సున కతీతమగుచున్నదో, దేనిని మన మధిరోహింపఁ బ్రయత్నించుచున్నామో, యది పరుగెత్తు సంకల్పమునకన్న (thought) భిన్నభావములకన్న శ్రేష్ఠతరమైనది. ఈశ్వరుఁడు తనయందే స్థాయియై యున్నాఁడు. అతఁడు భావవ్యాపారముల వెలిబుచ్చునప్పుఁడు తాను ఖండముగాఁడు. వానిచే బంధింపఁబడఁడు. తన యనంతత్వమందు వానిని వాని వ్యాపారములఁబట్టి యుండును. అఖండమై యతఁడు పూర్ణముగాఁ బ్రతిభావవ్యాపారమునకు వెనుకనుండును. అప్పుడే యట్టి సమస్తమునకు వెనుకసహితముండును. వానిచే పట్టుకొఁబడి ప్రతిదియు ప్రయత్నముగాఁ దనంతటతాఁ బనిచేయుచున్నది. చిత్తముయొక్క ప్రత్యేకక్రియవల్లగాక, యట్టిచిత్తమునకు వెనుకనున్న సర్వసాధారణజ్ఞానశక్తివలన ప్రతిది పనిచేయుచున్నది. మనకు ప్రతిదానియందు దివ్యచిత్తజ్ఞానముల యేకాగ్రత కనుపించిన నది వేరైనదికాదు. దాని సత్యమేదనగా, రాశీభూతమైన యనంత మేకత్వమందు స్వేచ్ఛతో నప్రయత్నముగాఁ దనంతటదాఁ బనిచేయుటే. ధ్యానమాధిస్థితినొందిన జీవుఁడు, నిజతత్త్వమగు వస్తుస్థితి భిన్నత్వమందు తన సంసిద్ధి ననుసరించి పాలుగొనుచున్నాఁడు. కారణమేమన, మనమానసత్వమునకు భిన్నమైనదే సత్యము. ఈకారణమును బట్టియే, ప్రతి

నగ్రంథమందుఁ జెప్పఁబడినట్లు, యాత్మస్వాధీనమొందిన మనుజుఁడు, సంకల్పప్రయత్నములం దేకాగ్రతతోఁ బనిలేకయే తన భావచిత్తములు బొంద ప్రయత్నించుచున్న జ్ఞానఫలములను ప్రయత్నముగ నొందుచున్నాఁడు.

స్థాయినొందిన యిట్టి దివ్యస్థితినొందుటే మన యేకాగ్రత కుద్దేశ్యము. ఏకాగ్రతకు మొదటిమెట్టు యేదనఁగా, నొకవిషయమునకు సంబంధించినభావమందే చలనములేకుండ, పనిచేయుసలవాటు వ్యాపకముతో నిండినమానసమునకు కలిగించవలెను. సమస్తాకర్షణల నితరవ్యాపకములనవలి యీపని జరుగవలెను. అట్టి యేకాగ్రత మన సాధారణజీవితమందు సహితము కలదు. మనస్సు నిలుపుటకు బహిరంగవస్తుకర్మలు లేక, యంతరమున నేకాగ్రత నభ్యసింపవలసినప్పుడు కష్టతరమనిపించును. కాని యీయంతర తదేకాగ్రతే జ్ఞానమన్వేషించువాఁడు పొందవలెను. తన భావములనేకముగాఁ గూర్చుటే యాభిప్రాయముగల మేధో యోచకుని సంకల్ప వరంపరలు మాత్రమేయవికాదు. ప్రప్రథమమునందదియైన, నది భావతత్త్వమందు నిలుకడ నపేక్షించు తర్కవిధానమదికాదు. లక్షింపఁబడు విషయము దివ్యప్రేమయైనయడల దేవునియొక్క భావతత్త్వము ప్రేమయని లక్షించవలెను. మానసమట్లు లక్షించవలెననఁగా, దివ్యప్రేమయొక్క వివిధ యావిర్భావములు సంకల్పమందేగాక, సాధకుని హృదయ, స్థితి, దృష్టులయందు సహితము ప్రకాశింపవలెను. సంకల్పము మొదట కలిగిన తరువాత యనుభవము రావచ్చును. అట్లు యనుభవము మొదటకలిగి తరువాత జ్ఞానము జనింపవచ్చును. తరువాత పొందబడిన వస్తువులపై స్థాయినొంది, నిత్యానుభవమై, తనకు ధర్మముగానో, చట్టముగానో పరిణమించునరకు హెచ్చుగా స్వీకరింపఁబడును.

ఇది యేకాగ్రత నొందింపఁబడిన ధ్యానవిధానమనఁబడును. కాని యింతకన్న తీవ్రవిధానము కలదు. అది విషయముయొక్క- భావజ్ఞానము (thought knowledge) మానసికానుభవముగాక, భావమునకు వెలుపలిదగు వస్తుతత్త్వమొందునటుల, మానసమును పూర్తిగా నేకాగ్రతయందు, భావతత్త్వముపై నిలుపుట. ఈ విధానమందు భావము నశించి నిలకడగాంచిన, విషయధారణయందు బ్రవేశించుచున్నది. లేక యంతరసమాధియందుఁ జొరఁబడుచున్నది. ఈవిధాన మభ్యసించినయెడల, తదనంతరమున, మన మధిరోహించిన స్థితిని, యధోస్థితిని వశపరుచుకొనుటకు, మన సాధారణజ్ఞానములపై దాని ప్రకాశత, శక్తి, యానందము వర్షించుటకు, క్రిందికి రప్పింపవలెను. అట్లు కానియెడల, నంతరసమాధి యందున్నస్థితిలో పలువురకున్నట్లు, మనము దానిని పొందుదుముగాని, మనము మేల్కొని ప్రపంచవిషయములలోనికి దిగినపుడు, దానిని విడచిపెట్టుదుము. ఇట్టి స్థితి పరిపూర్ణ యోగాభిప్రాయము కాదు.

మూఁడవవిధానము కలదు. అందు మొదట నొకవస్తుధ్యానమందు తీవ్రముగ నేకాగ్రత నొందుటగాక, భావప్రత్యయమందు తీవ్రముగా వస్తుధారణగాక, పూర్ణముగా మానసమును ప్రశాంతపరుచుట. ఇది యనేకవిధములఁ జేయవచ్చును. మనోవ్యాపారమునకు వైదొలగి యందుపాలుగొనక, తద్వ్యాపారయుద్రేకమణఁగగా, తుదకు వృద్ధియగుచున్న పరిపూర్ణప్రశాంత మొందువరకు, దానిగనిపెట్టియుండుట యొకవిధము. సంకల్పముల నిరాకరించి యట్టిసంకల్పములు కలిగినప్పుడు, మనస్సునుండి పారదరిమి, మనోకల్లోల వ్యాపారమునకు వెనుక తప్పకయున్న ప్రశాంతస్థిమితమును విడుచకుండుట మరియొకవిధము. ఇట్టి శాంతమావిర్భవింపగా గొప్పస్థిమిత

ము మనుజునకు రాఁగలదు. దానితోఁ బాటు సర్వవ్యాపక నిశ్శబ్దబ్రహ్మా నుభవజ్ఞానము సాధారణముగా సంభవించును. అప్పుడు సమస్తము తద్వికారముగా సమస్థము జ్ఞానానుభవమందు బహిరంగవస్తుజన్యము గాక, దివ్యావిర్భావముయొక్క యంతర తత్త్వజ్ఞానముగా పరిఢవిల్లఁ గలదు.

సాధారణముగా నిట్టి స్థితి నొకతరి పొందితిమా తీవ్రమగు నేకాగ్రతతోఁ బనిలేదు. అట్టి తీవ్రమేకాగ్రతస్థానమున సూచించుటకు, క్రింది యవయవములకు ప్రకాశమిచ్చుటకు మాత్రము భావము నుపయోగించునట్టి స్వేచ్ఛతగల చిత్తమేకాగ్రత రాఁగలదు. ఈచిత్తము స్థూలప్రాణ హృదయమానసములపై నొత్తిడికలిగించును. వానిని నిర్గుణబ్రహ్మమునుండి వెల్లడగుచున్న యీశ్వరస్వరూపములుగా, బునర్నిర్మాణము చేయుచున్నది. శీఘ్రముగానో మందముగానో యవయవపరిశుద్ధినిబట్టి చిత్తసంకల్ప సూచనలయొక్క ధర్మమునకు లోఁబడుచున్నది. దివ్యజ్ఞానము మన వివిధజ్ఞానములను వశము చేసుకొనును. ప్రాచీన వేదకాలపు సాధకులకు సంభవించినటుల మానుషస్థితియందే యీశ్వరస్వరూప మేర్పడును. పరిపూర్ణయోగమునకిది మిక్కిలి శక్తియుక్తమగు శిక్ష.

యోగసంకలనము.

17 అధ్యాయము.

సన్యాసము.

మన యవయవములకు శుద్ధ్యేకాగ్రతలవలనఁ గలిగెడు శిక్ష యోగశరీరమునకుఁ గుడిచెయ్యిగాఁ జెప్పఁబడినయెడల సన్యాసము దాని యెడమచెయ్యి యనవచ్చును. ఈశిక్షవలన వస్తుస్థితి జ్ఞాన ప్రేమకర్మల నిజతత్వము మనకు స్థిరపడి, మన భావమందేర్పడి, దానిఁ జెడఁగొట్టిన యసత్యములకు బదులుగా నీవస్తుస్థితి జ్ఞానప్రేమలఁ బొందుపరచెదము. సన్యాసమువలన నీయసత్యములఁబట్టి, పెకలించి, మన దివ్యజీవితసమరసస్మృద్ధినిఁ జెడఁగొట్టనియ్యకఁ దీసిపార వేయఁగలము. మన పరిపూర్ణత్వమునకు సన్యాస మత్యావశ్యక సాధనము.

ఎంతవరకీ సన్యాసముండవలెను? దాని స్వభావమేమి? దాని నుపయోగించుపద్ధతి యెట్టిది? గొప్ప మతబోధకులు, గాఢ విజ్ఞానానుభవజ్ఞు లంగీకరించిన పురాతన యాచారమొకటికలదు. సన్యాసము కేవలశిక్షయేగాక తుదిప్రయోజనమని యెంచఁబడినది. మన

ప్రాణత్యాగమే మన భూలోకవాసత్యాగమే యని చెప్పఁబడినది. ఈస్వచ్ఛమగు ఘనమైన గొప్పయాచారమునకు బహుకారణము లున్నవి. మొదటికారణ మేమనగా ప్రస్తుతపు ప్రాపంచిక జీవితము యొక్క యసంపూర్ణ స్వభావమునకు విజ్ఞానజీవితమునకుఁగల తారతమ్యము. ఈ విరుద్ధతారతమ్యము ప్రాపంచికజీవితము మిథ్యయనియు, జీవోన్మాదమనియు, వికారస్వప్నమనియు నిరాకరించుటకుఁ బ్రేరేపించినది. రెండవకారణము, జీవునకుఁ దనప్రత్యేకమూర్తికి గల తీవ్రాసక్తి. పరిమాణలేని స్వచ్ఛమగు యానందసిద్ధిమయములు గల మహోన్నతస్థితిలోనికిఁ బ్రవేశించుటకు జీవుని తీవ్రమైనకోరిక. దివ్యాలింగన జనితానందనమునుండి కర్మభూమియగు సేవలోనికిఁ దిగుటకై జీవునికిచ్ఛలేమి. ఇంకను విజ్ఞానానుభవమునకు విరుద్ధములగు కారణము లనేకములు గలవు. అవి యేవనఁగాఁ గర్మకాండను విజ్ఞానభాగముతోఁ గలుపుటకుఁగల గొప్ప యనుభవసిద్ధమగు కష్టము. ఇట్టి సమ్మేళన మసంభవమని సహితము కొందఱి యభిప్రాయము. ప్రపంచముతో సంబంధమువిడిచి, ప్రపంచజీవితమునకు వే దొలగియుండుటచే సంభవించు శాంతస్వతంత్రానుభవము. అన్నిటికన్న హీనమగు కారణములేనియన, శ్రమకోర్వఁజాలకుండుట, బ్రహ్మాండశక్తిచే జీవునకుఁగలుగు నిరాశ, నిరుత్సాహము. జననమరణకాలచక్రభ్రమణమునుండి మనము ప్రత్యేకము తప్పుకొన్న నితరులవిషయమై కలిగెడు యశ్రద్ధయను స్వార్థపరత్వము మొదలగునవి.

పరిపూర్ణయోగ సాధకునకీ కారణములెవ్వియుఁ బనికిరావు. బలహీనత స్వార్థపరత్వము లెంత విజ్ఞానాకారము ధరించిన నతనికి వానితోఁ బనిలేదు. దివ్యబలపరాక్రమములు, దివ్యదాక్షిణ్యములు, వానికిఁ గాఁబట్టినవి. వానియందీశ్వర స్వభావమున్నది. ప్రకాశసాం

దర్యముల కొఱకతఁడు వీనిని ధరించుచున్నాఁడు. కాలచక్రభ్రమణ మతని భయపెట్టఁజాలదు. అట్టి కాలచక్రమునకుమించి, దాని దివ్య ధర్మము దివ్యప్రయోజనము తెలుసుకొనుచున్నాఁడు. ఈశ్వరజీవిత మును మానుషజీవితముతో సమన్వయించుట, మనుష్యుఁడుగానుండి దేవునియందు నివసించుట, యీ చిక్కుఁదీర్చుటే యతనిపని. భయ పడి పారిపోవుటకాదు. ఆనందశాంతివిముక్తులేకాంత నిష్క్రియల పై నాధారపడక, ప్రాపంచిక సుఖదుఃఖములచే నిర్బాధితములై భయంకరమైన యీకల్లోలమందు స్థిమితములై, జీవుని విడునట్టి సురక్షితమగు పదవినివ్వకున్న నానితో నతనికిఁ బనిలేదు. మాను షత్వమందున్న దేవునియందతనికిఁగల దివ్యప్రేమచేఁ బ్రేరేపింపఁ బడుటవలన, దివ్యాలింగనజనిత మహాసంగమతని విడువదు. ఒకవేళ నది కొంతకాలమతని విడచినట్లు కనుపించినను తదనుభవమునకుఁ దనయందలి యనధికారమును దొలగించుటకేర్పడిన పరీక్షయని వాఁడెఱుఁగును. బంధములఁచేఁ గట్టఁబడియున్న వాఁడితరుల బంధవి మోచనఁ జేయఁజాలఁడు. మానవసంసిద్ధి కొఱకవసరమగుటచేఁ దప్పలేకున్నఁ దన ప్రత్యేకమోక్షము నంగీకరించఁడు. స్వర్గసుఖము లందతనికి యపేక్షలేదు. నరకబాధలకు భయపడఁడు. ప్రాపంచిక విజ్ఞానజీవితములకుఁ బరస్పరవిరోధమున్నయెడల యట్టి విరోధభావ ము తొలంగించుటే యతనిపని. ఈరెంటికి సమరసత్వము తెచ్చుటే యతనికి ముఖ్యము. ప్రపంచము దుష్టపాలితమైనయెడల యమృత త్వాన్వేషులు దేవునికొఱకు దాని జయించుటే మిక్కిలి యావశ్యక ము. జీవితమున్మాదమే యైనపక్షమున, దివ్యశక్తి కలిగింపఁబడవల సినవారనేక కోట్లున్నారు. స్వప్నమే యైనయెడల మేల్కొలుపవల సినవారు పెక్కండ్రుకలరు. మిథ్యయైనయెడల భ్రమాయత్తులగు

వారికి సత్యప్రబోధ కలిగించవలెను. ప్రపంచమునుండి వైదొలగుటే ప్రపంచమునకు దారిఁజూపుటయని కొందఱందురు. ఆ మతమంగీకరింపఁబడదు. ఏలననగా మనకు యవతారములు ప్రమాణ్యముగా నున్నవి. ప్రపంచజీవితమును నిరాకరించుటచే మాత్రము గాక దాని నంగీకరించి పైకెత్తుటవలన సహితము దానికి సహాయమొనర్ప గలమని రుజువుచేయుచున్నవి. ఇవి సర్వవ్యాపకుని యాటయనుకొన్న పక్షమున ధైర్యవిలాసములతో మన భాగమూఁద సమ్మతించుట మంచిది. మనతోటిపాటు దివ్యచెలికానితోనాడి యానందింతము.

కాని యన్నిటిలో ప్రపంచవిషయమై మనకుఁగల భావము ప్రపంచోద్ధరణకొఱకు దేవునకు మనుష్యునకు మనమెంతవట్టునకు నుపయోగపడుదుమో యంతకాలము ప్రపంచసన్యాసమును నిరాకరించుచున్నది. ప్రపంచమనగా దుష్టకల్పితమనియు, జీవభ్రమయనియు మన యభిప్రాయము కాదు. ఈశ్వరునియొక్క యావిర్భావము. కాబట్టి సన్యాసము మనజీవితమునకు గమ్యస్థానము కానేరదు. ప్రపంచత్యాగము సృష్టిప్రయోజనము కాదు. మనము దేవుని యందైక్యానుభవమునకుఁ బ్రయత్నింతుము. అట్టి దైక్యానుభవములో మనుష్యునియందుఁ బరిపూర్ణమైన దైక్యానుభవ మిమిడియున్నది. ఈరెంటిని విడఁగొట్టఁజాలము. క్రైస్తవులు దేవునికుమారుఁడు మనుష్యునికుమారుఁడని చెప్పుచున్నారు. క్రైస్తవమునకీ రెండువిషయములు లావశ్యకములే. దీనికి హిందూభావమేమనగా, నవనికిరణ మీ ప్రపంచమాయనో, యట్టి దివ్యనారాయణుఁడు మనుజునందు వెల్లడి కాఁబడి సంసిద్ధి నొందుచున్నాఁడు. పరిపూర్ణమనుజుఁడు నరనారాయణుఁడనఁబడును. ఆపరిపూర్ణత్వమందుత్తేను సృష్టిరహస్యము నిరూపింపఁబడుచున్నది. కాబట్టి సన్యాసము మనకు సాధనమే కాని

ఫలితార్థము కానేరదు. అన్నిసాధనములకన్న ముఖ్యమనరాదు. మనము పొందవలసిన ఫలితార్థము మనుష్యునందీశ్వర సంసిద్ధి. అది పరోక్షము. అపరోక్ష సాధనములచేఁ బొందశక్యముకానిది. అపరోక్షసాధనములు పరోక్షసంసిద్ధి కడ్డుపడు నాటంకములఁ దొలగించుట కు సహాయపడఁగలవు. త్యాగమట్టిదే. దివ్యాత్మ సంసిద్ధికి భిన్నమై విరుద్ధములగు సమస్తముయొక్క పరిపూర్ణత్యాగము. హీనస్థమై పరిపూర్ణముకాని సంస్థితిని వృద్ధిక్రమమున సన్యసించుట. ప్రపంచమందు మనజీవితమున కనుబంధము మనకుండరాదు. అట్టి యనుబంధ ముండెనా దానినిసహితము మనము సన్యసించవలెను. పూర్తిగా త్యజించవలెను.

మనసన్యాసము తప్పక మానససన్యాసమై యుండవలెను. ఇంద్రియ హృదయజనిత కామానుబంధముల విడువవలెను. భావ కర్మలయందు స్వకీయేచ్ఛను విడువవలెను. వ్యక్తిస్థానమందు నేనను నహంకృతి విడువవలెను. ఇవే హీన స్వభావమునకు మనలబంధించు మూఁడుముళ్లు. వీనిఁ ద్యజించితిమా మనల బంధించునవి మరేమి యుండవు. కాబట్టి కామానుబంధములఁ బూర్తిగాఁ ద్యజించవలెను. ప్రపంచమందేనియందు మనకనుబంధ ముండరాదు. ఐశ్వర్యముగాని బీదరికముగాని, యానందముగాని, దుఃఖముగాని, ప్రాణముగాని, మరణముగాని, గొప్పతనముగాని, కొద్దితనముగాని, ధర్మముగాని, యధర్మముగాని, స్నేహితుఁడుగాని, భార్యగాని, దేశముగాని, మన పనిగాని, విధిగాని, స్వర్గముగాని, భూమిగాని, సర్వముపైనను బంధ ముండరాదు. దీనియర్థము మనము దేనినిఁ బ్రేమించరాదనికాదు. దేనియందు సంతసించరాదనికాదు. అనుబంధమనగా ప్రేమయందహంకృతి కాని ప్రేమకాదు. కామబంధము. సుఖసంతుష్టులయందు

కాంక్షకాని వస్తువులయందు దివ్యానంద సంసిద్ధికొఱకుఁ బ్రయత్న
ముకాదు. సర్వవ్యాపక ప్రేమ మనకుండవలెను. ప్రశాంతమైనది
కాని మిక్కిలితీవ్రమైన కామముయొక్క క్షణభంగురమగు సుఖము
దు కాఁగూడదు. ఈశ్వరానందమందు స్థిరపడి రూపములఁ జిక్కు-
కొనక వానియందు దాగియున్న, బ్రహ్మాండమంతా వరించి దాని
యందుఁ జిక్కుకొనని యానందలోకమును నిష్కామనిర్లిప్తానందము
కావలెను.

దివ్యకర్మ జ్ఞానమందుఁ బరిపూర్ణతఁ గాంచవలెనన్న యోచ
నా క్రియయందు తన స్వంతయిచ్ఛను బూర్తిగా విడచిపెట్టవలె
నని యిదివరకుఁ దెలుసుకొంటిమి. దివ్యజ్ఞానమందుఁ బరిపూర్ణతఁ
గాంచవలెనన్న సహితము దానిని త్యజించవలెను. ఈయాత్మేచ్ఛ
యనగా తన యెన్నికలకు నలవాట్లకు, భావచిత్తయోచనల భూత
వర్తమాన నిర్మాణములకుఁ దనకుఁ గాలబంధింపఁబడు మానసిక
యహంకార మనఁబడును. వానినన్నిటిని తనవిగా భావించుచునే
వానిచుట్టు సూక్ష్మములగు (నేనను నాదను) త్రాళ్ళనల్లికొని వాని
యందు సాలిపురుగువలె నివసించును. తనగూటిపై దాడిని సాలిపురు
గు విరోధించునటులఁ గలతపెట్టిన నది క్రోధించుచున్నది. ఇతరవస్తు
లయందు సాలిపురుగునకుఁ గ్రొత్తతోచినట్లు నూతనభావములలో
నూతననిర్మాణములలో దింపిన కష్టపడుచున్నది. ఈయనుబంధము
ను బూర్తిగా మనస్సునుండి తొలగించవలెను. తనకుస్వభావకమైన
దని ప్రబోధగాంచని మానసము దేనిని పట్టుకొనియుండునో యట్టి
ప్రపంచజీవితములందు మనకు సర్వసాధారణముగానున్న పొందికను
విడచుటేగాక, యెట్టి మానసనిర్మాణమందును, యెట్టిమేధోభావప
ద్ధతియందును, మతసూత్ర యేర్పాటులయందును, తర్కనిర్ణయమం

మనను బంధింపఁబడరాదు. మనో యింద్రియములను త్రెంచుటేగాక, యోచకుని వలనుండి పారిపోవలయు, మత స్థాపకుని వలనుండి తొలగ వలెను. ప్రపంచ భావబంధములనుండి వైతొలగవలెను. ఇవన్నియు మనలో నాత్మను మరుగుపరచుటకు కాచుకొనియున్నవి. మనము పైకి పోవలయు. గొప్పవిషయములకై యల్పమును విడిచిపెట్టవలెను. అనంతము కొఱకు నంతముగలదానిని త్యజించవలెను. ఒకపరికాశత నుండి మఱియొక పరికాశతకు, నొకయనుభవము తరువాత మఱి యొక యనుభవమున కొక జీవస్థితినుండి మఱియొక జీవస్థితికి నీశ్వర త్వమొంది సర్వవ్యాపకత్వము వచ్చువరకు ముందుకుఁ బోవుచుండ వలెను. మనకుఁ బూర్తిగానమ్మకముగల నిశ్చయములకు సహితము మనము బంధింపఁబడరాదు. ఎట్టి రూపనామములులేని నిత్యునియొ క్కరూపనామములే యవి యనఁబడుచున్నవి. తనలో విశుద్ధభావ ముల నిముడ్చుకొని యోచనయొక్క జ్ఞానపరికాశతలకు జిక్కని శ్రేష్ఠశబ్దమును గ్రహించ సిద్ధముగా నుండవలెను.

మనము ముఖ్యముగా నిరోధించవలసినది యహంకారము. దాని ప్రతినివాసములోనికి వేషములోనికి మనము జొరఁబడి పైకి ద్భుఖండించవలెను. దాని వేషము లపారములు. ప్రతిదినాత్మ నిరో ధలేశమును పట్టుకొని వ్రేలాడుచుండును. అశ్రద్ధ దాని ముఖ్యవికా రము. ఆవేషము ధరించి తన్నుఁ దరుములకు నియమింపఁబడిన దివ్య చారుల నిరోధించఁగలదు. ఇచ్చట యుక్తము జ్ఞానధర్మము మనకు సహాయపడుచున్నది. ముఖ్యవిషయమం దిట్టి భేదములతో మనకుఁ బనిలేదు. నేను నీవనుమాటలులేవు. అన్నిస్వరూపము లందొకదివ్యా త్మ సమానముగ నున్నది. వ్యష్టిసమిష్టులందు సహితము సమాన ముగ నున్నది. దానిని తెలసి, వేరుపుచ్చి సేవించి, సంసిద్ధిగాంచుచే

కావలసిన పని. తనసంతుష్టి, యశ్రద్ధ, భోగము, క్షేమములంతము ముఖ్యములుకావు. అహంకారదృష్టికి, నాత్మభోగయాత్మానురాగ విషయానందమువలె పరులకుఁ దోచునట్టి కర్మలసహిత మేకాత్మయొక్క సేవాసంసిద్ధి జ్ఞానముల కవసరమైనప్పు డట్టి కర్మలఁ జేయవలసినదే. మానవమంతరగురునిచే నడిపింపఁబడవలెను. మనుష్యులాడుమాటలతోఁ బనిలేదు. చుట్టు యావరణబలము విశేషతీవ్రముగఁ బని చేయఁగలదు. వెలిదృష్టికి యుత్తమముగాఁ దోచినవేషమును మనము సమ్మతించి యప్రియత్నముగా ధరింతుము. అంతేచ్ఛతోను కష్టముగా తెరవేతుము. దారిద్రియప్రతిజ్ఞ బూనెదము. సేవానియమము పట్టెదము. అశ్రద్ధ, సన్న్యాసము, నిర్మల ఋషిభావము పైకి సహింతుము. పూర్వాచారమునుబట్టి యిట్టివేషముల వేసి చుట్టుయావరణకు మంచియుద్దేశ్యము కలిగింతుము. ఇదంతయు డంబము. భ్రమ. మన మిట్టివానిని వేయవలసియుండును. అది మన సేవకు కాబట్టిన పై వేషము కావచ్చును. కాకపోవచ్చును. బహిర్దృష్టి ప్రధానము కాదు. అంతర్దృష్టే కావలసినది.

అహంకార విముక్తియనగా నెంతసూక్ష్మమైనదో గీతబోధయందు మనకుఁ గాన్పించును. బలయహంకారముచే, క్షత్రియ యహంకారముచే నర్జునుఁడు యుద్ధమునకుఁ బ్రేరేపింపఁబడెను. మనోనాళ యింద్రియముల స్వాధీనపరచుకొనునట్టి యసత్వదాక్షిణ్యము వినుకు, బలహీనతయను విరుద్ధయహంకారముచే యుద్ధమునకుఁ బరాఙ్ముఖుఁడాయెను. బాహుబల మొసగి జ్ఞానమును వృద్ధిచేయు నాదివ్యదాక్షిణ్యము కానేరదు. ఈదుర్బలత్వము, సన్న్యాసము, ధర్మమను వేషము వేసుకవచ్చినది. "నెత్తుటితోఁ దడుపఁబడిన యీభోగమునకన్న భిక్షమెత్తుకొనుట మేలు, భూలోకరాజ్యముకాని స్వర్గ

లోక రాజ్యముకాని నేనొల్లన”ని యర్జునుఁడు చెప్పెను. ఇట్టి మనోవృద్ధి నంగీకరింపక సన్యాసుల సంఘమునకు మఱియొకనిఁ జేర్చక పవిత్రమగు త్యాగమునకు ప్రమాణము ప్రపంచమునకివ్వక నిరాకరించిన గురువెంత తెలివిమాలినవాఁడని మనకు తోఁచును? గురువు మఱియొక విధముగా యోచించెను. ఆగురువుమాటలచే మోసపోవువాఁడు కాఁడు. “ఇది నీలోని దుర్బలత్వము, భ్రమ, యహంకారము. ఆత్మనుఁజూడుము. జ్ఞానమొందుము. నీజీవుని యహంకారనర్జితునిఁ జేయుము.” అని చెప్పి మఱియు నిట్లనియె. “పోరుము. జయింపుము. భాగ్యవంతమగు రాజ్య మనుభవింపుము.” హిందూ చరిత్రములందు మఱియొక యుదాహరణము కలదు. లంకాధిపుని వదనుండి తనభార్యను తెచ్చుకొనుట కొరకు దేశమునుఁ బాడుచేయు సైన్యములఁ గూర్చుమని రామావతారమును ప్రేరేపించినది యహంకారముగాఁ గనుపించును. కాని “నాకు భార్యలేదు. శత్రువులేఁడు, కోరికలేదు. ఇవన్నియు నింద్రియభ్రమలు. బ్రహ్మజ్ఞానమునకు నేను పాటుపడెదను. రావణుఁడు జనకాత్మజ నేమిచేసిననరే” యనిచెప్పు చూ జ్ఞానవాక్యములకు పెడర్థముజేసి రాముఁ డశ్రద్ధవూనిన నదిమట్టుకు తక్కువ యహంకారమా?

అసలు విషయము గాఢమని గీతచెప్పుచున్నది. అది జీవునకు బంధవిముక్తి తెచ్చుటే. నిష్క్రియత్వమందుఁగల బంధవిమోచనమేగాక క్రియయందుఁగల యహంకారజనిత ప్రేరేపణవిడువవలెను. వివిధ ధర్మానురక్తి విడుచుటేగాక పాపమందుఁగల యాకర్షణను కూడ త్యజించవలెను. ఏకాత్మయందు నివసించుటకు నేకాత్మయందుఁ బనిచేయుటకు నేను నాది యనుమాట విడువవలెను. సర్వవ్యాపకుఁడగు సర్వేశ్వరద్వారమునఁ బనిచేయుటకు నిరాకరించు యహం

కారమును త్యజించుటేగాక, యితరులఁ బారఁదరిమి తన ప్రత్యేక మానసము దేహము, జీవితముల సేవించు యహంకృతిని సహితము త్యజించవలెను. ఆత్మయందు నివాస మనగా సనంతమందు లీనమై నిర్గుణాత్మానందసాగరమున పరవస్తు జ్ఞానము లేక నివసించుటకాదు. కాని యీ సర్వరూపములందును సర్వస్వరూపములకు వెలిని యేకమై యాత్మగాను యాత్మయందును నివసించవలెను. ఇదే పరిపూర్ణజ్ఞానము.

సన్న్యాసమునకు మనము చెప్పుయర్థము ప్రస్తుతార్థముకంటె వేరని తెలియఁగలదు. ప్రస్తుతార్థ మేదియనగా నాత్మత్యాగము. భోగపరిత్యాగము. విషయనిరాకరణము. హృదయమజ్ఞాన బంధమొందుటచే నాత్మత్యాగము జీవశిక్షకత్యావశ్యకము. ఇంద్రియములు పట్టుబడి విషయాసక్తతతో నిండియుండుటచే భోగత్యాగమావశ్యకము. మనస్సు విషయమందు లగ్నమై దానిమించి లోనఁబ్రవేశించుట కట్టి విషయమును విడువఁజాలనందున విషయనిరాకరణమత్యావశ్యకము. మనుజుని మానసమజ్ఞానబంధ మొందకున్న, వస్తురూపములచే మోసపోకుండిన, సన్న్యాసముతోఁ బనిలేకుండును. అప్పు డానందమార్గమున జీవుఁడు తక్కువనుండి హెచ్చునకు నానందమునుండి బ్రహ్మానందమునకుఁ బ్రయాణము చేయఁగలిగియుండును. ప్రస్తుత మది సాధ్యముకాదు. వస్తుతత్త్వప్రాప్తికలుగుటకు నానావస్తువులతోఁ గల బంధమును సమస్తమును లోన త్యజించవలెను. బహిస్సన్న్యాసమంత ముఖ్యము కాదు. కాని యది సహితము కొంత కాలముండవలెను. అనేక విషయములందది యుండక తప్పదు. కొన్ని వేళల నన్నిటియం దుపయోగపడును. జీవవృద్ధి యందొకసమయమున పూర్ణబహిస్సన్న్యాస మొక సోపానమని చెప్పవచ్చును. చివర

కీసన్యాస మీయాత్మత్యాగము సాధనమేకాని దాని ప్రయోజన కాలము గడచిపోవును. విషయము మనల బంధింపఁజాలనప్పుడు వస్తునిరాకరణములతోఁ బనిలేదు. ఏల యనగా జీవుఁడు విషయమును విషయముగాఁ జూడక యట్టి విషయము వెల్లడించు దివ్యానుభవ మొందఁగలఁడు. ఒక ప్రత్యేకవిషయముతో నవుసరము లేకయే, సమస్తవిషయములందు సమానముగా నీశ్వరానంద మొంది, భోగా పేక్ష జీవునకు లేనప్పుడు, భోగత్యాగముతో నికపనియుండదు. జీవుఁడు వస్తువును కోరక, సర్వభూతములయందున్న యాత్మేచ్ఛకు వ్యక్తితో విధేయుఁడగునేని యాత్మత్యాగముతోఁ బనియుండదు. అప్పుడే మనము ధర్మ (Law) బద్ధులము గాక, యాత్మస్వాతంత్ర్య మొందఁగలము.

మనము పాపమని చెప్పుదానినేగాక, పుణ్యమని యనుకొను దానిని సహితము విడచిపెట్టవలెను. మనకు ప్రయోజనకారులై, సహకారులై యొకప్పుడు మనము తప్పక చేయవలసిన విషయము లుకలవు. వాని పనికాఁగానే, యది సంప్రాప్తికాఁగానే, మనము ముందుకు పోవలసియున్నప్పు డవి యభ్యంతరములు విరుద్ధములగు చున్నవి. కోరఁదగిన జీవస్థితులు కలవు. కాని వానిని స్వాధీనపరుచు కొన్నతరువాత వానియందు వర్తించుట యపాయకరము. కారణ మే మనగా నతీతుఁడైన దేవుని విపుల రాష్ట్రములోనికి మనము నడువఁ జాలము. పూర్తిగా పరిపూర్ణమైన యీశ్వరానుభవము కాదేని యట్టి దివ్యానుభవముల సహితము పట్టుకొని విడువకుండ రాదు. సర్వమైన, యతీతమైన వస్తువుకంటె తక్కువదానియందు మనము నిలువరాదు. ఆవిధమున నిజతత్వమందు స్వాతంత్ర్యమైతి మా దేవుని కార్యకరణ ప్రభావము సర్వము తెలుసుకొందుము.

"సర్వ పరిత్యాగ మొనరించి సర్వ మనుభవించెదవు" ఏలనఁగా, సమస్తము నీకొఱకుదాచఁబడి తిరిగి యివ్వఁబడును. కానియత్యాశ్చర్యముగ మార్పుపొందింపఁబడి యివ్వఁబడును. కాని యెవ్వఁడు పవిత్రమై యనంతమై, సర్వకాలమందు నశించని విచిత్రాద్భుతమై యుండునో యట్టివానియొక్క సంపూర్ణ శ్రేష్ఠత్వ సౌందర్య తేజానందములుగా మార్చఁబడి యివ్వఁబడును.

యోగ సంకలనము.

18 అధ్యాయము.

జ్ఞానసిద్ధాన్వేషణము.

వెనుకటి యధ్యాయమున సన్యాసమును గురించి సాధారణముగాఁ జెప్పితిమి. అట్లే లోగడ యేకాగ్రతను గురించిమాట్లాడియుంటిమి. ఏమి చెప్పఁబడెనో యది కర్మ భక్తి జ్ఞానమార్గములకు పనికి వచ్చును. ఈమూఁడింటికి యేకాగ్రత సన్యాసము లావశ్యకములు. వానిని వుపయోగించు విధానము భేదించవచ్చును. కాని యేకాగ్రత సన్యాసములద్విగుణశక్తి జ్ఞానమార్గమందు మనవృద్ధి కెట్లుతోడ్పడునో, విపులముగాఁ జర్చింతము. ముఖ్యముగా నీమార్గము స్థూల స్థితిలోనికి జీవుఁడు దిగుటకు సాధనమైన యామహాసోపానపంక్తిని తిరుగ నారోహించుటే.

జ్ఞానమునకు ముఖ్యాభిప్రాయ మాత్మనగు మన నిజమైన స్వకీయస్థితిని, తిరిగి కనిపెట్టుట. ఈయభిప్రాయము మన యిప్పటి స్థితి మన స్వకీయ స్థితి కాదని ముందొప్పుకొనుమనుచున్నది. ఈబ్రహ్మాండ మనగా నేమో యనేకు లనేకవిధములఁ జెప్పిరి. వానిని

మనము నిరాకరించితిమి. శక్తిచే సృజింపఁబడిన జడాకారమగు మిథ్య యని మన మొప్పుకొనలేదు. మనోకల్పితమగు యసత్యమని కాని, శూన్యమే వెనకగల స్పర్శభావ సముదాయమనిగాని మన మొప్పు కొనలేదు. ఆత్మను సత్యముగా మన మంగీకరించితిమి. ఆత్మయొక్క సత్యమే బ్రహ్మాండమనియు, జడమగుశక్తి నిర్మాణముగాక, యాత్మశక్తియొక్క సత్యత్వమనియు నంగీకరించితిమి. అయినప్పటి కి బ్రహ్మాండము మిథ్యగాక సత్యమైనను వ్యష్టిజీవుని యొక్క మిథ్య గాక సర్వవ్యాపకమగు దివ్యమగు సత్యమైన నిచ్ఛట మనస్థితి య జ్ఞానస్థితియైయున్నది. మనస్వరూపముయొక్క నిజతత్వము కాదు. మన నిజతత్వమును సరిగా గ్రహించనలేదు. మనసును కానిదానిని మన మని తలచుచున్నాము. మనచుట్టు గూనగణాతో నిజమైన సంబంధము పెట్టుకొనలేదు. బ్రహ్మాండముగాని, మనసుగాని, నిజ ముగా నేమైయుంటివో మనకుఁ దెలియదు. వృద్ధిజెందుచున్న నే నను నహంకారమున కనుగుణ్యముగా జీవస్వభావములు తనలో తామేర్పరుచుకొన్న తాత్కాలికమగు యసత్యముచే నిర్ణయింపఁ బడిన యసంపూర్తిభావము మనకు కలదు. ఈయసత్యభ్రమ బహిరా వరణ సంబంధములందు సంఘజీవితమందును సంభవించు దుఃఖ ములకు కల్లోలమునకు, పతనమునకు బీజమగుచున్నది. మన ప్రత్యే కజీవితము మనసంఘజీవితము మనలో మనస్సంహారము మనతోటి జీవులతో వ్యవహారము, యసత్యభ్రమన్నై నేర్పడినవి. కాబట్టి వాని పద్ధతులు, చట్టములు యసత్యభ్రమలే. ఈసర్వవిషయిక ప్రమాద మందు వృద్ధియగుచున్న సత్యము తావెల్లడగుటకు సదాప్రయత్నిం చుచున్నను, వానిపద్ధతులు చట్టములు యసత్యభ్రమ కాకపోలేదు. కాబట్టి జానికి జీవితము యొక యనుభవజ్ఞానముగాక, పూర్ణమైన

యాత్మజ్ఞాన స్వభావజ్ఞాన (knowledge of soul and nature) ము లు ముఖ్యముగా నుండవలెను. దానిపై జీవితముయొక్క నిజానుభవ మేర్పడుచున్నది.

ఈప్రమాదమసత్యమగు నేకీభావమునలన సంభవించుచున్నది. భిన్నభిన్నముగా కనుపించు శరీరముల స్వభావము తన జడసంఘాత మందు నిర్మించినది. భౌతికస్వభావమందావిర్భవించిన జీవుఁడీ శరీర మునుధరించి యందునివసించి దాని స్వాధీనపర్చుకొని యుపయోగిం చుచున్నాఁడు. జీవుఁడు తన్ను మరచి యాభౌతికబంధ మొక్కదాని నే యనుభవించుచు, "యీశరీరము నేనని చెప్పుచున్నాఁడు." తాను శరీరమే యనుకొనుచున్నాఁడు. శరీరముతో సుఖదుఃఖముల ననుభవించుచున్నాఁడు. శరీరముతో పుట్టుచున్నాఁడు. శరీరముతో మాయమగుచున్నాఁడు. తనయాత్మస్థితి యట్టిదేయని తలచు చు న్నాఁడు. అట్లే స్వభావము తన సర్వవ్యాపక ప్రాణసంఘాతమందు ప్రత్యేకముగా కనుపించు ప్రాణప్రవాహముల నిర్మించినది. అవి ప్రతిశరీరమందును దానిచుట్టును సుడివలె నేర్పడుచున్నవి. ప్రాణ స్వభావమందావిర్భవించిన జీవుఁడు యాప్రవాహమును పట్టుకొని, దానిచే పట్టుబడి, సుడివడుచున్న యా చిన్నప్రాణకోణమందు త త్కాలమునకు బంధింపఁబడుచున్నాఁడు. జీవుఁడు తన్ను మరచి యా ప్రాణమే నేననుచున్నాఁడు. తాను ప్రాణమేయని తలచుచున్నాఁ డు. దానికోరికలు కాంక్షలతోఁ దాను కోరుచున్నాఁడు. దానిసుఖ ములతో నానందించును. దానిదుఃఖములకు దుఃఖపడును. దానిచల నములతోఁ దానునడచుచున్నాఁడు. ఇంకశరీరవ్యక్తియేముఖ్యముగా నున్నయడల, తనస్వకీయస్థితిని యీసుడితో నేకీభావమొందించి సుడి చేఁ జుట్టబడిన "శరీరము నశించుటచేత యీసుడి విడిపోవుచున్నను,

తాను సహితము నశించెదనని" తలచుచున్నాఁడు. కోణము నేర్ప రిచిన ప్రాణప్రవాహమును (cufrent) తెలుసుకొన్నయెడల తానా ప్రవాహమనుకొని "నేనీ ప్రాణప్రవాహమే యీశరీరమును నశపరుచుకొంటిని. దీనినివదలి యితరదేహములఁ బొందెదను. నేను యెడతెగని జననమరణముల చక్రమందుఁ దిరుగుచున్న నిత్యమగు ప్రాణమని" తలచుచున్నాఁడు.

అట్లు స్వభావము తన మానసిక సంఘాతమందు సర్వవ్యాపకమానసమందేర్పడి ప్రత్యేకముగాఁగనిపించు మనోమయకార్యస్థానములు (Dynamos) నిర్మించుచున్నది. ఇవి మానసశక్తివ్యాపారముల జననవృద్ధివినాశములకు స్థానములు. ఇవి మానసిక తంతివార్తాచట్టమునకు కార్యాలయము లనవచ్చును. వానియందు వార్తలుపుట్టు చున్నవి. వ్రాయబడుచున్నవి. పంపఁబడుచున్నవి. పట్టఁబడుచున్నవి. రద్దుచేయఁబడు చున్నవి. ఈవార్తలు, యీవ్యాపారములు, పలువిధములు, ఇంద్రియజన్యములు, హృదయజన్యములు, మానసికములు, స్వభావజన్యములు, వీటిసన్నిటిని మానసిక స్వభావమందా విర్భవించిన జీవుఁడంగీకరించి ప్రపంచముతోఁ దనవ్యవహారమునకు వినియోగించుచున్నాఁడు. వాని యాందోళనములు స్వీకరించి వాని ఫలముల ననుభవించుటకు తాను బహిర్గతుఁడయ్యెనేమో నన్నట్లు కాన్పించును. స్వభావము తాను నిర్మించిన స్థూలదేహములందు మహిమగల యీకార్యస్థానముల మూలమును నిలిపినది. తన కార్యాలయములకా దేహములస్థానముగాఁజేయుచున్నది. మానసస్థూలములను నాళసముదాయముచే కలుపుచున్నది. ఈ నాళసముదాయము ప్రాణప్రవాహములతో నిండియున్నది. దాని మూలకమున మానసమునకు స్థూలప్రపంచవ్యక్తియుఁ గోరినంతమట్టుకు ప్రాణ

ప్రపంచవ్యక్తియుఁ గలుగుచున్నది. అట్లుగా నున్న మొదట ముఖ్యముగా మనస్సునకు మానసిక ప్రపంచవ్యక్తియే కలిగియుండెడిది. స్థూలమపరోక్షముగా నూహ్యమైయుండెడిది. ప్రస్తుతము దాని లక్ష్యమంతయు దేహముపైన స్థూలప్రపంచమందున స్థిరపడియున్నది. ఇతరస్థితులవ్యక్తి దానికి యీమధ్యాత్రి మపరోక్షముగా కలదు. ఈమానసికశక్తి యంత్రముతో ననగా కార్యాలయముతో నీవుఁ డైక్యమొంది "ఈమనస్సు తానని" చెప్పుచున్నాఁడు. మనస్సు దేహమందిమిడి యుండుటచేత "జీవించియున్న శరీరమందు మనస్సు తానని యనుకొనుచున్నాఁడు. సాధారణముగా "జీవించినట్టియు యోచించునట్టి శరీరము తానను" చున్నాఁడు. శరీరమొందిన భావరాగస్పర్శములతోఁ దానేకీభావమొంది శరీరమునశించగా నీసమస్తము నసించుటచే తానుకూడ నసించునని యనుకొనుచున్నాఁడు. మానసికపురుషత్వము (mental persionality) యొక్క నిలకడగు ప్రవాహావ్యక్తి జీవునకు కలిగినప్పుడొక పర్యాయమో యనేక పర్యాయములో శరీరమొంది స్థూలజీవితమునుండి మనోమయలోకములకు వచ్చుచుఁ బోవుచుండెడి మానసికజీవుఁడు తానని యనుకొనుచున్నాఁడు. కొన్ని వేళల దేహమందును, కొన్ని వేళల మనోమయ లోకములయందును, సుఖదుఃఖముల ననుభవించెడి యీమానసిక భూతముయొక్క నిలకడ తన నిత్యమగుస్థితియని భావించుచున్నాఁడు. మనస్సు తేజోజ్ఞానమయమైన తత్వము కాబట్టి యదియెంత యసంపూర్తిగా నుండినను తనకుపైనున్న దానిని కొంతమట్టుకు గ్రహించఁగలదు. శూన్యమో లేక యనంతస్థితియో యగు తనకుపైగానున్న స్థితిలోనికి యీమానసికభూతము నసించి చేరుటకు వీలు కలదని తెలుసుకొనుచున్నది. "మానసిక జీవుఁడగునే నచ్చట

నశించెదనని" చెప్పును. అట్టి నాశనమును, జూచి దేహధారియగు మానసముయొక్క పరిస్థితవిలాసమందు తనకున్న యనుబంధ వైరాగ్యములననుసరించి కాంక్షించిన కాంక్షించును. లేక భయపడిన భయపడును.

ఇదంతయు సత్యాసత్యములకలగలపు. మనోప్రాణ స్థూలము లున్నవి. మనోమయ ప్రాణమయ, యన్నమయవ్యష్టి, స్వభావమందున్నది. కాని వీనితో జీవుండేకీభావమొందుటే యసత్యమగు నేకీభావము. మనోప్రాణస్థూలము లోకయథార్థమున మనవే యనవచ్చును. బ్రహ్మాండరూపమున తనస్థితియొక్క యాకారమును వెల్లడించుటకు జీవప్రకృతుల పరస్పర సమ్మేళనము చే, నిజాత్మ నిర్మించినవే యీ తత్త్వములు. వ్యష్టిమానసము, వ్యష్టిప్రాణము, వ్యష్టిశరీరము లీతత్త్వముల విలాసములు. ఈవిలాసచర్య నిజాత్మ తనసమిష్టిని వెల్లడించుటకు సాధనముగా జీవస్వభావ వాణిజ్యమందు స్థాపించినది. ఈసమిష్టి నిజాత్మకు సదా నైజమైయుండును. సదాయుతనియందు లీనమైయుండును. మనమీశ్వరుని సమిష్టిలో స్థాపనము గనుక వ్యష్టిమనస్సు, వ్యష్టిప్రాణము, వ్యష్టిదేహము, మనయొక్క రూపములేయగును. మన నిజతత్త్వమా యీశ్వరుండేగనుక సమిష్టిమనస్సు, సమిష్టిప్రాణము, సమిష్టిదేహము, మనయాత్మయొక్క రూపములేయగును. కాని యాత్మసమిష్టివ్యష్టి మనోప్రాణదేహములకన్న యెక్కువైనది. మనము వీనితో నేకీభావమొంది మనకు హద్దుల నియమించుకొంటిమా, మనజ్ఞాన మసత్యాచోదితమగును. మనయాత్మ స్థిత్యానుభవ నిర్ణయమేగాక మన బ్రహ్మాండ స్థిత్యానుభవవ్యష్టి నిర్ణయము వ్యష్టి వ్యాపారానుభవ నిర్ణయము సహితా మసత్యమొనరింతుము.

ఆత్మ నిత్యమగు కేవలపురుషుఁడు. స్వచ్ఛమగుస్థితి. సమస్త వస్తుసముదాయము దాని యావిర్భావములే. ఇట్టి జ్ఞానముతో మనము ప్రారంభించవలెను. ఈజ్ఞానమును మన మనుభవములోనికిఁ దెచ్చుకొని ప్రత్యేకజీవుని యంతర్బహిర్ జీవితమునకుఁ బునాదిచేసుకొనవలెను. జ్ఞానయోగమీ ముఖ్యతత్వముతోఁ బ్రారంభించి యంగీకారనిరాకరణ శిక్షావిధానముల రెంటిని నియమించినది. ఈవిధానముల నభ్యసించిన యసత్యములగు నేకీభావములఁ బారఁదోలి నిజమగు యాత్మజ్ఞానములోఁ బ్రవేశింతుము. నిరాకరణ విధాన మేదనగా- " నేను శరీరముకాదని " సదా చెప్పుటే. దీనివలన (దేహమే నేనను) " మిథ్యాభావము మొదలంటఁ దీసివేయఁబడును. ఇట్టి జ్ఞానమందేకాగ్రతనొంది జీవునకు స్థూలమునందుకల బంధము తెగిన, శరీరవ్యక్తి పోవుచున్నది. తరువాత "నేను ప్రాణముకాదనుచున్నాము''. ఇట్టి జ్ఞానమందేకాగ్రతనొంది ప్రాణవ్యాపారముల కోరికలవిడచిన ప్రాణవ్యక్తి పోవుచున్నది. చివరకు " నేను మనస్సు కాదనుచున్నాము '' ఇట్టి జ్ఞానమందేకాగ్రతనొందిన, మానసిక వ్యాపారముల త్యజించిన మనోమయవ్యక్తి పోవుచున్నది. ఈవిధమున మనకును మనతో నేకీభావమొందించిన వస్తువులకును మధ్య గొప్పవ్యవస్థ సదా నిర్మించితిమా, వాని ముసుకులు క్రమముగాఁ జారి పడిపోవును. మన యనుభవమందాత్మతోఁ బ్రారంభింతుము. దానినిగురించి యిప్పుడు " అనంతనిర్మలానందమగు నదినేనని '' చెప్పుదుము. మనభావస్థితుల దానిపై నేకాగ్రతనొందించిన మనమది యగుదుము. తుదకు వ్యష్టిస్థితిని బ్రహ్మాండమును త్యజించు సామర్థ్యము కలవారమగుదుము. రెండవదియగు నంగీకారవిధానము రాజయోగమునకుఁ జెందినది. అది బ్రహ్మముయొక్క భావమందేకాగ్రతనొంది, యితర భావముల

సన్నిటిని రానివ్వకుండుట. అప్పుడే మానసికశక్తియంత్రము మన బహిరంతర స్థితులందుఁ బనిచేయుట మానును. మనస్సు పనిచేయునప్పుడు ప్రాణస్థూలవిలాసము నిర్వికల్పసమాధియందు స్థిమితమొందును. ఇది యనిర్వచనీయమగు గాఢసమాధి. దీనియందు మనము పరిపూర్ణస్థితి నొందెదము.

ఈశిక్ష ప్రత్యేకమగు నంతరవ్యాపారము. ప్రపంచమును ధ్యానమందు నిరాకరించుటచేతను ప్రత్యక్షమందు జీవునికళ్లు మూయుటచేతను దీనివలనఁ బ్రపంచము తొలగింపఁబడుచున్నది. వ్యష్టిజీవుఁడు కళ్లుమూసుకొని దానిక్రై చూడకున్నను, బ్రహ్మాండము దేవునియందు సత్యమైయున్నది. బ్రహ్మాండమంతాత్మ యసత్యముగాక సత్యముగా నున్నది. మనము నిరాకరించిన సర్వము నామమోదించుచున్నది. అన్నిటియందాధిక్యత వహించియున్నది. అది సమిష్టియందున్న వ్యష్టిజీవుని సత్యమై యావరించుటచే గాక తానతీతమగుటచే బ్రహ్మాండమును సహితే మానసించుచున్నది. సమాధినుండి వెలుపలకు వచ్చినప్పుడెల్ల మనచుట్టు మనకుగాన్పించు మొడతెగని యీబ్రహ్మాండమందున్న యనంతాత్మను మన మేమిచేయవలెను? ఆర్షికమగు జ్ఞానయోగమార్గమీచిక్కు తీర్చినది. బ్రహ్మాండమును జూచుచున్న జీవునకు శిక్షావిధానమిచ్చినది. దేనియందు సమస్తరూపములుకలవో, యేది సమస్తరూపములందున్నదో, దేనివలన సమస్తరూపములు చేయఁబడుచున్నవో యట్టి యాకాశస్వరూపముగా నీయుత్తమ సర్వనిర్మాణ, సర్వవ్యాపకాత్మను భావించమనుచున్నది. అట్టి యాకాశమందు, బ్రహ్మాండమనో ప్రాణములు వస్తువుల శ్వాసలై చెరించి యందీరూపముల నిర్మించుచున్నవి. కాని అవి నిర్మించునది నామరూపములుమట్టుకే, సత్యములుకావు. మనకు కను

పించుకుండ యొక్క యాకారము పృథ్వియొక్క యాకారము. తిరిగి పృథ్విలోనికి జేరుచున్నది. ఈపృథ్వియో? ఇదిసహిత మొకరూప మె. బ్రహ్మాండక పాత్రిణములోనికి జేరు రూపమని. బ్రహ్మాండక పాత్రిణము శబ్దచలనశూన్యమగు యాకాశములో స్థమిత మొందవలసిన యొక చలనమే. ఇట్టిజ్ఞానమందే కాగత్రినొందు యాకారముల నూర్పుల నిరాకరించి, బ్రహ్మమగు నాయాకాశమందు నామరూపము లయొక్క భ్రమగా సర్వమును గాంతుము. అప్పుడు సర్వము యన త్యముగా దోచును. బ్రహ్మాండ మసత్యముకాగా దాని యాధిక్యత యసత్యమగును. అప్పుడు మన మానసమునస్త్యముకాగా బ్రహ్మాండ ముయొక్క నామరూపముల నారోపించిన యాత్మవృత్తికు దిగులు ను. అందుచే వ్యష్టియాత్మను యనంతాత్మలోనికి యాకర్షించుట న్యాయమని తోచును.

అప్పటికియాత్మ తనయచ్యుతమగు యాధిక్యత, యఖండ మగు దివ్యాకర్షమణము, సమిష్టివ్యష్టి వస్త్వావిర్భావమగు యనంత వైచిత్ర్యము కలిగియుండును. ఈమోసము మనముగ్రహించి వైదొ లగినను యాత్మకుగాని బ్రహ్మాండమునకుగాని యీమహాస్తోత్రము మార్పుకలుగదు. మన యంగీకార నిరాకరణములకుభిన్నించి వానిచే నబాధితమై శ్రేష్టతరమై సత్యమై యుండునదేదియో దానిసహిత మనమేల తెలిసికొనకూడదు? ఇందుసహితే ము క్తియుమగు సత్యము పనిచేయుచుండవలెను. పరిపూర్ణజ్ఞానము మన మట్టిదానినిగూర్చి యనుభవించమనుచున్నది. అట్లుగా దేని బ్రహ్మాండమునందున్న యీశ్వరుడుగాక, మనజ్ఞానమే మిథ్యాభ్రమలని రుజువగుచున్నది. కా బట్టి యటుల నప్రతిహతముగా స్థిరమైయుండెడిదానిని సహింపము లక్ష్యించి, చూచి యనుభవించవలెను. ఎవనియాజ్ఞచే బ్రహ్మాండము

నడిపింపఁబడుచున్నదో, యెవనియిచ్ఛ ప్రపంచవైచిత్ర్యకార్యముల వశముచేసుకొని యనంతములగు సృష్టిప్రళయముల నియమించుచున్నదో, యట్టి బ్రహ్మాండమునకు నియంత, స్వభావమునకు ప్రభువగు పరమోత్తమ జీవునికన్న యాత్మ వేఱుకాదని మన మెఱుగవలెను. యెవరు సమస్తమునకు జీవుఁడు, సమస్తమునకు స్వభావము కూఁడ నగుచున్నాఁడో, యేకకాలమున నెవఁడు పురుషప్రకృతులగుచున్నాఁడో, సమస్తవస్తురూపమందగా తాను వెల్లడగుటకు సమస్తాకారములగుటకు కూడ యెవనికి శక్తికలదో, యట్టియేకస్థితి యాత్మయని మనము తిరిగి లక్ష్యించిచూచి యనుభవించి తెలుసుకొనవలెను. అట్లుకాదేని ఆత్మవెలిబెట్టని దానిని మనము వెలిబెట్టుదుము. మన స్వకీయేచ్ఛానుగుణ్యముగ జ్ఞానము నెన్నుకొందుము.

ప్రాచీనయార్షికజ్ఞానమార్గము వస్త్వైక్యతను, యేకస్థితియొక్క యీ వివిధస్వరూపములపై లక్ష్యించుటను వప్పుకొనెను. కాని యది భేదము వంశక్రమము కల్పించినది. ఈ సమస్తవస్తురూపములగుచున్న యాత్మవిరాట్ (బ్రహ్మాండజీవుఁడు). ఆసమస్తసాధనముల సృజించు నాత్మహిరణ్యగర్భుఁడు (ప్రకాశించు జీవుఁడు లేక సృష్టిద్వారమున కనుపించు జీవుఁడు). తనలో నిర్మింపఁబడి యీసమస్తమును తనలో నిముడ్చుకొనియున్న యాత్మప్రాజ్ఞుఁడు వ్యక్తిగల కారణము లేక మొదట నిర్ణయించుజీవుఁడు). ఈసమస్తమునకు వెలివై యీయసత్యమును జరుగనిచ్చుచు దీనితో నెట్టిసంబంధములేని పరిపూర్ణముండును. లోనికి మనము ప్రవేశించి యీబ్రహ్మాండముతో నిక నెట్టిసంబంధముల నుంచుకొనరాదు. జ్ఞానమునగా యంత్యజ్ఞానమెగనుక యీయల్పానుభవములు మనల విడువలెను. లేదా యానిర్గుణమందే యవినశించవలెను. స్పష్టముగా నివన్నియు నను

భవముకొఱకు మనస్సుచే నిర్మింపఁబడిన భేదములు. వానితో పని కలదు. కాని చివరకు నుండు ప్రయోజనములు కావు. మనదృష్టి బ్రహ్మాండైక్యముపై నున్నది. బ్రహ్మాండాత్మ విరాట్టుకన్న వేరు కాదు. విరాట్టు హిరణ్యగర్భుఁడే. హిరణ్యగర్భుఁడు ప్రాజ్ఞునికన్న వేరుకాదు. ప్రాజ్ఞుఁడు నిర్గుణబ్రహ్మకన్న వేరుకాదు. అది సమస్త యావిర్భావములనొందిన స్వాయంభువు. ఈవ్యష్టిస్థితిరూపమున పరిణమించు ప్రభునికన్న మఱి వేరుకాదు. ఆప్రభువు మనముచూచు నట్టి యనుభవించునట్టి యీసమస్తమొకఁడయ్యేనో యాయద్వితీయ బ్రహ్మమే. ఆత్మతోను దానియావిర్భావనుగు సర్వముతో నైక్యా నుభవము కలుగుటకు మన మట్టి యాత్మప్రభువు బ్రహ్మమును తెలుసుకొనవలెను. అట్టి యైక్యమందు, మనముండవలెను. జ్ఞానము వలన నైక్యమురావలెనని కోరుచున్నాము. భేదములకల్పించు జ్ఞాన మసంపూర్ణజ్ఞానమనఁబడును. అట్టి జ్ఞానము కొన్నివిషయము లకు పనికివచ్చును కాని యైక్యమును దెచ్చుజ్ఞానమే సరియైన జ్ఞాన మనిపించుకొనును.

కాబట్టి మనపూర్ణయోగ మీవివిధరీతుల నేకాగ్రతలఁ బరి గ్రహించును. కాని వాని పరస్పరవిరోధమును బాపునట్టి నమ్మిక సమొనరించి కలిపి, సమరసత్వము దెచ్చును. ప్రత్యేక మతీతుఁడై యుండువానివలె నిశ్శబ్దాత్మ యనిర్వాచనీయ నిర్గుణత్వముకొఱకు ప్రభువును సమస్తమును నిరాకరించువిధి మాత్రమే తెలుసుకొనక, ప్రత్యేకముగా యాస్తికునివలె యీశ్వరుని కొఱకును, ప్రత్యేకము గా యద్వైతునివలె సమస్తమందును నివసించక, పరిపూర్ణజ్ఞాన సం పాదకుఁడు, తన భావాభ్యాసానుభవములం దొకనుతేచట్టమునకు వేదాంతసూత్రమునకు లోఁబడఁడు. స్థితియొక్క నిజతత్వమును

పూర్తిగాఁ దెలిసికొన ప్రయత్నించును. ప్రాచీనశిక్షల యతఁడు నిరాకరించఁడు. వానియందు సత్యము కలదు. కాని తనప్రయోజనమున కనుగుణ్యముగా వానికి నూతనభావము కలిగించును.

మన యుత్తమాత్మను పరులయందున్న యాత్మకన్న నెక్కువైనదానిగా సృష్టికి యీశ్వరునిగా సమస్తముగాఁ దెలుసుకొనుట జ్ఞానమునకు ముఖ్యాభిప్రాయమని మన మెఱుఁగవలెను. తన స్వకీయమగు మహోన్నత తత్త్వము నొందుట, తనకల్లోలముల యనైక్యభావముల సరిచేయుట, క్రమముగ స్వచ్ఛత యేకాగ్రత నొందుట, మూలకారణమందు బ్రవేశించుట, మానవునకుఁగల యుద్దేశములు. కాని యట్లుమన మేల యొనర్చుచుంటిమనఁగా మూలమునందుఁ బ్రవేశించి కనుపించకుండుటకు కాదు. మన సమస్తస్థితి యీయంతరరాజ్యభాగము లన్నియు వాని నిజమూలమును తెలుసుకొని మన మహోన్నతాత్మయందు నివసించుటకు, మనమహోన్నత యాత్మకొఱకు నివసించుటకు. మానసముగుండా దిగునప్పుడు యనైక్యభావములేక శుద్ధికాబడిన మనకు మహోన్నతాత్మద్వారమున వచ్చు సూత్రములను తప్పకుండ వేరుచట్టమునకు విధేయులము కాకుండుటకు. ఇది మనము సరిగఁజేసితిమా యీయుత్తమాత్మను కనిపెట్టుటలో సమస్తమందేకాత్మను మనస్వభావముయొక్కయు సమస్తస్వభావముయొక్కయు నేకప్రభువును, బ్రహ్మాండమునకు సమస్తమేదో యట్టి మనస్సమస్తమును కని తెలుసుకొందుము. కారణ మేమనఁగా మనలో దేనిని చూచుచున్నామో దానినే సర్వమునందు చూడవలెను. ఇదే యతని యైక్యతయొక్క తత్వము. మనస్వకీయమగు నిజతత్వమును కనిపెట్టి క్రమముగా నుపయోగించుటవలన మనవ్యష్టికిని బ్రహ్మాండమునకుగల యడ్డు తొలగిపోవును. మనలోఁ దెలుసుకొనఁబడిన నిజ

తత్త్వము సమిష్టితత్త్వమును మనకుఁ బ్రబోధించక మానదు. అదే మనయాత్మ. వేదాంతమందుఁ జెప్పబడిన "సోహం" నేనే యతఁడన్నది. మనలో గ్రహించితిమా మనచుట్టు యావరణమును పరికించుటలో జ్ఞానమేయగు "తత్త్వమసి" యట నేనేయనుభావము కలుగును. ఈఘనమైన యైక్యమును నిరాఘాటముగా నొందుట కెట్టి శిక్ష నొందవలెనో చూచుకొనవలెను.

యోగసంకలనము.

19 అధ్యాయము.

దేహబంధవిమోచనము.

మనకుఁ గనుపించునది సత్యముకాదని యాత్మయనఁగా దేహము ప్రాణము మనస్సు కాదని యివిదానిరూపములని మనము స్థిరపరచిన తరువాత జ్ఞానమార్గమందు మన మొదటి సోపానమేమనఁగా నాత్మకు మనస్సునకుఁ గల నిజసంబంధము కలుగుటకు యా మనస్సునకును దేహప్రాణములకును నిజసంబంధము కుదుర్చుటే. మన కిదివరకు పరిచితముగల యొకప్రక్రియవలన దీనినిసులభముగాఁ జేయవచ్చును. కర్మయోగమున నాప్రక్రియ మిక్కిలి యుపయోగించినది. అది ప్రకృతిపురుషులకు నంతరాయమెక్కువ జేయుటే. తెలుసుకొనునట్టియు విధించునట్టియు పురుషుఁడు తనకార్యనిర్వాహకజ్ఞానశక్తి కార్యములయందు తగుల్కొని యున్నాఁడు. తనస్థూలాకారమగు దేహమును తానని భ్రమపడుచున్నాఁడు. తెలుసుకొనునట్టియు, విధించునట్టియు, జీవుఁడు తానే యనుమాట మరచిపోవుచున్నాఁడు. జీవమానసములు దేహధర్మములకు లోఁబడవలెనని తల

చుచున్నాఁడు. స్థూలరూపముకన్నఁ దా వేరనుమాట మరచును. జడముకన్న మనస్సుగొప్ప దనుమాట మరచును. మనోస్థితినిపై కర్తగలశక్తియగు తాను మనస్సు కన్న యెక్కువ యన్నమాట మరచును. తాను యధికారియనియు నతీతుఁడనియుఁ దనకార్యములలోఁ దాను చిక్కుకొనరాదనియు, నతీతుఁడు తనలో సణురూపముగా నుండు రూపమందు బంధింపఁబడినాఁడని తలచఁడు. ఇట్టిస్మృతివిహీనత పోవలెనన్నఁ బురుషుఁడు తన నిజస్వభావమును జ్ఞాపక ముంచుకొనవలెను. శరీరము తా నొనర్చిన కార్యము నని ప్రకృతికార్యమే నని జ్ఞాపకముంచుకొనవలెను.

“ఇది ప్రకృతి నిర్మాణమనియు నిది నీవుగాని, నేనుగాని కాదనియు వైదొలగమనియు” మనస్సునకు మనము చెప్పవలెను. మనము ప్రయత్నించినయెడల మనస్సునకిట్టి లక్షణశక్తి కలదనియు, భావమందేగాక స్థూలప్రాణవ్యాపారమందు సహితము దేహమునకన్న వెలియైయుండగలదనియు మనము గ్రహింతుము. ఈమానసిక విలక్షణత్వము స్థూలవిషయములం దశ్రద్ధవహించుటచే వృద్ధిచేయవలెను. దాని జాగ్రన్నిద్రలు దానిక్రియాస్థిమితములు దాని యారోగ్య నారోగ్యములు దాని యుత్సాహ నిరుత్సాహములు దాని సౌఖ్యాసౌఖ్యములది తనుపదార్థములనుసరించి ముఖ్యముగా మనము జాగ్రత్తపుచ్చుకొనరాదు. దీనియర్థము దేహమును మంచి స్థితిలో నుంచరాదనికాదు మనము క్రూరవైరాగ్యమునఁబడరాదు. ఈస్థూలమును పూర్తిగా నశ్రద్ధచేయరాదు. కాని యాకలి దప్పికలు యసౌఖ్య మనారోగ్యములు మనస్సునకుఁ దట్టరాదు. అన్నమయ ప్రాణమయ పురుషునకు ముఖ్యమగు దేహవిషయముల పరిగణింపరాదు. యొకవేళ లెక్కలోనికి తెచ్చినను వీనిని సాధనరూప

మన రెండవపక్షమునందుఁ జేరినవానిగా నెంచవలసినదే. ఈసాధనసంపత్తిని యావశ్యకతక్రిందికి రానివ్వకూడదు. భుజించుపదార్థముల నియమించుట కొన్నిసమయములయం దుపయోగపడినను మనము తినుపదార్థానుసారముగా మనో నిర్మలతయుండుననుకొనరాదు. మనోప్రాణములకు నాహారము కావలెననుమాట విడచి యట్టిభావము స్వభావసిద్ధమగు చిరకాలాచరణవలనఁ గలిగినదని తెలుసుకొనవలెను. నిజముగా నభ్యాసక్రమమున నాహారమును మనోప్రాణశక్తులకు హానిలేకుండ తగ్గించవచ్చును. జాగ్రత్తతో వృద్ధిచేసి వానికి విశేషశక్తిని తేవచ్చును. స్థూలయాహారములకన్న మానసప్రాణవాహినులతో వానికి నెక్కువ సంబంధముగలుగుటచే నిట్టి విశేషశక్తులు కలుగును. ఈయాత్మశిక్ష యాత్మ పరిపూర్ణయోగమందు ముఖ్యముగా నిజ్ఞాన యోగమందు కాదు. ప్రస్తుతకార్య మేమనగా మనస్సును స్థూలవిషయములయం దనుబంధము వానిపై యాధారపడియుండుట విడువవలెను. ఇట్టి శిక్షనుబొందిన మనస్సు క్రమముగా స్థూలముతోఁ బురుషునకు గల సంబంధమును దెలుసుకొనుచున్నది. మొదట మానసిక పురుషుఁడు దేహసంరక్షకుఁ డని స్థూలముతఁడు కాదని తెలుసుకొనుచున్నది. ఎందుకనగ మానసపురుషుఁడనగా స్థూలస్థితి కాదు. పురుషుఁడు స్థూలమును మనస్సువలన ప్రాణద్వారమున పోషించుచున్నాఁడు. ఇట్టి స్థితివృద్ధి కానుకాను స్థూలము మనకన్న వేరనియు, మన దుస్తులవలె మనచేతియందున్న వస్తువువలె విడతీయవచ్చునను భావము కలుగుచున్నది. ఇంతేగాక స్థూలము లేనేలేదనియు, మానసముయొక్కయుఁ బ్రాణశక్తియొక్కయు నొకవిధమైన రూపభేదమనియు సహితము తెలుసుకొందుము. ఇట్టి యనుభవములు, స్థూలవిషయమై మనస్సునకు సరియైనభావము

కలుగుచున్నదనుటకు, మానసికభ్రమకు మారుగా నిజతత్వజ్ఞానము జనించుచున్నదనుటకు సూచనలు.

మఱియు దేహవ్యాపారానుభవముల గురించి, పురుషుఁడు లోనగూర్చుండి మొదట నిట్టివ్యాపారములకు ద్రష్టగాను సాక్షిగా నుతరువాత యాయనుభవముల జ్ఞాతగాను మనస్సునకుఁ దోఁచును. ఈ వ్యాపారానుభవములు తనవికావని భావస్ఫూర్తులందు గ్రహించును. అవి తనవికావనియు, స్వభావముయొక్క కృత్యములనియు స్వభావ సిద్ధమగు గుణములయొక్క పరస్పర కార్యమువలన కలుగుననియుఁ దెలుసుకొనును. ఇట్టి విలక్షణత్వ మెంతవరకు వృద్ధిజేయఁబడుననగా మనో దేహములకు విభాగ మేర్పడి యాకలిదప్పుల సుఖదుఃఖముల మనస్సుతనవి కావని స్థూలమందున్న మగిరొకరి యనుభవములోని వని గ్రహించువరకు వృద్ధికాఁబడును. ఇట్టి విభాగమే నిగ్రహమం దు గొప్ప సోపానము. కారణ మేమనగా మొదటవీనిని మనస్సు వానికి లొంగక కనిపెట్టును. చివరకు వానిచే నిర్బాధితమగును. తుదకు పూర్తమైన విభాగమేర్పడును. ఇదే దేహబంధవిముక్తియం దు మొదటి స్వేచ్ఛత. సరియైన జ్ఞానముతోఁ గ్రమముగా నభ్యసిం చిన స్వేచ్ఛత తుదకు తప్పక రాఁగలదు.

అంతటమనస్సునందు పురుషునిస్వభావమునకుప్రభువనియు పురుషుని యనుజ్ఞ దానికార్యముల కత్యావశ్యక మని తెలుసుకొను చున్నాఁడు. అతఁ డనుజ్ఞనిచ్చుట కెంత స్వతంత్రుఁడో యన్ని వాను కటి యలవాట్లనుంచి వైదొలగుటకు సంతస్వతంత్రుఁ డనియుఁ జిట్టచివరకు పురుషునిచే నిర్దేశింపఁబడిన మార్గమం దానుకటి యలవాటు మార్పుజెందు ననియుఁ దెలియఁ బడుచున్నది. ఇది వెం టనే కలుగునదికాదు. ప్రాత మనుషుని స్థిరముగా న. [illegible]

వెనుకటి కర్మయొక్క ఫలరూపమై యట్టికర్మ నశించువరకు స్థిరముగా నుండఁ బ్రయత్నించును. ఆయలవాటునకుఁగల బలిమినిబట్టియు, నట్టి యలవాటుకు వెనుక మనస్సు యారోపించిన యావశ్యకతాభావమునుబట్టియు నిలుచును. మనోప్రాణదేహవిషయములలో స్వభావ మేర్పరచిన ముఖ్యమగు యలవాటే యిది కాకుండిన ప్రాతయనుమతి మనస్సుచేఁ దిరిగి స్వీకరింపఁబడకుండిన యాయలవాటు స్వేచ్ఛగా ననుభవింపనియెడల నెదకు మార్పురాకపోవును. త్రుటిపాసల సహితము తగ్గించవచ్చును. ఆపవచ్చును. తీసివేయవచ్చును. అట్లే రోగమును సహితము తగ్గించవచ్చును. తీసివేయవచ్చును. ఈ లోపున ప్రాణశక్తిని వ్యక్తితో వృద్ధిచేసిగాని లేక కేవల మనోనిలకడవల్లగాని శరీరవికారములను సరిచేయుటకు మనస్సునకు శక్తికలిగింపవచ్చును. అదేవిధమున స్థూలసంబంధమైన కార్యములయందు శ్రమ, నిరుత్సాహము యసమర్థతను కలిగించు నలవాటును సరిచేసి శక్తి, స్వేచ్ఛతో, చురుకుతనము ద్విగుణముగా వృద్ధి పొందింపవచ్చును.

ఈవిధానము యాత్మ పరిపూర్ణత్వమును యోగమునకు సంబంధించినది. ఇచ్చట దానిని గురించి క్లుప్తముగా వివరించుట మంచిది. ఆత్మ పరిపూర్ణత్వమును గురించి ముందు మనము చెప్పఁబోవు దానికి పునాది యిప్పు డేర్పరచెదము. అది పరిపూర్ణయోగ మందొక భాగము. ప్రస్తుత భౌతికశాస్త్రములు మనకు కలిగించుచున్న మిథ్యాభిప్రాయముల దిద్దుటకుకూడ పనికివచ్చును. ఇప్పటి భౌతికశాస్త్రములను బట్టి సాధారణమైన మానసిక స్థూలస్థితులు మనోదేహములకుగల సంబంధములు, క్రమవృద్ధిచే నేర్పడినవగుట సరియైనవనియు, స్వభావసిద్ధములనియు, మంచివనియు, తద్విరుద్ధము

లగు సర్వము దప్పులని, భ్రమలని, వికారములని, యున్మాదములని చెప్పఁబడుచున్నవి. మనుష్యుఁడు స్వభావమును వశపఱచుకొనుటలో స్థూలావరణముపై విజయమొందుటలో యీభౌతికశాస్త్ర సూత్రము నిరాకరించుట తేటతెల్లమే. స్వేచ్ఛతను స్వచ్ఛతను వృద్ధిజేయునట్టియు నానందశాంతముల కలిగించునట్టియుఁ దనపై స్థూలముపై మనోశక్తిని వృద్ధిచేయునట్టియు, నిది యదియననేల, మానవ స్వభావమును బూర్తిగా వశపఱచుకొనునట్టియు మనోస్థూలసంబంధములయందు మానసస్థూలములమార్పు భ్రమ యెట్లగును? ఉన్మాదమెట్లగును? మోసమెట్లగును? దానిఫలములు ప్రత్యక్షదృష్టములగుచుండ యున్మాదమెట్లగును? అది ప్రత్యేకవ్యష్టివృద్ధియందు స్వభావముయొక్క మనఃపూర్వకమైన ముందంజ. ఇట్టి ముందంజ యే విషయములందైనను స్వభావము వేయఁగలదు. కాని ప్రస్తుతము మానవస్వేచ్ఛను స్వభావ ముపయోగించుకొన్నది. అందునకుఁ గారణము లేకపోలేదు. స్వభావమునకు ముఖ్యోద్దేశ్యము పురుషునకు తనపై వ్యక్తిగలప్రభుత్వము కలిగించుటే.

జ్ఞానమార్గపరిశ్రమయందు మనోదేహముల పరిపూర్ణత్వమున కాధిక్యతలేదు. దీనికిముఖ్యము స్వభావమునుండి యాత్మకు మిక్కిలి శీఘ్రమగు, పూర్ణమగు, ప్రయోజనకారియగు మార్గముచే నారోహించుట. మనమిప్పుడు చెప్పుచున్నమార్గము శీఘ్రమైనదికాకున్నను మిక్కిలి పరిపూర్ణమైనది. ఇచ్చట భౌతికక్రియానిష్క్రియలను విచారించవలసియున్నది. యోగి కర్మను సాధ్యమగునంతవరకు త్యజించవలసినదని సాధారణముగా జనులు చెప్పుచున్నారు. ముఖ్యముగా విశేషకర్మకూడదనియది శక్తులను వెలిపుచ్చి ఖర్చుపెట్టునని వక్కాణించుచున్నారు. కొంతవరకిది నిజమే. మా[illegible]

డు దృష్టసాక్షిపదవి నవలంబించినప్పుడు నిశ్చలము, నిర్గుణత్వము,
భౌతికశాంతి, స్థూలదేహనిష్క్రియత్వము, సంభవించును. ఇది
తామసగుణమగు యసమర్థతయయిష్టము కానంతమట్టుకు మంచిదే.
ఏపనిచేయకుండుట యనుశక్తి సోమరితనము, యసమర్థత, కర్మని
రోధము, నిష్క్రియాసక్తతలకు భిన్నమైనది. అదియొక మహాశక్తి,
బ్రహ్మత్వము, నిగ్రహము. కర్మచేయకఁ పూర్ణముగా విశ్రాంతినొం
దుటయను సామర్థ్యమే జ్ఞానయోగమునకు, ధ్యానము లేకుండ పూర్ణ
మనోస్థిమితమొందు శక్తినలెనే యత్యావశ్యకము. ఇట్టి సోపానముల
నెక్కుటకెవనికి యిష్టముండదో వాఁడు తను జ్ఞానమార్గమును కన్గొం
నుకాఁడు. ఎవరట్టిస్థితుల నొందఁజాలరో వారు జ్ఞానమొందుట కన
ర్హులు.

కాని యట్టిశక్తియున్నఁ జాలును. సమస్తకర్మను త్యజించనక్క
రలేదు. స్థూలమానసకర్మయందయిష్టత కొరతగినదికాదు. పరిపూ
ర్ణజ్ఞానమును వెతుకువాఁడు క్రియాసక్తతకు నిష్క్రియాసక్తతకు స
హితము వెలిగానుండవలెను. మానసప్రాణదేహాత్మమున్నును ముఖ్య
ముగా జయించవలెను. అట్టియలవాటు మనస్వభావమందు పెరుగు
చుండ నాపురుషుని యిచ్ఛాశక్తిని ప్రయోగించి పారఁదనుమనవలెను.
ప్రాణశరీరములు సాధనరూపములై మనస్సునందు కల్మమబలగ్నము
లందు లేక సాధారణకర్మయందు స్వాభావసిద్ధముగనుండు హీనము
గు నఃదేహికముగల శక్తితోఁ బనిచేయక, పురుషుని యిచ్ఛానుసారము
గాఁ బనిచేయుస్థితి చివరకా ప్రాణశరీరములకు రాఁగలదు. స్వభావశక్తు
లు పనిచేయునట్లు, శరీరము స్వాతంత్ర్యము నొందనప్పుడు, శరీరస్థ
మగు ప్రాణమునకు స్వతసిద్ధముగుశ్రమ కష్టములేక పనిచేయఁగల
వు. మనకీపరిపూర్ణస్థితి వచ్చినప్పుడు కర్మమైనను నిష్కర్మమైన

నొకచే. అప్పుడు కర్మనిష్కర్మలు రెండు జీవుని స్వాతంత్ర్యమును జెరుపఁజాలవు. ఆత్మానక్తతను, యోగస్థిమితమును, దొలగింపఁజాలవు. ఇట్టి పరిపూర్ణస్థితి యోగమందు ముందు రాఁగలదు. అంతవరకు గీతయందుఁజెప్పఁబడిన సమత్వమవలంబించవలెను. కాబట్టి విశేషమైన మానసిక భౌతికకార్యము కూడదు. అది విశేషశక్తిని వ్యయపరిచి విజ్ఞానమునకు భంగకారియగును. స్వల్పమైన మానసికభౌతిక కార్యముకూడ పనికిరాదు. అది స్వల్పమగుటచే నిష్క్రియత్వమందలవాటు వృద్ధిచేయును. దాటనలవికాని యసమర్థతసహితము కొన్నివేళల దానివలనఁగలుగును. అయినప్పటికి పూర్ణమైనస్థిమితము, ఏకాంతము, క్రియారహితత్వము, ముఖ్యముగా నుండవలసిన సమయములు కలవు. సాధ్యమగునంతవరకు వీనిని సాధించవలెను. ధ్యానమున కత్యావశ్యకమైన జీవాత్మ సంధానమునకిది ముఖ్యము.

శరీరముతో నీవిధమున మనము పనిచేయునప్పుడు ప్రాణశక్తితోఁసహితము మనకు పనికలిగియుండును. శరీరమందు పనిచేయునట్టి ప్రాణశక్తిని స్థూలప్రాణమని మానసికవిషయముల నిలుపఁజాలిన ప్రాణశక్తిని మానసికప్రాణమనియు మనము విభజింపక వీలుకాదు. మనము ద్వివిధమైన జీవయాత్రనడుపుచున్నాము. ఒకేవిధమైన ప్రాణశక్తి వీనిలో నొకదానితోఁ గలసినప్పుడు వేఱుగాఁ బనిచేయుచున్నది. శరీరమందు క్షుత్పిపాసలు, శ్రమ, ఆరోగ్యము, రోగము, మొదలగునవి పుట్టించును. మనుజుని స్థూలదేహము రాయివలె ముద్దవంటిది కాదు. అందు రెండుకోశములు కలిసియున్నవి. అన్నమయ ప్రాణమయకోశములు పరస్పరకార్యముచే జీవయాత్ర జరగుచున్నది. కాని ప్రాణశక్తి స్థూలదేహము రెండును వేరు వేరు వస్తువులు. శరీరమునుండి మనస్సును విడదీసినపుడు ప్రాణమునుగూడ

వ్యక్తి యెక్కువగుచున్నది. ఈస్థూలసాధనమందు దానిపని వ్యక్త మగుచున్నది. దేహమును, కనిపెట్టి దాని కార్యములు, వశపరుచుకొనుచున్నది. అభ్యాసమందు మనము దేహమునంటి పెనఁగొనిన స్థూలప్రాణశక్తినుండి మనము వైదొలగెదము. ఈ రెంటికి సంబంధించి కనిపెట్టుటచే ప్రాణశక్తి మనకు స్థూలమునకంటె సామీప్యముకలదని గ్రహింతుము. శరీరముపై పూర్తియైన విజయము స్థూలప్రాణశక్తిని జయించుటచే గలుగుచున్నది.

దేహబంధకర్మల విడుచుటతో స్థూలప్రాణబంధము సహితము విడువఁబడుచున్నది. మన దేహము మనదికానదియు దుస్తులవంటిదనియు నుపకరణమువంటిదనియు మనకుఁ దోచినప్పుడు మరణమునందుఁగలభయము తొలగిపోవుచున్నది. దానిని పూర్తిగా గ్రహించవలసినదే. మృత్యువునందుగలభయము, దేహత్యాగమునకుగల యయిష్టత, మొదటి మన వశిత్వచిహ్నములు. అవన్నియు పూర్తిగా మాపుకొనవలసినదే.

యోగసంకలనము.

20 అధ్యాయము.

హృదయమానస బంధవిమోచనము.

పైకెక్కుచున్న జీవుఁడు దేహమందున్న ప్రాణమునకు వెలియగుటేగాక మనస్సునందు ప్రాణశక్తి కర్మకుసహితము వెలికావలెను. జీవుఁడు పురుషుని ప్రతినిధియై "నేను ప్రాణముకాదు. ప్రాణపురుషుని యాత్మకాదు" యదిప్రకృతికార్యము మాత్రమే. యని మనస్సునకుఁదోపింపఁజేయవలెను. ప్రాణమునకుమూఁడులక్షణములు కలవు. (1) కర్మ, చలనము (2) మనుజునకు వెలిగానున్నదానిఁ బొంది, స్వీకరించి, బోధపరుచుకొనుట (3) తనకు తటస్థించినదాని విషయమై సంతుష్టి, యసంతుష్టి. ఈసంతుష్టియసంతుష్టులు సర్వమందు గనుపించు నాకర్షణనిరాకరణముల రూపాంతరములే. ప్రాణము స్వభావమంగంతటనుండుటచే నీమూఁడువిషయములు స్వభావమందంతటఁ గలవు. కాని మానసికులమగు మనయందు వానినిజూచి యంగీకరించు మనస్సునకనుగుణ్యముగా వానికి మానసికవిలువలివ్వఁబడినవి. అవి (1) క్రియ, (2) యిష్టాయిష్టములకోరిక, (3) సుఖదుఃఖముల

ను రూపముల ధరించుచున్నవి. మనలోఁ బ్రాణము ప్రత్యేకింపఁ
చినను కలదు. మన శరీరకర్మాధారమగుటేగాక మన ఇంద్రియమాన-
సము, రాగమానసము, భావమానసకర్మలకుఁ గూడ నాధారమై యు-
న్నది. వీనిలోనికి తనధర్మమును ప్రవేశపెట్టి కర్మలనొసఁగి, స్వేచ్ఛ
కలిగించి, సరియైనవాని కార్యమును వికారము నొందించుచున్నది. మాన-
సస్థితికిఁగల ప్రమాణమగు కర్మలను ప్రాణశక్తిస్వాతంత్ర్యము సామా-
న్యమును కలిగించును. ఈకర్మలయందు నిజస్వరూపమునకే ప్రా-
లుచున్నది. అది కోరికయనుధర్మము, సర్వవ్యాపకమైనది. నిత్యము-
డు సర్వమందుండి సర్వమును స్వాధీనమునందుంచుకొని పరిపూర్ణము-
రొక్క సంతృప్తికొఱకును పనిచేయు ననుభవించుటకు, ఈ ...
ప్రాణికోరికను పూర్తిగాఁ దృప్తిచేయుటకు పనిచేసి యనుభవించు
చున్నది. కాబట్టి మానసికప్రాణశక్తి (Psychic life energy)
యొకవిధమైన కామమానసముగా (Desire mind) మానవునం-
దుఁ దోచుచున్నది. మన నిజస్వరూపము ప్రాణమనస్సు చేసిన పా-
లించవలెను. మనకార్యములకు మూలము కోరిక. అది మన సు-
లకుఁ గారణము. మనస్థితి ప్రమాణము. మన ఇంద్రియమానసము
(Sense mind) రాగమానసము (Emotional mind) భావమా-
నసము (Thought mind) ప్రాణశక్తియొక్క సంబంధములేక, ...గు
మతులులేక స్వాతంత్ర్యముగాఁ బనిచేయఁగలిగినచో వాని స్వభావ-
యధికారమును బాపక సరియైనపని కార్యములకులోనగుట సత్య-
కొనఁగలిగెనా సమస్తమానుషవిషయములు సమగ్రభావముతో సం-
సిద్ధినొందఁగలవు. ప్రాణశక్తియొక్క నిజమైనపని యేమనఁగా మన
లోని దేవత్వ మేదినిర్దేశించునో దానిని చేయుటే. అంతర్యామియగు
నాయీశ్వరునిచే నివ్వఁబడినదానిని పొంది యనుభవించుటే. దానిపని

యెంతమాత్రము కోరుటకాదు. స్పర్శమానసము (sense mind) నకు సరియైనపని యేదియనగా నిష్క్రియత్వమునొందిపరికాశతతో ప్రాణముయొక్క ప్రేరేపణలకు సిద్ధపడియుండుటే. అట్టి ప్రేరేపణలవలన కలిగినశక్తులను రసమును నానందము నుత్తమకార్యమునకు వ్యాపింపఁజేయుటే. కాని శరీరమందది ప్రాణశక్తియొక్క యాకర్షణలకు నసహ్యములకు నంగీకారములకు, నిరాకరణములకు సంతుష్టులకు, నసంతుష్టులకు, సమర్థతలకు, నసమర్థతలకు, సంబంధము పెట్టుకొని యది మొదటహద్దులలోఁబడుచున్నది. తరువాత నిట్టి హద్దులవలన స్థూలమందున్న ప్రాణముయొక్క వికారములతోఁ గలియుటకు బలాత్కరింపఁబడుచున్నది. అంతట స్థిత్యానందమునకు మారుగా సుఖదుఃఖములకు సాధనమగుచున్నది.

అదేవిధమున రాగమానస మీకల్లోలమున బలవంతముగా చిక్కుకొని రాగప్రేరితమై సుఖదుఃఖములు, స్నేహావిరోధములు, భయాహంకారములు, పోట్లాటలు, పిసుకులిష్టాయిష్టములు, నిర్లక్ష్యములు, సంతృప్తియసంతృప్తు లాశానిరాశలు, కృతజ్ఞతలు, మొదలగు రాగాదులలోఁబడి ప్రపంచజీవితనాటకములోఁ బడును. ఈకల్లోలమునే మనము జీవుఁడందుము. కాని నిజమైనజీవుఁడు మనకుస్వల్పముగాఁ గానుపించుచున్నది. కొంతమందికిమట్టుకే యది వృద్ధిపొందినది. అది పరిశుద్ధప్రేమకు సంతోషమునకు దైవ జంతుజాలముల సంయోగదాయకమగు ప్రకాశతకు సాధనము. ఈనిజమైనజీవుఁడు జీవుఁడని మనముభ్రమపడు ప్రాణముయొక్క (కామరూపముయొక్క) వినోదముతోఁ గప్పఁబడుచున్నాఁడు. రాగమానసము మనలోని నిజజీవుని ప్రతిఫలింపఁజాలక మనహృదయములోని దైవమునకు మారుగా కామమానసమును ప్రతిఫలించుచున్నది.

అదేరీతిని యోచనామానసమునకు నిజమైన వ్యాపారమేమనగా, రాగరహితమైన యానందజ్ఞానములతో విచారించి తెలుసుకొని కనిపెట్టి దానికిఁ దోచుచున్నట్టియు ముందు తోచునట్టియు, సర్వముతో వినోదించుచున్న వార్తలకు ప్రకాశతలకు సిద్ధమైయుండుట. మన మనోవృత్తికిపైనఁ దేజరిల్లు దివ్యపీఠమునుండి క్రిందకురహస్యముగా మనలోనికి దిగుచున్నట్టియు, నావేశముఖమునగు మానసద్వారమునగాని వీక్షించు హృదయద్వారమునగాని మనలోనికి దిగునట్లు కనుపించుచున్న వార్తలకు ప్రకాశతలకు సిద్ధమైయుండుట. యోచనామానసమీకార్యమును క్రమముగాఁ జేయఁజాలదు. ఇంద్రియములందున్న ప్రాణశక్తితోనిది బంధింపఁబడియున్నది. రాగానులక్ష్యోలనుతోఁ జేరియున్నది. తనస్వంతయిచ్ఛ మనుష్య మనోనిర్ణయములను హద్దులోఁబడి కామమానసముయొక్క ప్రేరేపణలకు లోనగుచున్నది. ఉపనిషత్తులోఁ జెప్పినరీతిగా మనమానసవ్యక్తి ప్రాణవాహినులచే వ్యాపింపఁబడియున్నది. ఈప్రాణశక్తియే ప్రకటించును. హద్దులుపెట్టును. గ్రహించును. మరచును. కోరును. సుఖించును. దీనిని శుద్ధిచేయుటచేత మననిజమగు నిత్యస్వరూపమును తెలుసుకొనగలము.

ఈచిక్కునకుమూలము నేను వ్యక్తియే. నేను జ్ఞానవ్యక్తికి స్థానము మనస్సే. నిజమునకు వ్యక్తిగలమానసము లోగడవ్యక్తిశూన్యమగు మానసమందేర్పడిన నేనను నహంకారమును ప్రతిఫలింపఁజేయుచున్నది. నేనను నీయహంకారము పాషాణలతాగుల్మములయందిదివరకున్న మూగజీవమే. ఇప్పుడువాక్కుకలిగి మేలుకువఁజెందుచున్నది. కాని వ్యక్తిమానసముచే మొదట సృజింపఁబడినది కాదు. ఈయూర్ధ్వప్రయాణమందు ప్రాణశక్తి నేనను యహంకార

మునకు బంధనుగుచున్నది. మేధోహృదయములు తమదుఃఖములకు కారణము కనిపెట్టి దానిఁ దొలగించుటకు కోరుచుండినను ఇూకామమానసమిూబంధమును నడలించుట కంగీకరించుటలేదు. ఏలననగా వానియందున్న ప్రాణమనబడు జంతువు తిరుగుబాటుచేసి వాని నిజజ్ఞానమును మరుగు పరుచుచున్నది.

కాబట్టి మానసికపురుషుఁడే (mental pursuba) కామమానసముతో (desire mind) సంబద్ధైకీభావముల విడువవలెను. పోరుసట్టియు, దుఃఖించునట్టియు, సంతోసించునట్టియుఁ బ్రేమించునట్టియు ద్వేషించునట్టియు, నాశించునట్టియు, నిరాశచెందునట్టియు, గోపగించునట్టియు, భయపడునట్టియుఁ బ్రాణరాగవృత్తులుగల వస్తువ నేను గాదని యతఁడు చెప్పవలెను. స్పర్శరాగమానస మందివియున్నియు ప్రకృతికార్యములనియు దాని యలవాట్లనియుఁ జెప్పవలెను. అంతట మనస్సు రాగములనుండి వైతొలగి శరీరాకారానుభవములందు వలెనే వ్రిష్టసాక్షి యగుచున్నది. ఇచ్చట సహితమంతర విలక్షణత్వము మరలనేర్పడుచున్నది. రాగమానస మింకనుండును. దానియందు రాగద్వేషాదులు స్వభావముయొక్క యలవాట్ల వృత్తులననుసరించి జరుగుచుండును. సాక్షియై మానసముకూడ యుండును. అది వానికి సాక్షియై కనిపెట్టి గ్రహించును కాని వానికంటదు. మానసికరంగస్థలమున తెరకంటె సన్యమగు పాత్రలచేఁ బ్రదర్శింపఁబడు నాటకమువలె యది వానిని వీక్షించును. మొదట కొంతశ్రద్ధవహించి వానితో నేకీభావ మొందుట కనిపెట్టును. తరువాత పరిపూర్ణశాంతితో విలక్షణముగా కనిపెట్టును. చివరకు పరిపూర్ణశాంతినొందుటేగాక స్వచ్ఛమగు నానందముతోఁ గనిపెట్టును. విలాసము కొఱకు నాడుకొనుచున్న పసివాని యాటలలో హాఁ డనుభవిం

చు సుఖదుఃఖములవలె యస్థిరములని వీనిని నవ్వుతోఁ గనిపెట్టును. తరువాత తానుయనుజ్ఞల నిచ్చు యధికారిగా తెలుసుకొనుచున్నాఁడు. తా నిచ్చిన యనుజ్ఞను రద్దుచేసుకొనుటచే యీనాటకమాపగల నని గ్రహించుచున్నాఁడు. అనుజ్ఞరద్దుపడగానే పంటిదియొక ముఖ్యమార్పు రాఁగలదు. రాగమానసము ప్రిథులో నుండును. శుద్ధికాఁగలదు. ఇట్టి ప్రతిక్రియలకు కలుగును. అట్టి ప్రతిక్రియలు కలిగినప్పటికి యవిలోనుండి పుట్టక వెలినుండి సంభవించును. ఇంకను రాగమానసము వానికి జవాబు చెప్పుమనే యుండును. ఇట్టి జవాబు చెప్పెడి యలవాటు క్రమముగా నశించును. రాగమానసము తా త్యాజించిన రాగాదులనుండి విలక్షణత్వము చెందును. లాభాలాభములు, సుఖదుఃఖము లిష్టానిష్టములు సంతుష్టి యసంతుష్టులు లాని హాములు భయక్రోధములు, ప్రేమాదిరాగములు, ముక్తిగాంచి మానసిక స్థితినుండి నైపోలగును.

వానికి బదులుగా నేమివచ్చును? మన కిచ్చకుండే పరిపూర్ణసిమితము, నిశ్శబ్దము నిర్లిప్తతరావచ్చును. కాని జీవుఁడు. తప్పక నిట్టి స్థితినొందవలసియున్నను మనసున్న ముఖ్యలతాత్పర్య మదికాదు. కాబట్టి పురుషుఁడిచ్ఛగించు యధికారి కాఁగలఁడు. అతని యిచ్ఛకు బదులుగా మానసికస్థితియొక్క సరియైన యనుభవము నొందుటే. వాఁ డిచ్ఛగించు దానిని స్వభావము సమర్పుచున్నది. ముందట రాగకామవ్యరూపమైన పదార్థము, స్వచ్ఛము శాంతమేనగు ప్రేమానందముగా మారుచున్నది. కామమానసముచే విడువఁబడి నఖాళీస్థలమందు సరియైన జీవపదార్థము పైనుండి ప్రవేశించుచున్నది. శుద్ధికాఁబడి ఖాళీచేయఁబడిన పాత్రదివ్యానందామృతములో నింపఁబడును. సుఖదుఃఖాత్మకమగు రాగములో నింపఁబడదు. రాగము,

మంచికొఱకైన రాగములు సహితము దివ్యస్వభావమును మరుగు పరుచును. దాక్షిణ్యము సహితము. దాని స్వతస్సిద్ధమాలిన్య మగు భౌతిక యసహ్యత తానన్యుల బాధసహించలేకుండుట యనురాగా శక్తతతోను నిరాకరింపఁబడవలసినదే. ఇతరుల బాధలనుచూచి గ్రహించి యంగీకరించి నివారించుటకు శక్తిగల యుత్తమ దివ్య దాక్షిణ్యమునకుఁ జోటుండవలెను. ప్రపంచమందున్న దుఃఖము నెపుడొక్కనవలె నను యహంకారేచ్ఛతోఁగాక వస్తుధర్మముల జ్ఞానముతో నిందించక జ్ఞాన తేజస్సులతో దేవుని యావిర్భావమందు తానాధనము కానవలెను. అదేవిధమున కోరి ఫలప్రాప్తినొంది సుఖ దుఃఖ బాధితమగు ప్రేమను సహితము నిరాకరించవలసినదే. ఇట్టి వస్తువులకు విలక్షణమైనట్టియు సంగతిసందర్భములపై యాధారపడ నట్టియుఁ బ్రాప్తాప్రాప్తములఁ కబాధ్యమైనట్టియు, సర్వవ్యాపక సమాన ప్రేమను దాని స్థానమునఁ బ్రవేశించవలెను. ఇట్టి జీవునియన్ని వ్యాపారములందుండును. ఈవిషయము లాత్మసరిపూర్ణ యోగము నందుఁ జర్చింతము. క్రియానిష్క్రియత్వములతో నెట్టోనిర్లిప్తశాంతత్వము లోకమునైపున నానంద ప్రేమ లోకమువైపున గలద్వంద గుణములతో సట్లు. సమత్వముమూలము. నిర్లిప్తతకాదు. సమానముగా సహించుట పక్షపాతములేని నిరాకరణము సుఖదుఃఖప్రతిక్రియలులేక సుఖదుఃఖకారణములకు శాంతితోఁ దలయొగుట సమత్వమునకు ప్రయత్నము. అది యుపసన్య మూలము కాని సమ్పూర్ణ రూపమగు నానంద ప్రేమల నొందక సమత్వము సిద్ధింపదు. ఇంద్రియ మానసము సర్వసౌందర్యముయొక్క (All Beautiful) సమానరసమును గ్రహించవలెను. హృదయము సర్వమునందు సమానప్రేమానందములఁ గనిపెట్టవలెను. మానసిక ప్రాణము (Phyichic Prana)

యా ప్రేమానందరస మనుభవింపవలెను. ముక్తివలన కలిగెడి సర్వ
పరిపూర్ణత్వ మిదియే. జ్ఞానమార్గమందు మనకుఁగల మొదటిపని
కామమానసమునకు విలక్షణత్వ మొందుట. దాని రాగాదుల త్య
జించుట.

కామమానసము యోచనకు సాధనము గాకుండ నిరాకరిం
పఁబడవలెను. యోచనాభిప్రాయములనుండి పురుషుని విడదీయుట
చే నిదిసంభవించుచున్నది. పరిపూర్ణాంతర్దృష్టినిగురించి వ్రాయు
నప్పుడు దీనివిషయము చర్చించుటకు మనకిదివరకే యవకాశము
దొరికెను. ఏలననగా మనము ప్రస్తుతము వ్రాయుచున్న జ్ఞాన
విషయము శుద్ధి స్వాతంత్ర్యములకు ధ్యానమే కాని వేరుకాదు. దీనివలన
పూర్ణయాత్మజ్ఞానము సాధ్యమగుచున్నది. క్రమవృద్ధిగల యాత్మ
జ్ఞానము శుద్ధి స్వాతంత్ర్యములకుపకరణమే. యోచన మానసము
నకుగల విధానము జీవుని యితరవిషయముల విధానము వంటిదే.
పురుషుఁడు యోచన మానసమును ప్రాణదేహాదులతోను స్పర్శ
రాగములతోను కామమానసముతో ననైక్యభావమునుండి దప్పించు
కొనుటకు నుపయోగించి దాని నిట్లనుని "యితరసహితము నేను
కాను. యోచన యోచకుఁడు నేను కాను. ఈభావములభిప్రాయ
ములు యోచనలు మేధాపరిశ్రమలు మేధోసూచన లంగీకార
ములు సూత్రములు, సంశయములు దృష్టాంతములు నేను కాదు. యో
చన మానసమందు జరుగుచున్న నివియున్నియుఁ బ్రకృతికార్యము
లేయని" చెప్పును. ఈవిధమున నిశ్చయించు యోచించుమానసము
నకును కనిపెట్టి మానసమునకు నంతరాయ మేర్పడును. పురుషుఁడు
సాక్షి యగుచున్నాఁడు. అతఁడు చూచును. తనయోచనాధర్మము
ల పద్ధతుల నతఁడు తెలుసుకొనును. గాని వానికి విలక్షణముగా

నుండును. అంతట ననుజ్ఞకధికారియగుటచే మానసప్రవాహమునకు మేధోత్తర్కమునకు ముందు తా నొసగిన యనుజ్ఞను రద్దుపరచును. రెంటి వ్యాపారముల నాపును. యోచించుమానసమునకు లోఁబడక స్వాతంత్ర్య మొందు చున్నాఁడు. పరిపూర్ణ నిశ్శబ్దమున కర్హుఁడగుచున్నాఁడు.

పరిపూర్ణత్వ మొందుటకు స్వభావముపై ప్రభుత్వస్థితిని పురుషుఁడు తిరిగి పొందుట యావశ్యకము. మానసమేధో యంతః ప్రవాహమునకు బదులుగా సత్యజ్ఞానము వచ్చునట్లు సంకల్పించు శక్తిని తిరిగిపొందుట యావశ్యకము. కాని నిశ్శబ్దము నొందుటకూడ యావశ్యకమే. శబ్దశూన్యమందు యాత్మను కనిపెట్టుదుము. కాని యోచనయందుకాదు. ఆత్మ యిట్టి దను వ్యక్తిజనించునేగాని యాత్మయిట్టిదని యనుభవించఁజాలము. మానసపురుషుని (mental purusha) విడచి మానసమునకు మూలమేదియో దానిలోఁ బ్రవేశింతుము. ఇట్లు ప్రవేశించుటకు తుర్య ముక్తి యావశ్యకము. ఆ తుర్యముక్తి మనస్సులో నేనను నహంకారమును విడుచునే.

యోగసంకలనము.

21 అధ్యాయము.

అహంకారవిమోచనము.

నేనను వ్యక్తియే సృష్టిక్రమమునందు బ్రహ్మము తనలో నేర్పరచిన మొదటి నిర్మాణము. అహంకారబంధవిమోచనమే జీవితమునకు దివ్యసంసిద్ధి కలిగించునది. ఈద్వివిధకార్యములను జ్ఞానమనియు బుద్ధిప్రాప్తియనియు జెప్పుచున్నారు. వివిధమతశాఖాభిప్రాయానుసారముగా వేఱువేఱు పేళ్లు పెట్టినారు. విశ్వోత్పత్తినే ముఖ్యముగా నన్నిభావములు రెండు పరస్పరవిరుద్ధ మతములక్రింద జేరుచున్నవి. ఒకటి ప్రాపంచిక విషయమైనది. సమష్టివ్యష్టిస్థూలములందును మానసిక ప్రాణస్థూలయహంకారవ్యక్తిగముగను సృష్టిసంసిద్ధికి నిది ముఖ్యమని తలచబడి యీదేశమంతయు నిరాకరింపబడుచున్నది. రెండవది మతవేదాంతజ్ఞాన విషయమైనది. జీవాత్మలకందరికిని సహంకారమును జయించుటే ముఖ్యమయినది. అదే యన్నిటికన్న నుత్తమమైనది. అదేవిధమున సహంకారవిషయమున సహితము రెండు విరుద్ధభావములుకలవు. బ్రహ్మాండమునకు సంబంధించిన భౌతికశా

స్త్రమందు సహితము మనోమయ యహంకారము మానసిక భ్ర
మయనియు మరణకాలమందు మనోశరీరముల నాశముతోఁబాటు
వినాశమొందుననియుఁ జెప్పెడి భావముకలదు. జాతియందుఁ బనిచే
యుచున్న స్వభావ నిత్యత్వభావమే యీశాస్త్రమునకుఁ బునాది.
వ్యష్టిసంసిద్ధిగాక జాతీయసమిష్టి మానుషయహంకార సంసిద్ధియే
ధర్మముగా నెంచఁబడుచున్నది. మఱియొకటి ప్రాణమునకు సంబం
చినది. ఇందు జ్ఞానయుక్తమగు నేనను యహంకారమే సంసిద్ధికి
ప్రాముఖ్యత కలిగి యుండుటయను నిచ్ఛకు ప్రతినిధియగుచున్నది.
దాని యౌన్నత్యసంతుష్టులే మనయునికికి సార్థకములనఁబడుచున్నవి.
విపులములగు వేదాంతమతభావములయందు మనుష్యున కంత్యస్థితి
యెట్టిదో వేరువే రభిప్రాయములు కలవు. అతీత సర్వవ్యాపకసర్వా
త్మస్థితి లేదని బౌద్ధులు చెప్పుచున్నారు. వ్యష్టిజీవుఁడే యుత్తమ పర
బ్రహ్మ మనియు, వ్యష్టిభావము త్యజించుటే బంధముక్తియనియు
సద్వైతులు చెప్పుచున్నారు. కాని మఱికొన్ని మతములు మానవ
జీవుఁడు నిత్యుఁడనియు సద్వితీయా ఖండజ్ఞానమునకుఁ బునాదియని
యు నిత్యుఁడై భేధభావముతో సదాలోఁబడియుండుననియుఁ జెప్పు
చున్నవి.

సత్యాన్వేషకుఁ డీభిన్నాభిప్రాయములఁ బరిశోధించి తానేది
ప్రారంభించవలెనో నిర్ధారణస్వయముగాఁ జేసుకొనవలెను. తనకు జ్ఞాన
మనగా నేదియో నిర్ధారణ చేసుకొనవలెను. యోగమంతయు దాని
ననుసరించియుండును. యోగము జ్ఞానమార్గమం దన్వేషించునది నిజ
స్థితి. నిజమగు జ్ఞానమునకుఁ బునాది మనుజుఁడు జ్ఞానదుఃఖములనుండి
విముక్తుఁడై యుత్తమమందు నివసించి యుత్తమముతోసమ రసత్వ
మొందుట. మానుషాహంకారమందుగాని దానితృప్తిచేయుబడుంను

గాని యట్టిదివ్యపరిపూర్ణత్వముక్తులు లేవు. అహంకారమును శుద్ధిచే యుటవలన నీతివృద్ధులు కలుగుటేగాక యంతఃస్ఫూర్తి ప్రశాంతానందములు సహితము కలుగుచున్నవి. మనమహంకారమును విడచిన కొలది విపులజీవితము గొప్పస్థితి యుత్తమజ్ఞానము సుఖమైన జీవస్థితి యుత్తమజ్ఞానశక్తుల సహితము నందగలము. కావున యెట్టి వేదాంత శాస్త్రమైనను మానవ సంసిద్ధిపరిపూర్ణత్వము, తృప్తి, యహంకార సంతృప్తివలన గాక యహంకారము త్యజించి యాత్మ నారోహించుటవలనఁ గలుగుచున్నవని చెప్పుచున్నది.

ప్రపంచ ధర్మశాస్త్రమునం దిప్పుడు ముఖ్యముగ నెంచబడుచున్న మనుష్యజాతియొక్క యభివృద్ధికై మన యహంకారమును వినియోగపరచుట సహితము మనము ప్రారంభింపవలసిన పని కానేరదు. మనుష్యజాతియొక్క యభివృద్ధి సదా మార్పులతో నిండియున్నది. జీవునకు నిలుచుటకు స్పష్టమైన స్థాన మివ్వజాలదు. సమిష్టిజ్ఞానమునకు వ్యష్టిజ్ఞానమున కన్న నెక్కువ వ్యక్తి యెక్కువ నిత్యత్వజ్ఞాన మెక్కువ నిర్మలప్రశాంతత్వ యానందముక్తులు లేవు. వ్యష్టికన్న సమిష్టియం దెక్కువ బాధలు, ప్రమాదములు, కష్టములు కలవు. ప్రకాశత్వ, ప్రశాంతత్వ విముక్తులు వచ్చునెడల వ్యష్టి యహంకారముకన్న విపులము సమిష్టి యహంకారముకన్న నుత్తమమునుండి జీవుని లోనికి దిగవలసినదే. తనయాత్మ పరత్వము త్యజించి జనసామాన్యమును సేవించవలెనను ప్రేరణసహితము మా వ్యష్టియహంకారము జాతీయసమిష్టి వ్యక్తి కానేరదు. ఈ రెంటికి యతీతమగు పరిపూర్ణ రహస్యమై యున్నది. ఈయతీతమూలమే మన మన్వేషించవలసినది. వ్యష్టిసమిష్టులు దేని కించిత్స్వరూపములో యట్టి విపులజ్ఞానస్థితిని మన మన్వేషించవలెను.

అట్టి ప్రేరేపణకు వెనుక సత్య మున్నదనుమాట మనము మఱువరాదు. ఏకాంతవిజ్ఞానులు దాని నొప్పుకొనరు. నిరసించెదరు. కాని మన మొకటియొప్పుకొనకతప్పదు. అదేమనగా వ్యష్టిసమష్టులు విపులయున్నతస్థితియొక్క కించిదంశములుగాన వానిసంసిద్ధికి యుత్తమస్థితియందు స్థానముండవలెను. ఉత్తమ వివేకజ్ఞానములందు గొప్ప ప్రయోజనముండవలెను. ఉత్తమానందమందు నిత్య ప్రయత్నముండవలెను. వ్యర్థముగా సృజింపఁబడినవవరాదు. ఈస్వల్పాంశముల సంసిద్ధి (యనగా) జాతీయ పరిపూర్ణత్వము వ్యష్టిమనుజుని పరిపూర్ణత్వమువలెనే యావి దేనిస్వల్పాంశములో దాని తెలుసుకున్నప్పుడే నిజతత్త్వమువలన నేర్పడుచున్నది. కాబట్టి వ్యష్టిమనుజుఁ డహంకారము నదలి నిజస్వరూపమును దెలుసుకొని దానియందు నివసించుటకన్న జాతీయవృద్ధిసౌఖ్య పరిపూర్ణత్వసేవ వేఱుగాన్పించదు. ఇందుసహిత మాధునికాభిప్రాయానుసారముగ మన కేర్పడిన ప్రపంచవృద్ధి సమిష్ట్యాత్త్వముల నెరవేర్చుట యనంతుని వెతుకుటవలనఁ గలుగునే కాని స్వభావవృద్ధియందు బంధింపఁబడి జీవించుటవలనఁగాదు.

ఉప్పుడుత్తమ జ్ఞానాన్వేషకుఁడట్టి నూతన భావముతోనైన నట్టిమంచిభావముతోనైన విజ్ఞానవేదాంతమత మార్గములందు నడువవలసియున్నాఁడు. కాని యెంతవరకతఁడట్లు నడువవలెను? దేహప్రాణమానసములతోఁ దాబంధింపఁబడి యున్నట్టియు నవి తానని చెప్పునట్టియు నహంకారవ్యక్తి విమోచనము మనమింతవరకు సంపాదించితిమి. సకలకర్మలకు మూలము కర్మానుజ్ఞాత యీశ్వరుఁడనియు నతని కార్యనిర్వాహక ప్రకృతిశక్తికర్తయనియు తెలుసుకొనుట కర్మయోగమునకు మొదటి యభిప్రాయము. అట్లు కర్తృత్వాధికారమును తొలగించుటెగాక సాధనములను, వృత్తులను మన నిజ

తత్వమని భ్రమపడు యహంకారవ్యక్తి బీజమునుకూడ నిర్మూలము చేయవలెను. తరువాత నేమినిలుచును ? నిలుచునది యాసమస్తము నకు మూలము. ప్రత్యేకము నేనను సర్వసాధారణవ్యక్తి నిలుచును. ఇది ప్రత్యేక మొక వ్యష్టిజీవునకుగాని సమష్టిజీవులకుగాని సంబంధించక దేనికంటని యొకవిధమగు మనోవృత్తిగ నున్నది. ఆవృత్తి యన్నమయ ప్రాణమయ మనోమయ వ్యాపారములకు మూలము. తక్కిన ప్రకృతివిలాసముపై యాధారపడియుండు యహంకారవ్యక్తులు. కాని యీస్వచ్ఛమగు ముఖ్యయహంకారవ్యక్తి విలాసమునకు వెనుకనున్న మానసపురుషుని జ్ఞానముపై యాధారపడియున్నది. అదినేను మనస్సు ప్రాణము దేహమని చెప్పును. దేనిపై మనోప్రాణ స్థూలవృత్తు లాధారపడియున్నవో యట్టి ప్రత్యేక మానస పురుషుఁడు తానని చెప్పుచున్నది. ఎంతకాలము మూలమగు యహంకారవ్యక్తియుండునో నంతవరకు పరిపూర్ణ మోక్షము లేదు. దీని నాధారముచేసుకొని యహంకారజీవితము బలముతగ్గినను వృద్ధిగానే యుండును. అది విపులముకావచ్చును. పరిశుద్ధము కావచ్చును. ఎటులాగిన నటు రావచ్చును. మోక్షము శుభముగా కోరకవచ్చును. సంసిద్ధిసమీపములో నుండవచ్చును. కాని బంధవిమోచనము కలుగలేదు. మనమింక పైకెక్కవలెను. ఈయహంకారవ్యక్తిబీజమును రూపుమాపవలెను. ఏపురుషునిపై యిది యాధారపడియున్నదో యాపురుషునిఁజేరవలెను. ఇది యాపురుషుని ఛాయ. మనమాఛాయనువిడిచి నిజస్వరూపమును బొందవలెను. ఆస్వరూపమే మనుష్యుని యాత్మ. హిందూవేదాంతమందు జీవుఁడు 'జీవాత్మ'యనఁబడుచున్నది. అది సర్వప్రాణులజీవము. జీవుఁడనగా స్వభావకార్యముచే నిర్మింపఁబడిన మనోమయ యహంకారవ్యక్తి కానేరదు. మనోమయ

ప్రాణమయాన్నమయ స్థితులు బంధింపఁబడినట్లు జీవుఁడు ప్రకృతివృత్తులచే విధానములచే ధర్మములచే బంధింపఁబడఁడు. జీవుఁడు యాత్మయనఁబడును. ప్రకృతికన్న యెక్కువవాఁడు. అతఁడు ప్రకృతికార్యములకు సమ్మతించి దానివిధానములఁ బ్రతిఫలించును. జీవవ్యక్తియందు వానిని దోపింపఁజేసిన త్రిగుణాత్మకయావరణ నంగీకరించును. కాని యీజీవుఁడు ప్రపంచమందును, జీవపదార్థమందును, తనవిధానములఁ బ్రతిఫలించిన సర్వవ్యాపకాతీతాత్మయొక్క నిర్మాణము లేక జీవరూపము, లేక ప్రతిబింబ మనఁబడుచున్నది. అదే మనయాత్మ. అదే యద్వితీయము. పరమోత్తమము. మనము తెలుసుకొనవలసిన యుత్తమాత్మయదియే. మనము ప్రవేశించవలసిన యనంతస్థితి యదియే. ఇచ్చట గురువులు వెంటనుండరు. భక్తిజ్ఞానకర్మలకిది యుత్తమప్రయోజనమని యంద రంగీకరించుచున్నారు. మాయా సంబంధినియగు నహంకారవ్యక్తినివిడిచి జీవుఁడు దీనిని బొందవలెనని యందరంగీకరించుచున్నారు. కానియద్వైతి (Monist) జ్ఞానమార్గావలంబకుఁడై యీశ్వరునియందు జీవుని పునఃప్రవేశమే లయమే, యైక్యమే ముఖ్యలక్ష్యార్థమనుచున్నాఁడు. ద్వైతి భక్తిమార్గమనుసరించి యహంకారమును స్థూలజీవితమును త్యజించమనుచున్నాఁడు. కాని బౌద్ధునివలె జీవవినాశముగాని యద్వైతివలె జీవైక్యముగాని మనుజుఁడొందవలసిన యుత్తమస్థితియని చెప్పఁడు. కేవలముత్తముని భావసృష్టియానందమందు నిమగ్నమైన నాయుత్తమునిచేఁ గబళింపఁబడక యనంతనిత్య మొందుచున్నాఁడని చెప్పుచున్నాఁడు.

పరిపూర్ణ యోగసాధకునకు సంశయమక్కరలేదు. జ్ఞానాన్వేషకుఁడుగాన జ్ఞానశిఖరమును దానిసర్వగర్భభరిత విపులత్వము వెతు

కవలెను. వేదశాస్త్రభావమందుఁ దెలుసుకొనుటేగాక జీవునియనుభో న్నతానుభవమందుఁ దెలుసుకొనవలెను. వ్యష్టిసమష్టులకతీతుండ య్యు వ్యష్టిసమష్టుల కాధారమూలమగు సత్తితునితో జీవుఁడు పూ ర్తిగాఁ గలియుటే విజ్ఞానానుభవోన్నత్యము జ్ఞానశిఖరమనఁ బడుచు న్నది. మార్గమేదైన నిదియే వాఁడొందవలసిన సంపూర్ణత్వము. అన్వే షకుఁడు క్రియాశక్తియిచ్ఛాయుందేగాక [illegible] సహిత మీశ్వరునితో నేకీభావమొందని దీనత్వయోగముసహితము పూర్తి గా సంసిద్ధిఁ జెందదు. అంతవరకుసాధకుఁడు వ్యష్టికార్యకరణభావమును విడచునేకాని ద్వైతపుగుహభ్రమనుండి సాధనమహాభ్రమనుండి త ప్పించుకొనఁజాలఁడు. సాధకుఁడు యీశ్వరుని సాధనమునిభ్రాంత్యుఁడనని ప్రారంభించవలెను. కాని వాఁడంతమునకు తానేసేవించిన సిద్ధినొందినదంచి సదానితో నేకీభావమొందవలెను. అదేవిధముగ ప్రేమించువాఁడును ప్రేమింపఁబడువాఁడు నేకమై దివ్యైకత్వసంగా నేకమందు భేదరా హిత్యమొందకున్న భక్తిమార్గమునహితము సంపూర్ణత్వగాఁ జేయదు. ఈ యున్నతమైక్యమే తనకు ముఖ్యమని జ్ఞానమార్గము సరాసరి దాని నే తెచ్చుచున్నది. కాబట్టి మన త్రిగుణాత్మకమగు స్వతస్సిద్ధాహంకా రమునుండి మానసపురుషుని ముఖ్యయహంకారవ్యక్తినుండి క్రమము గా వైదొలఁగుట మొదటి యావశ్యకత. ఇట్లు వైదొలఁగుటలో మన యాత్మ జీవుఁడనియు, నిజముగు జీవుఁడనియు, మానుషావిర్భావమున కు ప్రభువనియుఁ, దప్పకగ్రహింతుము. రెండవయవసరము జీవుఁడు తన్నుఁదా తెలుసుకొని యీశ్వరునకుఁ దన్నర్పించుకొనుట. ఈవిధము న మనుజుని యాత్మయందలి యాత్మతో నేకీభావమొందును. కది త్స్వరూపము యనంతమని తెలుసుకొనఁబడును.

ఇదే తుదకు మొదలంట యహంకారబీజముల నాశనము చేయుట. అద్వితీయానంతమందు భావము సదా నిల్పుటచేతను సమ

స్తవ్యక్తిని సదా యుత్తమోత్తమున కర్పించుటచేతను జ్ఞానమార్గమందీ యహంకార బీజనాశనము కలుగుచున్నది. మనలోని మలినములు కలతపెట్టుచుండగా మనోమయ ప్రాణమయాన్నమయ యహంకారబీజము బలవత్తరముగానుండగాఁ బ్రథమమందీవినాశము బహుదుస్సాధ్యమై యుండును కాని యీత్రివిధయహంకారము నిరాకరింపఁబడి యాత్మసాధనములు సరిచేయఁబడి శుద్ధిచేయఁబడగా నీవినాశము స్వభావసిద్ధమగుచున్నది. పూర్తిగా శుద్ధికాఁబడిన నిర్మలమగు జ్ఞానమందద్వితీయుని నిర్మలత్వానంతత్వ ప్రశాంతత్వములు స్వచ్ఛమగు సరస్సున ప్రతిఫలించు నాకాశమువలె ప్రతిఫలించును. ప్రతిఫలితజ్ఞానముతో ప్రతిఫలింపఁజేయునది, కలిసినప్పుడు, యీ యచలమునకును చలించు వెల్లువకును మధ్యనున్న వాయవ్యాంతరము నశించుట యసాధ్యము కాదు. కాని పూర్ణసిద్ధి కలుగకముందే యహంకార హృదయ మానసబంధములు సడలిన జీవుఁడు ముఖ్యబంధముల నాకస్మికముగాఁ ద్రెంచుకొని తప్పించుకొని పక్షివలె యద్వితీయానంతముం దారోహించఁగలఁడు. సర్వవ్యాపకమందుజారఁబడి యతీతమునకై ప్రయత్నించును. తరువాత నేను తటస్థించుననగా మనవ్యక్తిని బంధించిన గోడలు పగిలి పడిపోవుచున్నవి. నేనను వ్యష్టివ్యక్తి నశించుచున్నది. స్థల-కాల-కర్మస్వభావములం దునికి నశించుచున్నది. నిస్సీమత్వానంతత్వము లేర్పడుచున్నవి. ఇక వ్యష్టిజీవునకు నిలచునదేదియనగా ననంతముం జెప్పుటనో యునికిగల శాంతమో యానందములే.

మానసికపురుషునందు మాలిన్యము పూర్తిగా శుద్ధికానప్పుడు మొదట యీవిముక్తి యసంపూర్తిగాను తాత్కాలికముగాను కనుపించును. జీవుఁడు తిరిగి యహంకారజీవితములోనికి దిగుచున్నట్లు

కనుపించును. ఉత్తమజ్ఞానము వైతొలగుచున్నట్లుండును. నిజమున కేమి తటస్థించుననగా సత్వస్వభావమునకును యథార్థజ్ఞానమునకును మధ్యనొక మేఘము తెరవచ్చును. ప్రకృతి తన పూర్వావరణము కొంతకాలము జంతముపై తిరిగి స్వీకరించును. కాని యప్పుడా యుత్తమానుభవజ్ఞానస్మృతి కలిగేయుండును. అప్పుడు దానియందు పనిచేయునదేది? దుర్బలమగు ప్రాచీనయహంకార సంస్కారము మలినశేషములవలన ప్రాతయలవాట్లను తిరిగితిరిగి కల్పించుచుండును. మేఘ మాచ్ఛాదించును. వైదొలగును. ఇట్లు రోహణావరోహణములు మలినము నశించువరకు తరచు కలుగుచుండును. పరిపక్వయోగమందీకాలభాగములు దీర్ఘములై యుండవచ్చును. ఈయోగమునకుఁ బరిపూర్ణవిధానమావశ్యకము. సర్వకాలసర్వావస్థలయందును క్రియానిష్క్రియత్వములయందు పరమోత్తమసత్యజ్ఞానమును స్వీకరించి యందు నివసించవలెను. సాధనమునకు సమాప్తియందు (అనగా నిశ్చల ప్రశాంతత్వమందు) మాత్రమాయనుభవము కలిగించవలెను. వడలు తెలియునప్పుడు కాని మేల్కొన్నప్పుడు కాని ధ్యానించునప్పుడు గాని కర్మచేయునప్పుడు కాని స్థిమితమొందిన బ్రహ్మజ్ఞాన నిర్వికల్ప సమాధియందుండవలెను. మానవ్యక్తి తగినంత పరిపుష్టిశాంతిని నిర్మలమైనప్పుడే యుత్తమజ్ఞానమందు స్థిరమగు స్థానమేర్పడును. వ్యష్టిజ్ఞానశూన్యుఁడగు జీవుఁడు సర్వవ్యాపకునితో నేకమై యతీతునిచే గ్రహింపఁబడి యుదాసీనుఁడై యుత్తమస్థానమునఁ గూర్చుండి ప్రాచీనస్వభావకార్యమేమైనా జరుగునప్పుడు దానిచేఁ గలవరపెట్టఁబడక క్రిందకుఁ జూచుచుండును. అధోస్థితియందుఁ బనిచేయుచున్న ప్రకృతియొక్క త్రివిధాత్మక కార్యములచేఁ దనస్థానమునుండి కదలింపఁబడఁడు. సుఖదుఃఖములు వానిఁ గదల్పఁజాలవు. తుదకు మధ్యతెర లేకపోవుటచే

నూర్ధ్వపరిశాంతత్వము నధోకల్లోలమును బోగొట్టుచున్నది. స్థిర పడిన నిశ్శబ్దము రాగలదు. దానియందు జీవుడుపైన క్రిందనంతట నాత్మ స్వాధీనము కలిగియుండును.

సాధారణ జ్ఞానయోగమునకట్టి సర్వస్వాధీనస్థితి యుద్దేశ్యము కాదు. దానియుద్దేశ్యమూర్ధ్వాధ సర్వములనుండి తప్పించుకొని య నిర్వాచ్య పరిపూర్ణమందు ప్రవేశించుట. ఉద్దేశ్యమేమైనను జ్ఞాన యోగమార్గమువలన మొదట పరిపూర్ణ ప్రశాంతత్వము కలుగవలె ను. స్వభావముయొక్క మునుపటికార్యము పూర్తిగాఁబ్రశాంతినొం దక జీవస్థితికాని దివ్యకార్యకరణముకాని స్థాపింపఁబడదు. మన ప్రకృతిస్వభావము కల్లోలమే క్రియకు కారణముగాకలది. బలవంత ముగ్గా పనిచేయుచున్నది. ఈశత్వమో యగాధస్థిమితముతో స్వే చ్ఛగా పనిచేయుచున్నది. జీవునిపై నధోస్వభావాధికారము ని ర్మూలముకావలెనన్న నీయగాధస్థిమితములో మనము జొరఁబడ వలయును. మనమదే కావలయు. కాబట్టి సర్వవ్యాపకత్వమొందిన జీవుఁడు మొదట నిశ్శబ్దమందధిరోహించును. విపులత్వమొందును. శాంతనివృత్తిముత్వముల సంపాదించును. స్థూలబంధముగాని యిత రాపయువముల యొక్క యెట్టికార్యముగాని జరుగుచున్నను జీవుఁడు ప్రస్తుతమై కర్తృత్వము వహింపడు. నిర్ణయింపడు. దానితో నెట్టిసం బంధము పెట్టుకొనఁడు. పని జరుగుచుండును. కాని కర్తలేఁడు. బంధ ములేదు. బాధ్యతలేదు. కర్తృత్వము కావలసివచ్చినప్పుడు జీవుఁడు నేనను మిథ్యాహంకారమును బూనవలెను. లేదా తిరిగి నిలుపుకొనవ లెను. అదే జ్ఞాత-భర్త్రుడు-సేవకుఁడు లేక యుపకరణము. అది దాని ప్రతిరూపము కాని నిజస్వరూపముకాదు. అదిలేకున్నను బని జరు గుచునేయుండును. కర్తగాని కర్తృత్వవ్యక్తిగాని లేకనే ప్రకృతిశక్తి

వలన నది జరుగ నేరదు. కారణ మేమనగా ప్రకృతి [illegible] చిన యాత్మ క్రియా [illegible]. [illegible] ప్రకృతియు. [illegible] గమిత్వ [illegible] డా [illegible] ఫలమును సహితము తెలియఁజాలదు. [illegible] ప్రకృతి [illegible] యుండును. [illegible] సత్యమని యంగీకరింపబడని [illegible] ప్రకృతి [illegible] సత్యములను [illegible] ప్రకృతి [illegible] వచ్చును. [illegible] చేర వచ్చును. [illegible] పగఁగాని [illegible] (సత్) సహితము లేదు. [illegible] నిర్గుణస్థితి సహితము లేదు. [illegible] వచ్చును. [illegible] ముగాని లేదు. [illegible] చిన యసత్యముగాను [illegible]. దాని [illegible] టకు [illegible] చాలదు. మహా [illegible] యనుభవముతో [illegible] పట్టుకొని విడుచుట లేదు.

[illegible] మానసమందు జీవుని [illegible] కలిగించె. [illegible] మానసిక వాసనలు జీవితభావములు జీవుఁడు [illegible] కలిగించె. నిజమునకు ప్రకృతి స్వయముగా తనకుఁ దాఁబని చేయుచున్నది. ఆత్మయొక్క ప్రభుత్వము క్రింద పనిచేయును. అశుద్ధాహంకారము నుండి సర్వవ్యాపార ముద్భవముగు చున్నది. [illegible]

పరాత్పైకిఁగనుపించునీశూన్యమే యీ యనంతానుభవ వైభవముగాఁ బరిణమించుచున్నది. ఇట్టి జ్ఞానానుభవమును బూర్ణయోగసాధకుఁడు పొందవలెను. అది యెట్లువచ్చునో ముందు చెప్పెదము. బ్రహ్మాండాధికారమును విడిచిపోయి తనప్రపంచములోఁగాక బ్రహ్మాండమునందుననసలోఁ జూచునట్టి జీవునిస్థితి యెట్టిది? ఇతని మానసజ్ఞానమునందహంకారవ్యక్తికి బానిసగా సేవిపచ్చును. వ్యష్టిమానసనామపములయందు సర్వవ్యాపకవిజ్ఞానము పనిచేయుకొని అనేకవిధమైనవ్యష్టిత్వమునుండినను నాతని యహంకారవ్యక్తి యెంతమాత్రమునుండదు. ఆకారణముచేత నతడు స్వయముగనుండని యద్వితీయుండగును. ప్రతిమనుజునకు ప్రతిపురుషునకు వివిధభావములనున్న సద్వితీయుండుగా కనుపించును. బ్రహ్మమే బ్రహ్మమునందుఁ బనిచేయుచున్నట్లుండును. సర్వమునందొక సమానభావముఁడే తోఁచును. విపులమగు నాయీశ్వరవిలాసమునందు దివ్యప్రేమయును బంధరహితానందము సాధ్యమైయుండును. నాతనిమనము యహంకారవ్యక్తిలోఁ దిరిగి పడవలసిన పనిలేదు. అదేకీలను యుత్తమమానవ ప్రకృతిసహితము రెండుశరీరములందు జీవవ్యక్తిని నడపింపఁబడుచున్నది. మిక్కిలి చురుకుగాఁబనిచేయునట్టియు వస్తునిజతత్త్వమును దాచిపెట్టునట్టియు నీయహంకారవ్యక్తితోఁ బ్రపంచవిలాసమునకు పనిలేదు. సర్వము సమానమగుటయుండు. తనలోన క్రీడసలుపుచున్నాఁడు. తనలో క్రీడలాసపడుచున్నాఁడు. ఏకత్వమునందున్నాడు. బహుత్వమునందున్నాడు. వ్యష్టిజ్ఞానము వైకల్యబ్రహ్మాండవిలాసముయొక్క నిజతత్త్వమునందునప్పుడు పూర్తిగా పనిచేయుచున్న యుదమస్థితిలో ప్రవేశించినను జీవుఁడీశ్వరునితో నేకమయ్యే యుండును. బంధములేదు. భ్రమలేదు. అతనికి యాత్మస్వాధీనమైనది. అహంకారబంధము విడిపోయినది.

యోగసంకలనము.

2వ అధ్యాయము.

బ్రహ్మాండాత్మజ్ఞానము.

మనోప్రాణ స్థూలములను నీ నిత్యస్వరూపముకన్న భిన్న మగు సర్వమును త్యజించినప్పుడు, మనకు ముఖ్యత్వముగ నీ మనసుగా యథాస్థితితో మనస్కైక్యము కలిగించి, నశించునట్టి, మారునట్టి యీ ప్రపంచమందు, మన బహిరంగస్థితి నశించునట్టిదిగా, మారునట్టిదిగా భావింపజేయు నాత్మభ్రమను తొలగించును. మనమాత్మయని, నిత్యమని, తెలుసుకొనవలెను. మన నిజస్వరూపమందు మనము వ్యక్తితో నివసించవలెను. కాబట్టి జ్ఞానమార్గమందు, మనకన్నిటికన్న ముఖ్యమైన మొదటిప్రయత్నమిది. నిత్యమగు యాత్మస్వరూపమును మనము తెలుసుకొన్నప్పుడు, వేరుగాక మనము దేహమైనప్పుడు, మనము చేయవలసిన మఱియొక ప్రయత్నముకూడ కలదు. మన మేయాత్మస్వరూపమైతిమో, యట్టినిత్యమునకును, మనమిదివరకు, మననిజస్థితి, మనస్వరూపమని భ్రమపడుచున్న నీనామరూపాత్మక ప్రపంచమునకును నిజసంబంధమెట్టిదో సాధించవలెను.

నిజముగు సంబంధమేమైన నుండునేని యాసంబంధము, రెండు
సత్యపదార్థములకై యుండవలెను. నిత్యాత్మభ్రమ యనిత్యము
కాదని. గనుక ప్రపంచస్థితికి కడుదూరమని మొట్టమొదట భావిం
చితిమి. కారణమేమన మనస్స్వరూపము కాలానుగుణ్యముగ మార్పు
నొందు, మనోప్రాణస్థూలములకన్న వేరు కాదని, వస్తుస్వభావముల
బట్టి మనకేం దోచుటలేదు. అధోస్థితిబంధమునుండి తప్పించుకొంటి
మా, యప్పుడునహిత మాత్మప్రపంచములకుంచల సంబంధమును
గురించి యాపారశాస్త్రే మనకు కలుగుటకవకాశము కలదు. మనకు
వృద్ధిజెందుచున్న యానిత్యత్వమే ముఖ్యముగ సత్యత్వమని మనము
నమ్మెదము. అందుచే నీప్రపంచమును మనుజుని దూరస్థముగు మి
థ్యాసత్యములని నిరసింతుము. కారణమేమనగా, నీప్రపంచము,
మన నాశనస్థితికి కేవలము విరుద్ధమైనది. మనశక్తి దానియందు
నిలచుటలేదు. దానిలోనుండి మనము పైకెత్తంబడి మార్చంబడితి
మి. దానితోనికముందు మనకెట్టిసంబంధము లేనట్టు గాన్పించును.
ముఖ్యముగా నిట్టిప్పుడు కనుపించుననగా నిత్యాత్మను, కనిపెట్టుటే
ముఖ్యోద్దేశ్యముగాక త్రివిధమగు నధోస్థితినుండి వైదొలగుట ము
ఖ్యమనుకొనుటచేం గలుగుచున్నది. అప్పుడు శుద్ధమానసమునుండి
శుద్ధాత్మలోనికి, మధ్యమెట్లతో నవసరములేకనే ధుముకవలయున్నట్లుం
డును. సుఖకరమైన యధోపతనములేకుండ దాటి దిగిరావలెనని
నీ యంతరాయము మనస్శక్తియందు దృఢనమ్మకము కలిగించు
చున్నది.

కాని యాత్మకును బ్రపంచమునకును మిక్కిలి సమీపము
గు నిత్యబంధుత్వమున్నది. ఆరెంటికి సంబంధముకలదు. దాటవలసి
నంత యంతరములేదు. క్రమముగువృద్ధి సోపానపంక్తియందాత్మ

స్థూలము లూర్ధ్వాధసోపానములై యున్నవి. కాబట్టి యీ రెంటికి, సత్యమగు సంబంధబంధుత్వముండవలెను. దానివలన నిత్యమగు బ్రహ్మము, శుద్ధాత్మగా నుండుటేగాక లోకప్రపంచమును దనలోఁ గలిగియుండవలెను. నిత్యత్వమందు లీనమైయున్న జీవునకు ప్రపంచమందజ్ఞాన నిమజ్జనమునకు బదులుగా నాదివ్యసంబంధము వహించుటకు సామర్థ్యముండవలెను. ఈసంబంధమే యాత్మకును సృష్టికిని గల నిత్యమైక్యము. బంధనోన్ముక్తుఁడగు శిష్యునకు సదా యెట్లుసాధ్యమో యట్లే విముక్తినొందినజీవునికి నిత్యైక్యము సాధ్యమై యుండవలెను. మనము మొదట తెలిపియున్నట్లు శుద్ధాత్మస్థితియందుండి యీనిత్యైక్యమును దెలుసుకొనవలెను. పరిపూర్ణాత్మ స్వాధీనము కావలెనన్న మనయాత్మతో దేవునితో నైక్యముండుటేగాక సమస్తసృష్టితో నైక్యముండవలెను. మనము జనించినట్టియు, మనతోటిపాటి జనులచే నివసింపఁబడునట్టియు, నీప్రపంచమును సరియైన సంబంధమందును, నిత్యసత్యత్వ సమతూకయందును పునఃస్వీకారము చేయవలెను. మనతోటిపాటి జనమును మనమేలువిడచితిమనగా, వారితోఁ దప్పుసంబంధము పెట్టుకొంటిమి. భేదబుద్ధిచేఁ గాఁ మందు, సృష్టింపఁబడిన యసత్యబాంధవ్యము కలిగియుంటిమి. సమస్తవస్తువులును, భూతములును, మన నూతనజ్ఞానమందుఁ బునఃస్వీకారమొనరించవలెను. అహంకారవ్యష్టిత్వమువలన కలిగిన భిన్నభావముతోఁగాక సర్వముతో నేకీభావమొంది పునఃస్వీకారము చేయవలెను.

దీనియర్థమేమనగా నతీతము, శుద్ధము, స్వయంభువు స్థలకాలాబాధ్యమగు నాత్మజ్ఞానమొందుటేగాక, బ్రహ్మాండజ్ఞానమును సహితమంగీకరించి దానిపొందవలయు. సమస్త బ్రహ్మాండము

లకు మూలకారణమైన సమస్తమందు నివసించియున్న యనంతుని తో మనమైక్యము కావలెను. ఈజ్ఞానమే ప్రాచీన వేదాంతు లాత్మ యందు సమస్తమును సమస్తమం దాత్మను జూచుటయని చెప్పిరి. వారు మఱియు చెప్పిన దేమనగా సృష్టికి మొదటినుండి కలిగిన యద్భుతము తిరిగి మనుజునందు జరుగుచున్నదనియు నట్టి మనుజునకు ముఖ్యమగు జ్ఞానమేది యనగా నావిర్భవించుచున్న బ్రహ్మాండములకు సంబంధించిన సమస్తస్థితులు యాత్మయగు చున్నాఁడని. ఈమూఁడు మాటలతో నాత్మసప్రపంచములకు నహంకార నిర్మితమగు నసత్యసంబంధమునకు మాఱుగా రావలసిన నిజసంబంధము వర్ణింపఁబడినది. ఇదే మనము స్థాపించవలసిన సమస్తముతో నైక్యమునకుఁ బునాది.

మన నిజస్వరూపము వ్యష్టిరూపకమగు మానసికపురుషుఁడు కాఁడు. మానసపురుషుఁడు పైకిఁగనిపించు దానియాకారము. మన నిజస్వరూపము బ్రహ్మాండసంబంధము. అనంతము. అది సమస్తస్థితులతో నైక్యమైయున్నది. సమస్తస్థితులయందు నివసించియున్నది. మన మనోప్రాణస్థూలాంతర్వర్తియై యాత్మ మనతోటిపాటిసమస్తముయొక్క మనోప్రాణస్థూలాంతర్వర్తియైన యాత్మ. దానిస్వాధీనపరుచుకొంటిమా, మనము వారికై చూచినప్పుడు మనవ్యక్తి సామాన్యమందు స్వభావసిద్ధముగా వారితో నైక్య మొందెదము. మనస్సృష్టి యైక్యమును నిరోధించుచున్న మాట నిజము. దానివెనుకటి యలవాట్లయందు వర్తింపనిచ్చిన నీనూతన జ్ఞానము నాత్మస్వాధీనమును బోగొట్టి భేదభావ మను తెరనువేయఁ బ్రయత్నించును. ఈనిత్యసత్యవస్తు జ్ఞానానుగుణ్యముగాఁ దాను మారఁబ్రయత్నించదు. కాని మొదట మనయోగమందుఁ గ్రమముగాఁ బనిచేసి వృద్ధిజెంది

తిమూ, శుద్ధికాఁబడిన మనోవ్యాపారములద్వారమున నాత్మను బొందఁగలము. శుద్ధికాఁబడిన మనస్సు స్థిరముగ నుండునటులైతే, జ్ఞానముందఁ బ్రతిభ కలది. తరువాత మనస్సునకు విచారించి హెచ్చు తీర్చరచుచో దాని స్వభావమైనను ధ్యేయాభ్యాసనస్వరూపమును భిన్నస్వరూపములగు వెలి యాకారబంధములనుండి వేరుపరచుట నేర్పవచ్చును. ధ్యానధారణముల సహాయమున సమస్తవస్తువులను వేరుకానని భావించుట దాని కలవాటు చేయవలెను. అద్వితీయుని సమస్తమందును, సమస్తమద్వితీయునిగా భావించ నలవాటు దానికిఁగలిగించవలెను. ఇంతవరకు జీవుని వెలిబుద్ధి స్థితి జ్ఞానమునకు ముఖ్యమని ప్రత్యేక మభ్యసించవలసిన దని చెప్పితిని. కాని పూర్ణయోగసాధకున కీరెండుపద్ధతులు కలుగుట మంచిది. ఒక దానివలన యంతరాత్మను తెలుసుకొనుచున్నాము. రెండవదానివలన మనకుఁ బ్రస్తుతము వెలిగాఁ దోఁచు నీసమస్తమునందాత్మను తెలుసుకొనుచున్నాము. ఈరెండుపద్ధతులతోఁ బ్రారంభించి బహిస్థితియందును నంతరమునను సమస్తము దేవుఁడు, బ్రహ్మము, విరాట్పురుషుఁడని తెలుసుకొనుటకు వీలుకలదు. తరువాత నిర్వాణము దృష్టికిఁ గానవచ్చును. కాని యీపద్ధతిలోఁ గొన్ని చిక్కులున్నవి. సాధ్యమైనయెడల రెండుపద్ధతులఁ గలుపుట మంచిది.

సమస్తవస్తువులు దేవుఁడు బ్రహ్మమను జ్ఞానము ప్రసిద్ధమైయున్నది. దాని యనుభవము మూఁడు సోపానములుగా మనము విభజింపవచ్చును. మొదటిది యాత్మ కలదని. దానియందు సమస్తజీవులున్నవని. ఆత్మయనంతమగు స్వాయంభువై స్వయం వ్యాపకమై కాలస్థలాబాధ్యమై శుద్ధమై తనంతటఁ దానావిర్భవించినదని. కాలస్థలములు దాని జ్ఞానరూపములని యంగీకరించుచున్నది. అది సమస్త

వస్తువుల నించినది. స్వయం వ్యాపకమందు, జ్ఞానమందు, సమస్త వస్తువులంగలిగియున్నది. తానుసృజించు నేవస్తువుచే బాధింపఁబడదు. భరించును. అగును. సర్వవిలక్షణమై యనంతమై యానందమయమై యున్నది. అనంతమగు నాకాశము సమస్తములను దనలోఁ గలిగి యున్నట్లు దియాత్మసర్వము దనలోఁ గలిగియున్నది. ఈయాకాశబ్రహ్మము సాధకునకు ధ్యానమం దుపయోగపడును. అతఁడు తనకు మొదట నపరోక్ష మగాబ్రహ్మముగాఁ గనుపించు దానిని ధ్యానించు టకష్టము. స్థూలాకాశముగాక సర్వాచ్ఛాదకమగు నీయాకాశమం దనగా జ్ఞానానందములయందు మానసికముగా నీయుత్తమస్థితిని జూడ నతఁడు ప్రయత్నించును. తనలో నున్న యాత్మతో దానికి నేకీభావము తేఁ బ్రయత్నించును. అట్లు ధ్యానించుటచేత మానస మున కనుకూలమైన స్థితి తేవచ్చును. అట్టి యనుకూల స్థితివలనఁ దె రపడిపోగా విజ్ఞానము మానసమంతయు నిండి మన దృష్టిస్వభావ మును బూర్తిగా మార్చఁగలదు. మారిన యాచూపు మనజ్ఞాన మందు వ్యాపించి స్థిరపడినకొలది తుదకు మన కేమార్పురాఁగలదు ? మన మేది చూచుచుంటిమో యది యద్వైదము. మనయాత్మజ్ఞాన మం దనంతమై యుందుము. మనోప్రాణ దేహములవ్వి డనంతమం దొక విధమైన విధానములై తోచఁబడును. ఉన్నది ప్రపంచము గాక యనంతమగు నాత్మేనని మనకుఁ దోచును. ఆత్మావిర్భావము నకు సంబంధించిన తనయాకారములయొక్క మహత్తరమైన బ్రహ్మాండ సమరసత్వములందుఁ జరించుచున్నట్లు మనకుఁ దోచఁ గలదు.

కాని యీసమరసత్వముగాఁ బరిణమించు సమస్తవస్తురూప ముల మాట యేమి ? అవి మనకు రూపమాత్రము లేనా ? సత్య

త్వబోధ శూన్యములై నిష్ప్రయోజనములగు నామరూపములు మాత్రమేనా? ఎంత యద్భుతముగాఁ గనుపించినను నవి ప్రయోజన శూన్యములేనా? మనకవి యొకప్పుడు బహుసుందరములుగాఁ గనుపించినవే. ఇప్పుడు నిరర్థకములని త్యజించవలసినదేనా! అట్లుకాదు. సర్వగర్భితమగు ననంతాత్మయం దైక్యతయొక్క తీవ్రముచే మొదటనట్లు తోచును. ఆత్మయందున్న యనంతముల నిరాకరింపఁ జేయును. కాని యీవస్తువులు నిష్ప్రయోజనములు కావు. బ్రహ్మాండమనానముచేఁ గల్పింపఁబడిన యసత్యములగు నామరూపమాత్రములే కావు. నిజమునకవి యాత్మస్వవ్యక్తితోఁ దాగుచున్న యావిర్భావములే. అనగా మనలోపలనే యాత్మ మానసగృహమందు నివసించియున్నది. దానివ్యక్తి దానికే కలదు. దాని వ్యాపారమును పాలించుచున్నది. దానియందు నివాసముచేసి యానందించుచున్నది. ఆకాశము తనలో ఘటమును గలిగి ఘటమునందుఁ దానున్నట్లీయాత్మ తనలో సమస్తము కలిగి సమస్తమందుఁ దానున్నది. సమస్తము యొక్క నిజతత్త్వమదియే. ఆత్మయొక్క యంతర్నివాసస్థితి ననము తెలుసుకొనవలెను. మనము చూచి జ్ఞానముతో సమస్తవస్తువులయందున్న యాత్మ మనమే కావలెను. మనోమానసికాభ్యంతరములని రాకరించి బాహ్యపరిధి, యీయావిర్భావములం దీశ్వరుఁడు నివసించియున్నాఁడనియు, వాని నిజతత్త్వమతఁడే యనియు, వానియందు వ్యక్తితో నున్నాఁడనియుఁ దెలుసుకొనవలెను. తెలిసిన మానసికముగాఁ దెలుసుకొనుటేగాక స్వానుభవముచేతఁ దెలుసుకొనవలెను. ఈస్వానుభవము సమస్తమానసజ్ఞానమునకుండు యలవాట్లను దివ్యస్వరూపముగా మార్చఁగలదు. మనమేమగు నీయాత్మ యంతరస్థితులకతీతమైయున్నను, స్వవ్యక్తియందు తన కితరస్థితులతో నేకీభావ

మొందుచున్నది. అది సమస్తమును మనలోఁ గలిగి సమస్తమందుఁ దానివసించుటేగాక సమస్తము తానేనని మనము గ్రహించవలెను. అది యంతర నివాసియగు సూక్ష్మమేగాక, నామరూపములుసహిత మదేయని తెలుసుకొనవలెను. వ్యాపారమది. వ్యాపారము నడపునదది. మనోప్రాణదేహము లది. ఇట్లు చివరకుఁ దెలుసుకొనుటచే మనము మొదట విడిచిపెట్టిన సమస్తమును నిజతత్వమందుఁ బునఃస్వీకార మొనరింతుము. మనవికావని మొదట త్యజించిన వ్యష్టిమనోప్రాణదేహము లాత్మావిర్భావములని తిరిగి స్వీకరింతుము. ప్రత్యేకము వ్యష్టికి సంబంధించిన యల్పత్వముండదు. ఇక మానసమును, స్వల్పవ్యాపారమందు బంధింపఁబడిన ప్రత్యేకమనోమయ స్థితిగా నెంచక సర్వవ్యాపకమానసముయొక్క గొప్పవిధానముగా భావింతుము. ప్రాణము సహంకార సంబంధమైన ప్రాణేంద్రియ కామ వ్యాపారమని తలచక సర్వవ్యాపకప్రాణముయొక్క స్వాతంత్ర్యము గల విధానమని తలచెదము. శరీర మాత్మయొక్క భౌతికచరసాల యని భావించక చెప్పినట్లు విను సాధనముగాను మార్పుగల దుస్తుగాను భావింతుము. అది సహితము సర్వవ్యాపక పదార్థముయొక్క విధానమనియు బ్రహ్మాండ శరీరములోని యొక కణమనియు భావింతుము. భౌతిక ప్రపంచజ్ఞానము మనస్థూలజ్ఞాన మొకటేయని మనము తెలుసుకొందుము. మనచుట్టునున్న సమస్తప్రాణశక్తులు మన ప్రాణశక్తులే యని తెలుసుకొందుము. దివ్యాసందానుగుణ్యమగు మన హృదయాందోళనములందు, వెలికి బ్రహ్మాండ ప్రేరణయొక్క హృదయాందోళనములఁ దెలుసుకొందుము. సర్వవ్యాపకమానసముయొక్క కార్యమంతయు, మనమానసములోనికిఁ బ్రవహించునట్లు మనమనోవ్యాపారమంతయు యోగాప్ప సముద్రములకిఁ దిరిగికర

టమువలె వెలికి ప్రవహించుచున్నట్లును, మనకుఁ దెలియఁగలదు. మానసాతీతమగు నిజతత్త్వము ననుసరించి బ్రహ్మాండానంద ప్రేరణ ననుసరించి మనోప్రాణస్థూలముల నేకము చేయు సిద్ధైక్యమే పరిపూర్ణబ్రహ్మాండజ్ఞానమందు మనకు వచ్చు యాంతర యీశ్వర సంసిద్ధి.

కాని భవుఁడు (Being) భవనము (Becoming) రెండుశబ్దములయందు సర్వము నింపబడియున్నది. గనుక మనము పొందవలసిన జ్ఞానము సంపూర్తియైనది, పరిపూర్ణమైనది కావలెను. స్వచ్ఛము సూక్ష్మమగు నాత్మజ్ఞానము కలిగినఁ జాలదు. బ్రహ్మాండావిర్భావమును పోషించి వృద్ధిచేసి దానిలో నెట్లు ప్రవేశించుచున్నదో నావిర్భావముల సహితము తెలుసుకొనవలెను. ఆత్మజ్ఞానము (self-knowledge) ప్రపంచజ్ఞానము (world knowledge) సర్వవ్యాపకమగు బ్రహ్మజ్ఞానమందు నైక్యమొందవలెను.

యోగసంకలనము.

23 అధ్యాయము.

ఆత్మవిధానములు.

జ్ఞానమార్గమువలన మనము తెలుసుకొన్న యాత్మ మన మానసిక స్థితులకు వ్యాపారముల కాధారమై తదంతర్వర్తియగు సత్యమేగాక బ్రహ్మాండవిషయము లందావిర్భవించిన సర్వవ్యాపక సర్వాతీతమగు స్థితి సహితమై యున్నది. ఆత్మజ్ఞానమందు స్థితివిషయిక జ్ఞానము మార్పుజెందుచున్న బ్రహ్మాండవిషయములతో దానికిగల సంబంధవిధానముల జ్ఞానము చేరియున్నది. బ్రహ్మమును గురించి ప్రశ్నోపనిషత్తు (యస్మిన్ విజ్ఞాతే సర్వం విజ్ఞాతం) యేది తెలిసిన సర్వము తెలియునో యని చెప్పినదాని కర్థమిది. ఈ యుపనిషత్తు యేమి చెప్పుచున్నదనగా నది కేవల సత్ యని మొదటఁ దెలుసుకోనవలెను. తరువాత దానిని దెలుసుకొన్న జీవునకు దాని ముఖ్య విధానములు స్పష్టముగాఁ దెలియఁగలవు. మనము నిశ్చయముగా దానిని దెలుసుకొనకముందే శాస్త్రవిచారముచేతను, మేధోవిశేషముచేతను, సత్యత్వ మెట్టిదో, ప్రపంచ మెట్టిదో పరిశీలించవచ్చును.

అట్టి శాస్త్రజ్ఞానము నిజమైనజ్ఞానము కాదు. అంతేగాక యనిమనదృష్టిజ్ఞానములకు వ్యక్తము కావచ్చును. కాని జీవుని సమస్తానుభవములందట్టి వ్యక్తిలేకున్న మనకు వ్యక్తమగుచున్న దానితో మనము సమస్తస్థితిని నైక్యమొందించకున్న నదిసంపూర్తి కానేరదు. సాంఖ్యమునకు యోగమునకు గీతకనుపరచిన భేదమిదియే. పరిపూర్ణ యోగమునకే రెండావశ్యకములు. ఈశ్వరుని దెలుసుకొనుట యోగశాస్త్ర విషయము. అతనితో నైక్యమగుట యోగవిద్యావిషయము. ఈ యోగవిద్యవలన యాత్మయందుండి యాత్మస్థితినుండే పనిచేయుదుము. అందువలన జ్ఞాన సారముండే యతీతుఁడగు నీశ్వరునితో నైక్యమగుటేగాక, మనస్థితిధర్మజ్ఞానమందు సహితము మనసితో నైక్యమొందెదము. సమస్తవస్తువులు జంతువులు తెలియకనే కొంత తెలిసి యోతమయవయవముల స్వాస్యధర్మద్వారమున నతని వెల్లడిచేయఁ బ్రియత్నించుచున్నవి. ఈ సత్యమునత్యమును దెలుసుకొని దానితో సమరస మొందుట సరియైన యునికికి లక్షణము. మనసము స్థానమందు దానిని వెల్లడించి యనుభవించి పనిచేయుట సరియైన జీవనమునకు లక్షణము.

కాని యీయుక్తమును సరిగాఁ దెలుసుకొని వెల్లడించుట మనోమయుఁడగు మనుష్యునకు సులభముకాదు. కారణమేమనఁగా నుత్తమ సత్యమట్టిదాని యుక్తమ విధానములు మానసాతీతములైయున్నవి. మేధోమానసములకు, మానసికానుభవములకు విరుద్ధస్థితిభావములుగాఁ గనుపించి సరిపుచ్చుటకు వీలులేని విరుద్ధములుగాఁ దోఁచి మానసాతీతానుభవమందు మాత్రము సర్వేశ్వరుని పూర్తిచేయుభాగములుగాఁ గనుపించు నైక్యతప్పనివి యాధారపడియున్నవి. ఏకకాలమందే యేకముగాను బహుళముగా నాత్మను

తెలుసుకొనుటలో నీవిషయము నిదివరకే కనిపెట్టియుంటిమి. ప్రతిభూతమును ప్రతివస్తువు నతఁడని తెలుసుకొనవలెను. మొత్తముయొక్క యైక్యమందును సారముయొక్క యేకత్వమందును సమస్తమున కైక్యమతఁడనే తెలుసుకొనవలెను. మనకు సర్వత్ర రెండు విరుద్ధములుగాఁ దోచినను స్వభావముగల నిస్థితుల నేకత్వ బహుళత్వముల కతీతుఁడితఁడేనని తెలుసుకొనవలెను. ఏలననగాఁ బ్రతి వ్యష్టిభూతమాత్మ. మానసిక స్థూలరూపములయొక్క బహిరంగ హద్దులున్నను ప్రతిభూతమాత్మ. ఈమానసిక స్థూలరూపద్వారమున నతఁడు స్థల కార్య విషయములందుఁ బ్రత్యక్షమగుచున్నాఁడు. వీనిని యతర్బహిర్బధము నిర్మించుచున్నది. తద్వారా వ్యష్టిపురుషుని మనము తెలుసుకొనుచున్నాము. అదేవిధమున ప్రతి సమిష్టియు కొద్దిదైనను గొప్పదైన నాత్మ. ఈయావిర్భావ విధానములందు వెల్లడగుచున్న యీశ్వరుఁడే. అంతరదృష్టికి తనకుఁదాఁగాన్పించునట్లు, బహిర్దృష్టికి మనకుఁ గాన్పించునట్లు, దానిఁ దెలుసుకొనుచున్నంతవరకు నేవ్యష్టినిగాని యేసమిష్టినిగాని మనము నిజముగాఁ దెలుసుకొనఁజాలము. ఏకత్వమందు సకలవిరోధముల సమన్వయించి యట్టి జ్ఞానమందే నిలుచునట్లు మానసికవృత్తుల మార్పునఁగాని నిజసత్యమందుండఁజాలము. ఎందుకనగా మనము నిజమైన యైక్యమునందుండలేదు. ఐక్యసంసిద్ధియనగా సమస్తవస్తువులు మొత్తముయొక్క భాగములనియు సముద్రములోని యలలనియు భావించుట కాదు. కాని వ్యష్టియు సమిష్టియు పూర్తిగా నీశ్వరుఁడనియు సత్తను యైక్యమందు మన యాత్మయనియు భావించుటే. కాని యనంతుని మాయావైచిత్రియ పుట్టిదనగా నన్నియు మొత్తములోని భాగములనియు, సముద్రములోనలలనియుఁ బ్రత్యేకమూర్తులనియు, భావిఁ

చుట పరిపూర్ణసత్యమునకుఁ బరిపూర్ణజ్ఞానమునకు నాధారమైయున్నది. ఏలననగా సమస్తమందాత్మ యొక్క నేర్పైనను సృష్టి యావిర్భావముకొఱకు నిత్యమగు జీవరూపములయందు వెల్వడగుచున్నదనియు నాజీవరూపములే యనేకలోకములలో ననేకయుగములకొలది మన వ్యష్టి (Personality) వ్యాపారముల ననుభవించుచున్నవనియు మనము చూచుచుంటిమి. సదా నిలిచియుండు నీయాత్మ యను వ్యష్టి (Personality) రూపము సదా నొందుచున్న యాత్మలను వెనుక నుండు నిజమగుపురుషుఁడు (Individuality). అతఁడేను, యహంకారముకాదు. అనంతమగు వస్తువు. నిజమునకిది యనంతుఁడే. అతఁడు తానున్నస్థానమునుండి నిత్యమగు జీవాభివర్ధనమునుఁ బరిశీలించుచున్నాఁడు. అనంతపురుషులు గలరనియు, వీనిగుణములు బ్రహ్మాండశక్తి వ్యాపారములనుఁ బరిశీలించుచున్నవనియుఁ జెప్పు సాంఖ్యమతమునకు నిజతత్త్వమిదియే. శ్రీశంకరాచార్యవేదాంతుల మాయావాదమును ఖండించుట కేర్పడిన నిరీశ్వరవాదమునకును కేవల విరుద్ధమయినను, యొకవిధమున యీవాదమునకు సహితము మాంతర్యమున నిదే కనుపించుచున్నది. కేవలముభాగ్యము కేవలముసాంఖ్యముకాని ప్రాచీనమతమొకటి కలదు. అదియొక నిర్గుణతత్త్వమును (Quiescent) వర్ణించుచున్నది. ప్రపంచములోని ప్రతిది పంచభూతాత్మకమనియు మాయాశక్తియొక్క త్రిగుణాత్మకమనియు, నిర్గుణుని జ్ఞానముచే వీనికియసత్యమగు వ్యాపారప్రకాశత్వము కలుగుచున్నదనియుఁ జెప్పుచున్నది. కాని యీవాదము పూర్తిగా బ్రహ్మముయొక్క సత్యత్వమునుఁ దెలుపఁజాలదు. జన్మలకొలది వివిధ మనోప్రాణ స్థూలరూపముల నొందుచు మార్పులచెందు మనోమయ, ప్రాణమయ, యన్నమయ సంఘాతపదార్థమే మనముకాదు.

ఈసంఘాతమునకు లోనవివేకముగల వ్యక్తిస్థితి యెప్పుడు లేదనరాదు. ఈసృష్టివిషయమై శ్రద్ధవహించని నిర్గుణుని (Quiescent) కన్న వేరు లేదనరాదు. మనమానసిక ప్రాణస్థూలవ్యష్టిత్వము (Personality) సదా నొందుచున్న మార్పులకు లోన నిలకడగలశక్తి యుక్తమగు స్థితికలదు. దీనిని మనము తెలుసుకొనవలెను. ఈశ్వరుడు తద్వారమున దానావిర్భవించి తన యిష్టానుసారము సృష్టిలో సదా పనిచేయుటకు దానిని సరియైన స్థితియందుంచవలెను. ఎవనినుండి యీ సమస్త మావిర్భవించుచున్నదో యట్టి యద్వితీయునియొక్కయు, దేనికి యీయద్వితీయుడు మూలము సారమగుచున్నాడో యట్టి బహుళత్వముయొక్కయు, దేనిద్వారమున నీయద్వితీయునకును బహుళత్వమునకునుగల సంబంధములు పోషింపబడుచున్నవో యట్టి శక్తియొక్కయు నిత్యానంత సంబంధములనుబట్టి మనస్థితిని యోచించితిమా. విశ్వైక్యము నొప్పుకొనట్టియు జీవుల నేకీభావము నంగీకరించునట్టియు, మతశాస్త్రములయందు సహితము కొంతనిజము కాన్పించును. ఈమతములలోని కొన్ని మూఢాచారములు హీనస్వర్గానుభవములే ముఖ్యమనితలచిన నీశ్వరుని కౌగలించుటచేనప్పుడే యానందముకొఱకు జీవునకుగల యిచ్ఛను వెల్లడించుచు భక్తుడగు నొక కవివ్రాసిన యీ క్రిందిపద్యములోని గూఢార్థముకూడ యామతములకు గలదు. "నేను పంచదారయగుట నొప్పుకొనను కాని పంచదారతిన కోరుచున్నాను" అని యొకభక్తుడు వ్రాసినాడు. సమస్తమందాత్మయొక్క యేకత్వాధిక్యతే మనకు ముఖ్యమని తోచినప్పటికి మనమొకచెప్పిన వాక్యము నొకవిధమైన ద్వైవికమగు విషయానందాపేక్షయనిగాని బంధింపబడి యజ్ఞానముచేనీశ్వరుని నిరాకరించుటయనిగాని తలచకూడదు. భాష వర్ణించలేనట్టియు వివే

కము స్పష్టపరచలేనట్టియు హృదయమునకు సాధ్యమయినట్టియు శాస్త్రజన్యగర్వము నిర్మూలము చేయఁజాలనట్టియు నగాధ మద్భుతమగు స్థితితత్త్వము నాకవిభక్తుని వాక్యము బోధించుచున్నది. అది భక్తిమార్గశిఖరమునకు సంబంధించినది. ఆభక్తిమార్గము చెప్పునప్పుడు తిరిగి యీవిషయమును యోచింతము.

పరిపూర్ణయోగసాధకుఁడు తన గమ్యస్థానమును గురించి పూర్ణజ్ఞానము కలిగియుండవలెను. దాని పూర్ణజ్ఞానమునకై ప్రయత్నించును. ఈశ్వరుఁడు తన స్వావిర్భావమునకు బహువిధానములఁ గలిగియున్నాఁడు. అనేకస్థితుల లోకములఁబొంది వ్యక్తమగుచున్నాఁడు. ప్రతివిధానమునకుఁ బ్రయోజనముకలదు. ప్రతిస్థితికి (plane) ప్రతి బింబైక్యములందు సంసిద్ధికలదు. వ్యష్టిజీవునిమూలకముననే తప్పక మన మద్వితీయునిఁ జేరుదుము. మన సమస్తానుభవమునకుఁ బునాది వ్యష్టిజీవుఁడే. జ్ఞానముచే మనమద్వితీయునితో నైక్యమొందెదము. ద్వైతి యట్లుండగానే నైక్యతకలుగును. దానివలన మనమూలములో మునిగి సమస్త వ్యష్టిసమష్టిబంధనముల త్యజింతుము. ఆనైక్యము జ్ఞానమార్గమువల్లనే కలుగుచున్నదా లేక యీశ్వరత్వమందున్న శుద్ధస్థితియా? కర్మమార్గమందుసహితము మనకర్మాధిక్యత దివ్యచిత్ జ్ఞానశక్తులయొక్క నైక్యముద్వారా యీశ్వరునందు మునుగఁజేయని చూచియుంటిమి. భక్తిమార్గాధిక్యతసహితము ప్రేమించుపదార్థమందుఁ బరిపూర్ణానందరసములో మజ్జనమొనరించుఁజేయని చూచియుంటిమి. కాని దివ్యకర్మలలో నది వ్యష్టాత్మ (జీవుఁడు) వ్యక్తిసాధనముగా తనంతఁదామారును. తన్మూలకముగా నీశ్వరేచ్ఛ ప్రేమ చిత్ప్రకాశతలతోఁగలసి బ్రహ్మాండ బహుళత్వములోనికి వ్యాపించును. ఈవిధముననే యాజీవుని యుత్తమాత్మతోను

మనయందున్న యాత్మతో నైక్యముచేయుటవలన మనతోటిపాటి వారితో మనకు నైక్యత రాఁగలదు. అప్పుడే ప్రకృతికార్యమందు మనకుఁ బ్రత్యేకవ్యక్తిస్థితి యద్వితీయుని జీవరూపమునఁ గలుగుచున్నది. దానివలన నితరులతో నుత్తమేశ్వరునితో నద్వితీయమందు భిన్నత్వసంబంధములు మనకుఁ గలుగుటకాభేదము నిలుచును. కాని యీ సంబంధములకు నజ్ఞానమందు మనమున్నప్పుడుండు సంబంధములకు భేదముకలదు. మొదట మన కేకత్వము నామమాత్రమగు నిచ్ఛమైయున్నది. ఏకత్వమే ధర్మము. భిన్నమా యేకత్వమును వివిధవిధముల ననుభవించుట కేర్పడినది. అహంకారవ్యక్తివలనఁగని గడి భిన్నత్వములోనికి దిగక భిన్నవిలాసముతో సంబంధలేని యేకత్వమును సంపాదించఁ బ్రయత్నించక మన యీరెండుస్థితుల వాని కలియుక స్థానమగు నుత్తముని యనంతత్వమందుఁ గలిపి సరిపుచ్చెదము.

ఆత్మ, వ్యష్ట్యాత్మ మానసికయహంకారవ్యక్తికన్న భిన్నమైనట్లే మన వ్యష్ట్యాత్వము (Personality) భిన్నమైయున్నది. మన వ్యష్ట్యాత్వము (Personality) కేవిధమున నుండునదికాదు. అది సదా మారుచువివిధపరిణామములఁ బొందునది. అదిమూలవ్యక్తి కాదు. వ్యక్తియొక్క రూపముల నిర్మాణము. స్థితియొక్క శక్తికాదు. స్థితియొక్క యసంపూర్తియగుశక్తుల వివిధవిలాసము. మన స్థితియొక్క నిజానందమనుభవించునదికాదు. మార్పులయందిట్టి యానందమునుఁ కలిగించు వివిధానుభవములకై ప్రయత్నము. ఇదికూడ పురుషుఁడే బ్రహ్మమే. కాని మార్పులఁ జెందుచున్న పురుషుఁడు. అనంతునిబహిర్వైచిత్ర్యము. దాని యచలనిజతత్వముకాదు. ఈపరమేశ్వరస్వరూపము త్రిపురుషాత్మకముగా గీత వర్ణించుచున్నది. మార్పుచెందు

పురుషుఁడు. మార్పులేనిపురుషుఁడు. వీరిద్దరికి వెలియై వారిని తనలోఁ గల మహోన్నతుఁడు. ఆమహోన్నతుఁడే మనము పొందవలసిన ప్రభువై యున్నాఁడు. మనలో సంచరిలోనున్న యుత్తమాత్మయతఁడే. మార్పుచెందని యాత్మపరిశాంతమై నిష్క్రియత్వముగలిగి సమమై మార్పులేనిది. కర్మనువిడిచి నిష్క్రియత్వము పొందినపుడు మనకది లభించును. జ్ఞానవిలాసశక్తి యానందాన్వేషణములనిడిచి, దేనివలన మహోన్నతుఁడు స్వతంత్రుఁడై యాంటక విలాసమనుభవించుచున్నాఁడో యట్టిస్వచ్ఛము నిత్యమగు జ్ఞానమూలమును చేరినప్పుడు మనకది లభించుచున్నది. మార్పుచెందు నాత్మకుఁ బద్ధమై ప్రపంచజీవితసంబంధములు దేనివలన సాధ్యమగుచున్నవో యట్టివ్యక్తి (Personality) మూలమైయున్నది. మానసికుఁడీ మార్పులొందు నాత్మయందుఁ జిక్కుకొని దానిమార్పులతో మార్పులొందుచున్నాఁడు. నిత్యపరిశాంతమును స్థిరమైన విజ్ఞానమునుఁ గోల్పోవుచున్నాఁడు. మార్పులుచెందని యాత్మయందుఁ జిక్కుకొనిన్న జనుఁడు యానమస్తముఁ దనలోఁ గలిగియుండునుగాని ప్రపంచములోఁ బనిచేయఁజాలఁడు. మహోన్నతునియందు నివసించువాఁడు నిత్యపరిశాంతత్వము శక్తియానందముల స్థితివిపులతను బొందును. వ్యక్తిత్వముచేతను (Persnoality) శక్తిరూపములచేతను తన యులనాట్లుచేతను స్వకీయజ్ఞాన స్వకీయశక్తులయందు బంధింపఁబడఁడు. ప్రపంచమందతఁడు తన్నుఁదా వెల్లడించుకొనుటకు విపులస్వాతంత్ర్యశక్తులతో వీనినన్నిటి నుపయోగించుచున్నాఁడు. ఇప్పటిసహిత మీ మార్పు నాత్మయొక్క ముఖ్యవిధానముల మార్పుటకాదు. మహోన్నతునియందు నిమగ్నమొందుటచే మన దివ్యధర్మమును గ్రమముగా నుపయోగించుటచేఁ గలుగుచున్నది.

ఆత్మయొక్క యీత్రివిధమగు విధానముననుసరించి హిందూ వేదాంతము సగుణనిర్గుణబ్రహ్మములకుఁగల భేదమేర్పరిచినది. దానిననుసరించే యైరోపావారి మానుషదేవుఁ (Peroual God) డమానుషదేవుఁడను (Impersonal God) భేదమేర్పడినది. ఉపనిషత్తు యుత్తముని "నిర్గుణోగుణీ" యని వర్ణించినది. దానియుద్దేశము మహోన్నతుఁడగు గుణాతీతుఁడైనను గుణగణాలంకారుఁ డేయని. దానినిబట్టి సహితము రెండు ముఖ్యవిధానము లేర్పడుచున్నవి. రెండు ముఖ్యపక్షము లేర్పడుచున్నవి. ఈరెండువిధానము లతీతమైన దివ్యసత్యతత్వము నంగీకరింపఁ బడుచున్నవి. అవి నిర్గుణబ్రహ్మము క్రియాబ్రహ్మమునకుఁ బోలియున్నవి. ఏలనగా సమస్త ప్రపంచవ్యాపారమొకవిధముగా బ్రహ్మముయొక్క యనంత యసంఖ్యాకగుణముల వివిధవిధానములందు వేరువేరురూపముల నివసించుచే యని యెంచవచ్చును. అతనిస్వరూపము జ్ఞానేచ్ఛవలన నన్నిగుణములఁ దాల్చుచున్నది జ్ఞానస్థితికి సంబంధించిన పదార్థములతో నన్నియాకారములు నొందుచున్నది. బ్రహ్మాండకార్యరూపమైన స్వకీయమగు బ్రహ్మాండజ్ఞానశక్తి (గుణములు) లగుచున్నది. కాని యతఁడు వీనిలో దేనిచేతను వీనిలో నన్నిటిచేతను బంధింపఁబడఁడు. అతఁడు తనగుణములకు పైనున్నాఁడు. ఒకవిధమైన లోకమందా గుణములకంటకనున్నాఁడు. నిర్గుణబ్రహ్మమునకు గుణవశీకరణము లేకపోలేదు. ఈనిర్గుణమే సగుణముగా ననంతగుణముగా నావిర్భవించుచున్నది. అనంతవివిధాత్మావిర్భావమును యాతని సంపూర్ణసామర్థ్యమందు సమస్తము కలిగియున్నాఁడు. అతఁడు వానిని మించియున్నాఁడను యర్థమందు వానిచే బంధింపఁబడకున్నాఁడనుట. ఆతఁడు వానికి వెలిగా స్వతంత్రుఁడై యుండకపోవు బుద్ధిమొదలగు నవి యనంతములు కాక

పోవచ్చును. దేవుఁడు తనగుణములకు వశుఁడై యుండవలసినచ్చును. తన స్వభావముచే బంధింపఁబడవలసియుండును. ప్రకృతియధికారియై పురుషుఁడు దానిసృష్టి, యూటవస్తువు కావలసియుండును. అనంతుఁడు గుణముచేగాని నిర్గుణముచేగాని బంధింపఁబడి యుండలేదు. మానుషత్వముచేగాని (Personality) యమానుషత్వము (Impersonality) చేగాని బంధింపఁబడలేదు. అతఁ డతఁడే. మనవచనల కతీతుఁడై యున్నాఁడు.

మనము యనంతుఁడిట్టివాఁడని వర్ణింపఁజాలము కాని యాతనితో నైక్యమొందఁగలము. మనము నిర్గుణము కాఁగలమని చెప్పఁబడినది కాని సగుణదేవుఁడు (Personal God) కాఁగలమని చెప్పఁబడలేదు. అది యొకయర్థమందు నిజమే. ఎవఁడు ప్రత్యేకము సమస్త బ్రహ్మాండములకుఁ బ్రభువు కాఁజాలఁడని యర్థము. మనము నిర్గుణబ్రహ్మమందువలెనే సగుణబ్రహ్మమందును సమానముగ స్వతంత్రులమై ప్రవేశింపఁగలము. మనము రెంటియందును నివసింపఁగలము. రెంటియందు మనస్థితికి మరలఁ జేరఁగలము. కాని దేనివిధమైనదియే మన నిజసారమందు నిర్గుణముతో నేకముగుటవల్లను మన కార్యస్వాతంత్ర్యమందు సగుణములతో నేకముగుటవల్లను స్వాధీనత్వముక్తి కలుగుచున్నది. అనంతప్రశాంతస్థితిని నిబద్ధములనుంచి యుత్తముఁడు తన్నుఁదా నిత్యానంతక్రియత్వములోనికి ప్రవహింపఁజేసుకొనుచున్నాఁడు. తననిర్ణయములఁ దనకుఁదాస్వతంత్రుఁడై నిర్ణయించుచున్నాఁడు. అనంతగుణము నుపయోగించి దానివలన వివిధగుణసమ్మేళన మేర్పరచుచున్నాఁడు. మన మాప్రశాంతస్థితి నిశ్శబ్దములోనికిఁ దిరిగి ప్రవేశించవలెను. దానిలోనుండి దివ్యస్వాతంత్ర్యముతో గుణబంధమునకు వెలియై పనిచేయవలెను. కాని ప్రపం

చమందు దివ్యకర్మలకొఱకై వివిధగుణముల విశేషముగ నుపయోగించవలె
ను. ప్రభువు సమస్త వస్తుస్థానమునుండి పనిచేయుచుండగా మనము
మట్టుకు ప్రత్యేకవ్యష్టిస్థానముద్వారా యతని యిచ్ఛాశక్తిజ్ఞానములఁ
బ్రసరింపఁజేయవలెను. ఆప్రత్యేకవ్యష్టిస్థానమతనికి జీవరూపమే. మ
నమదే యైయున్నాము. ప్రభువు దేనికిలోఁబడియుండలేదు. వ్యష్టి
జీవరూపము తన మహోన్నతాత్మకు లోఁబడియున్నది. ఆలోఁబ
డుట పరిపూర్ణమైనకొలఁది పూర్ణశక్తి స్వాతంత్ర్యవ్యక్తి మెక్కువగు
చున్నది.

మానవబ్రహ్మమునకు (Personal) నమానుషబ్రహ్మము
నకు (Impersonal) గలభేదము, హిందువులు చెప్పినదే కాని యూరో
ప్యమతస్థములు మాత్రము హిందుమతమునందుఁగల విపులత్వము
ను గాంచనందున భేదము కల్పించుచున్నవి. ఐరోపావారి మానవ
దేవుఁడు (Personal God) మానవస్వభావముగల మనుజునివంటి
వాఁడు. తనగుణములచేత బంధింపఁబడినవాఁడు. అట్లు బంధింపఁబడ
కున్న సర్వజ్ఞుఁడే. సర్వశక్తిగలవాఁడే. హిందువుల శివుఁడు విష్ణువు కా
ళీలవంటివాఁడు. పూజించుటకు సేవించుటకు తన హృదయభావము
ల ననుసరించి మానవదేవుని మతమేర్పఱచుకొనుచున్నది. కాల్వి
న్ (Calvin) యేర్పఱచుకొన్న భయంకరుఁడైన దయాశూన్యుఁడగు
దేవుఁడు, సెంటు ఫ్రాన్సిస్ (St. Francis) యేర్పఱచుకున్న దయా
భరితుఁడైన దేవునివంటివాఁడు కాఁడు. భయానకమగు కాళీదేవికిని
ప్రేమాస్పదుఁడగు విష్ణునకునుగల భేదముకలదు. సంహారకర్తయగు
శివుఁడు పోషణకర్తయగు విష్ణునికంటెను సృష్టికర్తయగు బ్రహ్మ
కంటెను భేదముగాఁ గనుపించును. అద్వైతవర్ణనలు సర్వవ్యాపకుఁడగు
బ్రహ్మాండసృష్టిపోషణకర్తను తెలుపఁజాలవు. హిందువులావర్ణనలు

సరియైనవని యొప్పుకొనరు. మానుష దేవుఁడు (సగుణ దేవుఁడు) తన గుణములచే బంధింపఁబడియుండలేఁడు. అనంతగుణములను కలవాఁడు. అనంతగుణముల స్వాధీనమందుకలవాఁడు. వానికి సరియైనవాఁడు. తన యిచ్ఛానుసారము వాని నుపయోగించఁగలవాఁడు. వ్యష్టి జీవుఁడు తన వ్యష్టిస్వభావానుసారముగా కోరికలను తృప్తిచేయుటకు తన యనంత దేవత్వ వివిధనామరూపములయందుఁ దన్నుఁ దానావిర్భవింపఁజేసుకొనుచున్నాఁడు. ఈ హేతువునుబట్టి సాధారణముగా యూరోపావారు హిందూమతము వేదాంతసాంఖ్యశాస్త్రములనన్న నీరసదని తెలిసికొనఁజాలకున్నారు. అనంతగుణాభరితుఁడని మానుష దేవుని గ్రహించఁజాలరు. మనుజుఁడు కాని మానుష దేవుని గ్రహించఁజాలరు. కాని మానుషత్వమునకు (personality) మూలమితఁడే. నిజమైన మనుష్యుఁడితఁడే. దివ్యమానుషత్వమునకిదే నిజతత్త్వము.

మన యోగసంకలనమందు దివ్య మానుషత్వ (devine personality) మును గురించి భక్తియోగము చెప్పినప్పుడు యోచింతము. ముక్తి సంపాదించినప్పుడు సహితము దానికి స్థానము పరిపూర్ణయోగమందుఁ గలదని యిచ్చట సూచించిన చాలును. సగుణ దేవుని సమీపించుటకు మూఁడు తరగతులున్నవి. మొదటిది దేవుని యేదోయొక ప్రత్యేక నామరూప గుణముల కల్పించుకొని మనమేర్పరచుకొన్న యిష్టదేవత. రెండవది యనంతగుణుఁడు (నిజమైన పురుషుఁడు). మూఁడవది సగుణభావమునకు తుది మూలము. గుణములనారోపింపక యుపనిషత్తు "వాఁడు" అను శబ్దముచే దానిని సూచించుచున్నది. అచ్చట సగుణనిర్గుణజ్ఞానము కలుసుకొని కేవల దైవమందేకమగుచున్నది. మనము నిజమునకు శక్తి స్థితి విషయము నిర్గుణమోక్షముకామో యాతే నిర్గుణముకంటెహీనము కేవలశక్తి స్థితి

విషయము గుణములేనిదికాదు. మనము మొదట ఇట్టిభాగములు మూలముననే దానిని సమీపింతుము. కాని విజ్ఞానము వీని నతిక్రమించుటచే సంపూర్తిం జెందుచున్నది. ఉన్నతజ్ఞానస్థితులం దాఁటుకొన్నకొలది పైతత్త్వముల నెరిగినకొలఁది నున్నయసంబను సర్వాతీతస్వత్వమును జెందక యనిర్వచనీయమగు స్థితిని బొందక సగుణసార్థము సకలవర్ణనాతీతమగు సగుణస్థితియైనట్టి కేవలయతీతస్థితినొందఁగలము.

దానియందు మనము నివసించి మనస్థితి దానియందే నిలిపినప్పుడు, దాని ద్వివిధవిధానములు మనము కలిగియుందుము. (1) ఉత్తమజ్ఞానస్థితిగల నిర్గుణత్వము. స్వకీయశక్తి లయాసంగయుతమగు నసంతనిర్గుణత్వము. (2) వ్యష్టిజీవరూపములతోఁ బనిచేయుచున్నదివ్యస్వభావముగల సగుణత్వము. దానికిని యతీతసుషమను బ్రహ్మాండాత్మకముగల సంబంధముతోఁ బనిచేయుచున్న సగుణము. ఇంకను సగుణబ్రహ్మయొక్క నామరూపములతో సంబంధము మనముంచుకొనవచ్చును. ఉదాహరణము మనకర్మప్రేమకు సంబంధించినయెడల ప్రేమస్వరూపుఁడగు ప్రభువుగా నతనిసేవించి వెల్లడింతుము. కాని తత్కాలమందే యతని నామరూపగుణములందతనిని పరిపూర్ణవ్యక్తితోఁ దెలుసుకొనవలెను. కాని మనకెదురుగా మనభావమందు ప్రస్తుతము దోఁచుచున్నవాని కొంతభాగమునుబట్టికే యీయనంతపరిపూర్ణబ్రహ్మమని పొరపడఁగూడదు.

యోగసంకలనము.

24 అధ్యాయము.

సచ్చిదానందుని దెలుసుకొనుట.

వెనుకటి యధ్యాయమున మనము వివరించిన యాత్మవిధానములు మొదట కేవలము చిక్కులై వేదాంతస్వభావముగలవిగాఁ గనుపించును. ప్రత్యక్షానుభవమునకు సాధ్యముగాని వేదాంతశాస్త్ర విభాగమునకుఁ దగిన మేథోభావములుగాఁ గాన్పించును. ఈయసత్యమగు విభాగము, మన సామర్థ్యభేదములనుబట్టి చేయఁబడినది. ప్రాచీనవిజ్ఞానమునకనగా పూర్వఖండవాసుల విజ్ఞానమునకు ముఖ్యమేమనగా వేదాంతము కేవలము గొప్పబుద్ధివిలాసము భాషానైపుణ్యము మాత్రమేగాక సమస్తసిద్ధుల మహాత్మ్యము సర్వవిధములఁ గనిపెట్టుటే. ఇదే మనజీవితమందు ముఖ్యవిషయము. సాంఖ్యము జ్ఞానములోనొకభాగము. అదివిభజించి సత్యముయొక్క జ్ఞానమును గలిగించుచున్నది. యోగము మఱియొక భాగము. అది మన యంతర్బహిర్జ్ఞతానుభవమందు సమ్మేళనముచేత జ్ఞానమును గలిగించుచున్నది. అసత్యజ్ఞానములనుండి తప్పించుకొని తత్వమందు నివసించుటకిది మ

నుజునకు సాధనములు. మనుజునకు సాధ్యమయినది తెలుసుకొనతగినది మహోన్నతమైనది గనుక యోచనకదే ముఖ్యము. మహోన్నతసత్యమును భావమందు వెతుకవలెను. జీవితమందు సంసిద్ధి పొందవలెను.

మనమిప్పుడు యోచించుచున్న జ్ఞానయోగమునకు— యావత్తుప్రాముఖ్యత దీనియందున్నది. అదే తత్వజ్ఞానము. అదే పరిపూర్ణేశ్వరుని యాత్మనిర్వాణమునకు ముఖ్యవిధానములు. మన తత్వము యొక్కనిజము పరిపూర్ణవిస్ఫులింగ తేజోజ్ఞానశక్తి యానందములకు స్థానమగు యనంతయేకత్వమైనయెడల సంఘత్వజ్ఞానదుఃఖములచే మనము బంధింపఁబడుటకు మూలము మనయునికి యనంతవిభిన్నస్థితులనన్న పేరని భావించుటచేతనే యైనయెడల నిట్టిపోరాటమునుండి తప్పించుకొని సత్యమందు నివసించుట నేర్చుకొనుటే స్పష్టముగా ముఖ్యమని యనుభవసాధ్యమని యుపయోగకరమని గొప్ప వివేకవేదాంతమని చెప్పవచ్చును. అదేవిధమున మనోనిర్వాణమగు నిర్గుణవిలీనమునకు వెలిగానుండుటే యద్వితీయునకు స్వభావమైనయెడల నికల్లోలపోరాటములకు సుఖదుఃఖములకుఁ బాపపుణ్యములకుఁ గష్టసుఖములకుఁ గారణ మీగుణవిలీనమునకుఁ లోఁబడుటే యైనయెడల, గుణములు నశించినది గుణాతీతమైనవాని యందు స్థిరపడుటే యనుభవవివేక మనఁబడుచున్నది. మన కల్లోలమునకే యజ్ఞానమునకుఁ బరులతోఁ జనతోఁ బోరాటమునకుఁ గారణము మూర్ఛపొందుచున్న పురుషునితోఁ (Personality) గట్టఁబడుటే యైనయెడల, సర్వ కల్లోలయజ్ఞానపోరాటములులేని నిర్గుణుఁడున్న యెడల, నిర్గుణత్వమునొందుటే దుఃఖరహితమగునట్టి యేకత్వమొందుటే యనుభవమునవచ్చును.

ప్రకృతి తన సర్వసంబంధములయొక్క రహస్యమును మన దేహములద్వారా నిత్యము వెదకుచున్నప్పుడు ప్రకృతికర్మలను నుండి పైకెత్తబడిన గుణవిలాసరాహిత్యము నిర్గుణత్వమేకత్వము కలదు. అట్టి నిర్గుణత్వ మేకత్వ మచలత్వముండుటచేతనే ప్రశాంత స్థిమితత్వ స్వాతంత్ర్యములు కలుగుననుట పురాతన యుక్తమగు మహానుభవమై యున్నది. కాబట్టి జ్ఞానయోగమునకిది మొదటిది. ముఖ్యమైన యుద్దేశ్యమై యున్నది. కాని యిది ముక్తికి నంత లేకపోలేదు. ఇది ముఖ్యోద్దేశ్యమయినను బరిపూర్ణోద్దేశ్యము కాదు. సంబంధములనుండి వైదొలగి సంబంధాతీతుని చేరుటన్న దానిని మాత్రము బోధించిన జ్ఞానము సంపూర్ణజ్ఞానము కాదు. సగుణ మునుండి నిర్గుణమునకు బహుళత్వమునుండి యేకత్వమునకుఁ జేరు విధము చెప్పినమాత్రమున జ్ఞానము పూర్తియైనది కాదు. సంబంధములయొక్క పూర్ణవిలాసరహస్యమది బోధింపవలెను. బహుళత్వ మునయొక్క పూర్ణవిధత్వరహస్యమును తెలుపవలెను. బ్రహ్మాండస్థితి దేనికై ప్రయత్నించుచున్నదో యా సగుణభేదముల రహస్యమును బోధింపవలెను. భావముమాత్రముకుఁ గలిగించి యనుభవమందునరిపోని జ్ఞానము పూర్ణజ్ఞానము కాదు. మనము రహస్యము దెలిసికొనుటకుఁ బ్రయత్నించుచున్నాము. విషయములకుఁగల సత్యమును దెలుసుకొని విషయముల (phenomenon) వశపరచుకొనుట కంతర్వర్తి యగు సమ్మేళనమునుఁ దెలుసుకొని భిన్నత్వమును బాపుటకుఁ బ్రపంచసమ్మేళన విభాగప్రయత్నమునుండి దానిసంసిద్ధి సమగ్రసత్యము నొందుటకారహస్యమును వెదకుచున్నాము. ప్రశాంతము మాత్రమేగాక సంసిద్ధిని హృదయమపేక్షించుచున్నది. పరిపూర్ణ యాత్మజ్ఞానమివ్వవలసినది యాసంసిద్ధియే. ప్రశాంతము దానికి నాధారము. ఆత్మసంసిద్ధికి యావరణము. బహుళత్వముయొక్క సగుణత్వము

యొక్క గుణములయొక్క సంబంధములు విలాసములయొక్క నిజరహ
స్యమును వెల్లడించుజ్ఞానము నిర్గుణత్వమునకును సగుణమూలమునకు
ను గుణశూన్యత్వమునకును గుణములందు వెల్లడగుదానికిని స్థితియే
కత్వమునకును బహువికారములుగల బహుళత్వమునకును ద్వైతమం
దు నిజమగు నద్వితీయత్వమున్నదనియు శక్తియందు మిక్కిలి యైక్యత
కలదనియు బోధించవలెను. ఈరెంటికి భేదము కల్పించుజ్ఞానము బు
ద్ధికి యెంతవరకు యుక్తముగా ననుభవమున కెంతతృప్తిగాఁ గనుపిం
చినను, పూర్ణజ్ఞానమనిపించుకొనదు. వస్తుసముదాయమును మించిన
ను దానినిఁ బరిగ్రహించుశక్తి యేకత్వమును నిజజ్ఞానము పొందవలె
ను. వస్తుసముదాయమును భరించలేనట్టియు నిరాకరించునట్టియు నే
కత్వముకాదు. సమస్తస్థితియందుకాని (all existence) యతీతమగు
నేకత్వమునకును సమస్తస్థితికిని మధ్యనుగాని యలంఘ్యమగు ద్వైత
భేదము మొదట లేకున్నది. జ్ఞానమందెట్లో యనుభవమందు నా
త్మసంసిద్ధియందు నట్లే. వస్తుశిఖరమందిట్టి యలంఘ్యద్వైతభేదమును
గని యిట్టి రెంటిలో నొకదానిలో మాత్రముండుటకు లంఘించఁజాలి
కౌగలించి యైక్యముకాఁజాలని యనుభవము పరిపూర్ణానుభవముకా
నేరదు. ధ్యానమందుఁ దెలుసుకొనుటకు మనముప్రయత్నించు నిధ్యాన
ముకంటె గొప్పదగు జ్ఞానదృష్టిచేఁ దెలుసుకొనఁ బ్రయత్నించనీ జ్ఞా
నముచేఁ దెలియఁదగినసంసిద్ధికి శిఖరమగు మన నిజతత్వముయొక్క
యాత్మపూర్ణానుభవమువల్లఁ దెలుసుకొనఁ బ్రయత్నించనీ, మనము
సమస్తమును దృష్టిచేయఁజాలిన యేకత్వమునుబొంది భావించి చూ
చి యనుభవించవలెను. అద్వితీయునియొక్క భావదృష్టి యనుభవ
ములందు మనము కనుగొనునదిదియే. వాని యద్వితీయత్వము బహు
ళత్వముం దాత్మనిర్వాహనమువలన నశింపదు. కనుపించకుండదు.

అతఁడు గుణములచే బంధింపఁబడఁడు. కాని యనంతగుణయుక్తుఁడై యున్నాఁడు. అతఁడు సమస్తసంబంధములఁ దనలోధరించి సమ్మేళనమొనరించువాఁడైనను, సదా యతీతుఁడై యున్నాఁడు. అనేకపురుషుఁడు కాఁడు. సమస్తపురుషులతఁడే. సమస్తభూతములతఁడే. వ్యక్తిగల యద్వితీయభూతమతఁడే. మనమునిపిలువఁబడు వ్యష్టిస్థితికి గమ్యస్థానమేమనగా వ్యష్టిజ్ఞానద్వారమున నీదేవునియందుఁ బ్రవేశించి తన స్వభావమును దనలోఁ దిరిగియున్ననింపఁ జేయుటే. ఈగమ్యస్థానము ఆశ్చర్యకరమైనను మిక్కిలి కారణయుక్తమై యర్థయుక్తమైనది. మన వ్యష్టిస్థితిపొందు సంసిద్ధి యిదియే. మన బ్రహ్మాండస్థితిపొందు సంసిద్ధియు నిదియే. వ్యష్టిమనుజుఁడు తనలోఁబొందు సంసిద్ధియిదియే. వ్యష్టిమనుజుఁడు బ్రహ్మాండబహుళత్వ సంబంధములందుఁ బొందు సంసిద్ధియు నిదియే. ఈరెండుశబ్దములకు యంత్యమగు విరోధభావములేదు. కాని మనయాత్మయు బ్రహ్మాండాత్మయు నొకటేయని తెలుసుకొనగా వానికి రెంటికి మిక్కిలి గాఢమగు నైక్యముండితీరవలెను.

నిజమునకీవిరుద్ధశబ్దములు లోపలనేగాక విరుద్ధముగాఁ గనుపించు సమస్తస్థితులయందు సహితమేకముగా నుండతీతునియందు జ్ఞానపురుషుఁ డావిర్భావమొందుటకు సాధారణపరిస్థితులై యున్నవి. వానికన్నిటికి నైక్యమగు మొదటి మూలపదార్థము. వానికన్నిటికి ముఖ్యమగు నద్వితీయవిధానమేదనగా త్రిమూర్త్యాత్మకమగు సచ్చిదానందమే. స్థితి (existencl) జ్ఞానము (consciousness) యానందము (Bliss) యీమూఁడెక్కడ చూచినను విభజింపరాని దివ్యశబ్దములై యున్నవి. మానసము, మానసికానుభవము, వీనిని విభజించి విడతీయఁగలదు. కాని యవి నిజమునకు వేరువేరు కావు. మన

ను “నేను వుంటినికాని నాకు వ్యక్తి లే” దని చెప్పి యది యట్లో యోచించఁగలదు. కారణమేమనగా “నేను వున్నానుకాని నాకు వ్యక్తిలేదని” యెన్నఁడు చెప్పఁజాలఁదు. “నేను వున్నాను కష్టపడు చున్నానుండుటవలన సుఖములేదని” మనస్సు యోచించి యను భవించఁగలదు. నిజమునకిది యసంభవము. మనస్థితి నిజమునకు “నేను వున్నా” నను నిత్యత్వము. “అది వుండెనని” చెప్పుట యెన్నడు సత్యముకాదు. ఎప్పుడైనప్పుడు వ్యక్తితో లేదని చెప్పుటకూడ సత్యముకాదు. వ్యక్తిశూన్యమని దేనినంటిమో యది మఱియొక వ్యక్తి. బహిరంగవస్తువులయొక్క మన మనోవ్యక్తిరంగముయొక్క యు యాత్మవ్యక్తిలోనికి నితరలోకస్థితుల వ్యక్తిలోనికిఁ బోరఁబడుటే. నిద్రించునప్పుడుగాని దివ్యస్థితినప్పుడుగాని మూర్ఛనొందియుండినప్పుడుకాని చచ్చినప్పుడుగాని యింకనేయితరస్థితియందుగాని బహిరంగము తెలియకుండ యోచనలో మునిగియున్నప్పటివ్యక్తిశూన్యతకన్న నెక్కుడు వ్యక్తిశూన్యతఁ బొందలేము. యోగమందు కొంచము వృద్ధి చేసిన ప్రతిమనుజునకిది మొదటి విషయము. అతని యనుభవమందు ప్రతిహాంశములలో గుణపడుటచేఁ గష్టమనితోచును. స్థితియు స్థితియొక్క దుఃఖము కలసియుండవని తెలుసుకొనుట యంతకన్నఁ గష్టసాధ్యమైయున్నది. కష్టము దుఃఖము బాధ యని దేనిని మనము పిలుచుచున్నామో యది స్థిత్యాసనముయొక్క బహిరంగరంగమైయున్నది. ఈతరంగము వెలికి విస్తారముగాఁ గనుపించు విషయముల మానసికానుభవమందుఁ బొందుపరచుచున్నది. మన వ్యష్టిత్వమందుఁగల యసత్యస్వీకారము గారడీవలన నట్లగుచున్నది. అది మనస్థితి కాదు. భిన్నమగు నాటకకలము. మన యాత్మస్థితియనఁబడు యనంతసముద్రముచే నటునిటు కొట్టుకొనఁబడు జ్ఞానశక్తియొ

క్క కళంకమగు నొకశాఖ. ఇది తెలుసుకొనుటకు మనము వెలి యలవాట్లయందు మునిగియుండుట మానవలెను. మనమానసికము చేయు గారడిచిత్రముల విడనవలయును. లోనికిదిగి వానిని విడిచి పెట్టునప్పుడవి యెంతచులకనైనవో, యెంతబలహీనమైనవో, లోతు కుదిగని యెంత సైపోట్లోయని యాశ్చర్యమునొందుదుము. మనము నిజ స్థితిని దెలుసుకొనవలెను. నిజవ్యక్తిని దెలుసుకొనవలెను. స్థితివ్యక్తుల యొక్క నిజానుభవమును దెలుసుకొనవలెను. అదే సత్. అదే చిత్. అదే యానందము.

దివ్యజ్ఞానమనఁబడు చిత్తము మనమానసిక యాత్మీయవ్యక్తి కాదు. ఆవ్యక్తి రూపముగాను బంధింపఁబడిన యాధోవిధానముగాను మనకుఁ దోచుచున్నది. మనమువృద్ధిపొందిన మనలోని వస్తువులలోని జీవత్వమును దెలుసుకొన్నప్పుడు వృక్షజీవములలోను, లోహముల లో నణువులలోను విద్యుచ్ఛక్తిలోను స్థూలములగు నంగీకరింపబడిన సమస్తవస్తువులలోను వ్యక్తికలదని మనము తెలుసుకొందుము. అది మానసికవిధానముకన్న నెక్కువహీనమైనది యెక్కువ బంధింపఁబడినది సర్వవిధములకాదని తెలుసుకొందుము. అంతేగాక యనేక యచేతనయాకారములందది పైకి తక్కువయాంవిర్భావము కలదైన నెక్కువతీవ్రమైనదిగాను వేగముగలదిగానుఁ బూర్ణమైనదిగాను గనుపించునుగాని యదిసహితమా యన్నమయ ప్రాణమయ జ్ఞానము సహితము చిత్తుతోఁ బోల్చినప్పుడు హీనమైన బంధింపఁబడిన రూపవిధానముగాఁ గనుపించును. హీనమగు యాజ్ఞానవిధానములు విభజించవీలులేని యొకతక్కువస్థితులయందని వ్యక్తిపదార్థమైయున్నవి (conscious stuff). మనయందు సహితము మన యంతర్వ్యక్త స్థితియందుఁ గేవల మచేతనమగు స్థూలప్రకృతికార్యమువంటి కార్య

ము జరుగుచున్నది. వృక్షజీవితమువంటి కార్యముకూడ జరుగుచున్నది. మృగజాతివంటి కార్యముసహితము జరుగుచున్నది. ఇవన్నియు మన వివేకజ్ఞానముచే యోచనచే వశపరచుకొనఁబడి నియమింపఁబడినవి. కాబట్టి యీయవస్థలు మనకు స్వస్థముగాలేవు. మనలోని యీభాగము లేమిచేయుచున్నవో వాని నిజకార్యములఁ గనిపెట్టలేకున్నాము. వివేకజ్ఞానయోచనలముందు వానికి విలువలు కనుపించుటలేదు. కాని మనలోఁ బ్రత్యేకము మృగముగలదు. ప్రత్యేకము మానవముసహితము కలదు. యోచనావిరహితమై వివేకశూన్యమగు స్వాభావికమగుయలవాటు ప్రేరేపణయున్నది (Instinct). అలవాటనుభవమును విచారించి పైస్థితిలోని శేషాంశములతోఁ బొందుపరచి వశముచేసుకొని యుపయోగించి సామగ్ర్యగస్థితిసహితమున్నది. మనుజునిలోని మృగము మన మానవస్థితికంటె క్రిందిస్థితులలోకల్ల నుత్తమమైనది. దానిక్రింద మృగస్థితికన్న హీనమగు ప్రాణమయస్థితి కలదు. అది స్వాభావికమగు ప్రేరేపణ (instinct) యలవాటువలనఁ బనిచేయునే కాని దానిముందుండు జ్ఞానములోపలి కాకర్షింపఁబడినది. దీనికన్నలోతగు ప్రాణమయముకంటె హీనమగుస్థితి కలదు. యోగమిమ్మనస్థితియు పాధారమగు యాత్మజ్ఞానానుభవమందు వృక్షజంతుసకలస్థావరదేహములకు సహితము జ్ఞానమున్నదని మనకుఁ దెలియవచ్చును. దానికి స్వకీయమగు వృత్తులు ప్రేరేపణలు యలవాట్లుకలవు. మన యితరస్థితులకన్న వేరై వానిని యాడించి తనకార్యములనే చేసుకొనఁజాలిన విధముసహితము కలదు. కాని యదియంతరస్థమై పనిచేయుచున్నది. మనలోని పోరాటమునకుఁ గారణమీవివిధస్థితుల సమ్మేళనము. పరస్పరకార్యములయున్నది. ఈలోకమందు మనుష్యుఁడు క్రమసృష్టిచే నేర్పడినాఁడు (evolution)

వానియందన్నమయ ప్రాణమయస్థితులు మొదలుకొని తానిప్పుడై యున్న మనోమయస్థితివరకుఁగల సమస్త క్రమసృష్టిని దనలోఁ గలిగియున్నాఁడు.

ఈక్రమసృష్టి నిజముగ క్రమావిర్భావమే (manifestation). మనలోఁ గ్రింది యీహీనస్థితులెట్లున్నవో యట్లు మన మానసస్థితికిఁ బైన యద్భుతమగు సమానావస్థలు సహితముగలవు. వానియందుఁ జిత్తస్థిత్యావశ్యకమగు బ్రహ్మాండజ్ఞానప్రకాశము వేరువిధమగు స్థితులఁ బొందుచున్నది. వేరువిధానములతోఁ బనిచేయుచున్నది. మఱియొకవిధమైన క్రియాసామర్థ్యముండుచున్నది. మనస్సునకుఁ బైన సత్యలోకమున్నదని వేదఋషులు కనిపెట్టిరి. అది స్వయంజ్ఞప్తిప్రకాశములు కలది. మన యింద్రియానుభవ మృగస్పర్ధానముల వశపరచుకొని వానిని వివేకనీతిమార్గానుసారముగా నడిపించుటకెట్లు మన వివేకచిత్తముల నుపయోగించుచుంటిమో యట్లు యీసత్యస్థితి మన మనస్సును ప్రేరేపణల నిచ్ఛను వివేకమును వశపరచుకొని తన సత్యానుసారముగా నడిపించుచున్నది. అచ్చట పొరపాటుయుండదు. స్వభావసిద్ధమగు స్వాధీనమే యుండును. చిత్తమునకును వివేకమునకును పోరాటయుండదు. ప్రేరేపణకును యలవాటునకును విరోధముండదు. కామమునకు ననుభవమునకుఁ గొట్లాటయుండదు. భావమునకును నిజతత్వమునకును శత్రుత్వములేదు. సమస్తమును సమరసమై పరస్పరకార్యమై యుత్పత్తియందును వృద్ధియందును కార్యకరణమందు నైక్యభావమొందియుండును. ఈలోకమునకు, (స్థితికి) పైన నితర లోకస్థితులుగలవు. అవి యీసత్యలోకద్వారమునఁ బొందవలసినవి. వానియందు నిజమగుచిత్తే వెల్లడగుచున్నది. ఆచిత్తే భూతములకు మొదటి యుత్పత్తిస్థానము. ఇచ్చటి వివిధరూపానుభవములకు వివిధ

వ్యక్తులకు ముఖ్యపరిపూర్ణత్వము. అచ్చట మనచిత్తము, మొదలగు స్పర్శము శక్తులు సామర్థ్యము అనుభవవిధానములు సమరసమొంది యైక్యమైయుండుటేగాక యద్వితీయమగు జ్ఞానస్థితి యద్వితీయమగు జ్ఞానశక్తియగుచున్నవి. ఈచిత్తే సత్యలోకమందూర్ధ్వ మానసముగా మారుచున్నది. మానసికస్థితియందు వివేకము చిత్తము రాగాదులు స్పర్శముగా సత్యోస్థితులయందు వ్యక్తిశూన్యమగు శక్తియొక్క యా ప్రాణమయాన్నమయ ప్రేరేపణల నలవాట్లు వృత్తులుగా మారుచున్నవి. సమస్తము సత్తేగనుక సమస్తము చిత్తేయగుచున్నది. సమస్తము మొదటస్థితియొక్క వివిధవిధానమేగనుక సమస్తము మునటి జ్ఞానమొక్క వివిధవిధానమగుచున్నది. మనము చిత్తును గనుగొని చూచి తెలుసుకొన్నప్పుడు దానిసారము నందెదము. (అనగా) నాత్మస్థితియొక్క సంతోషమని తెలుసుకొందుము. ఆత్మను స్వాధీనము చేసుకొనుటయనగా నాత్మానందమునొందుటే. ఆత్మ స్వాధీనము చేసుకొననందుటయనగా స్థిత్యానందముకొఱకింకను బ్రయత్నించుటే. చిత్తు నిత్యము తన స్వకీయాత్మానందము కలిగియున్నది. చిత్తు స్థితికి గారణమగు సర్వవ్యాపక జ్ఞానపదార్థమేగనుక సర్వవ్యాపక జ్ఞానస్థితియందు వ్యక్తితోనున్న యాత్మానందము స్వాధీనమగుచుండును. దేవుడు సమస్తగుణములందు లేక గుణరహిత్యమం దావిర్భవించనీ మానుషత్వమందు లేక యమానుషత్వమందావిర్భవించనీ యన్నిటిని లోనికిద్చుకొనుచున్న యద్వితీయమందు లేక బహుత్వమునందుచున్న యద్వితీయమందావిర్భవించనీ, యతఁడు సచ్చిదానందుఁడు. గనుక సదా స్వకీయానందము (self bliss) సర్వానందము (all bliss) కలిగియున్నాఁడు. మనము సహితము నిజాత్మయందును బ్రహ్మాండమందును మన నిజస్వరూపమెరిగి స్వాధీనముచేసికొనుట

నిజతత్వమందును బ్రహ్మాండమందున్న యానందము కనిపెట్టుచో స్వకీయానంద సమస్తానందములఁ గనిపెట్టుచో. సమష్టియనగా నిజతత్వముయొక్క స్థితిప్రవాహమే; అది యెచ్చటనైనను భావమును నావిర్భవించినను నచ్చట నిజతత్వజ్ఞాన (essential conciousness) ముండక తీరదు. కాబట్టి యచ్చట నిజతత్వానంద (essential delight) ముండకతప్పదు.

వ్యష్టిజీవుఁడు తనయొక్క నిజస్వభావము కలిగియుండలేదు. తన యనుభవముయొక్క నిజస్వభావమెఱుగఁడు. కారణమేమనగా నతఁడు నిజతత్వమునకును (essential) బ్రహ్మాండమునకును (universal) వేరగుచున్నాఁడు. అతఁడు ప్రత్యేకప్రమాణములతో ముఖ్యముకాని రూపవిధానములతోఁ బ్రత్యేకయుపాధులతో నేకీభావమొందుచున్నాఁడు. అట్లతఁడు తనమనస్సును దేహమును ప్రాణప్రవాహమును తన నిజతత్వమని తలచుచున్నాఁడు. వీని కాన్యత్వమిచ్చి సర్వముతోను సర్వము దేనియొక్క యభివ్యక్తియో దానితోను విరోధించుచున్నాఁడు. ప్రపంచమందు పూనుకొని శ్రేష్ఠమునదానికొఱకుఁ బ్రయత్నించుట మంచిదేకాని సర్వమునకు వ్యతిరేకముగా సర్వములో నాకర్షణముకొఱకుఁ బాటుపడుటతప్పు. ఈశకలమును లేక యీ యనుభవ శకలసముదాయమును దనచేనిర్మింపఁబడిన మానసికస్థానమునఁ గడు మానసిక యహంకారమునకుచుట్టు దిర్గుచున్నాఁడు. అదే తాననుచున్నాఁడు. ఈయహంకారమును సేవించుచున్నాఁడు. విపులమగు మహోన్నతునికొఱకు జీవించక యీ యహంకారముకొఱకు జీవించుచున్నాఁడు. ఇదే యసత్యమందు జీవించుట. ఇది నిజమగు యాత్మకాదు. ఇది యహంకారముకొఱకు జీవయాత్రనడుపుటకాని దేవునికొఱకు జీవించుటకాదు. ఈపతనమేల

కలిగెనో ప్రయోజనముకొఱ కేర్పడెనో యది సాంఖ్యసంబంధమగు విషయము. కాని యోగమునకు సంబంధించిన విషయమంతగా కాదు. మనము ముఖ్యముగా గ్రహింపవలసినది యేదియనగా వ్యష్టియాత్మవిభాగమువల్ల వ్యష్టత్వము వచ్చినదనియు, వ్యష్టివలన నిజతత్వమును దెలియజాలకున్నామనియు గాబట్టి మానసస్థూలశరీరములందజ్ఞానమునర్ధనే దుఃఖమునకు వశులై యున్నామనియు గ్రహించవలెను. ఐక్యతలేకుండుటే యిందులకు ముఖ్యకారణము. ఐక్యత తిరిగిపొందుటే. రాజమార్గము సర్వముతో నేకత్వము సర్వము దేనిని వెల్లడించుచున్నదో దానితో నేకత్వము. మనము మనయొక్క నిజస్వరూపమును సమస్తముయొక్క నిజస్వరూపమును దెలుసుకొనవలెను. నిజస్వరూపమును దెలుసుకొనుటే సచ్చిదానందమును దెలుసుకొనుట.

యోగసంకలనము.

25 అధ్యాయము.

మానసికపురుషునకుంగల చిక్కులు.

The difficulties of mental Being.

జ్ఞానయోగమార్గమందలి స్థితిని మనము సమీక్షించితిమి. మనోప్రాణ స్థూలములకు పైని శుద్ధస్థితి శుద్ధాత్మ తెలుసుకొనుటయే యోగమునకు ముఖ్యమని మొదట ప్రారంభించితిమి. ఇప్పుడు మనకది చాలదనియు బ్రహ్మమును దాని తత్త్వవిధానములందు ముఖ్యముగా దాని త్రివిధాత్మకసత్యమగు సచ్చిదానందముగా సహితము తెలుసుకొనవలెనని స్థిరపరచితిమి. ఆత్మసత్యము బ్రహ్మము యొక్క సత్యము శుద్ధమగు స్థితిమాత్రమే గాక యాస్థితివలనను కలిగిన శుద్ధజ్ఞానానందములై యున్నది.

ఇంతేగాక యాత్మలేక సచ్చిదానందమును తెలుసుకొనుట రెండు విధములై యున్నది. ఒకటి నిష్క్రియప్రశాంతత్వము. ఆత్మలీనము. ఆత్మసంతుష్టిగల స్థితిజ్ఞానానందము పురుషసామ్యమై గుణావి

లాసరహితమై యనంతబ్రహ్మాండమునుండి వైదొలఁగి నిర్గుణస్థలో దానిఁగాంచుచు నందు పాలుగొనకుండుట. రెండవది యాస్తిక జ్ఞానసంపదమే పరిపూర్ణ స్వతంత్రమై యఖండప్రకాశముతోఁ బనిచేయుచు నిత్యమగు యాత్మసాగరమునుండి యనంత సూక్ష్మతరంగములయందుఁ బ్రవహించుట. విశాలమై సమానమగు పూర్ణమహాసత్యమునుండి పూర్ణసత్యావకాశము తనలో ధరించునట్టియు, బ్రహ్మాండముయొక్క యనంతమైన విస్తీర్ణమును సంగములేకఁ బొందియు, విడదీయశక్యము కానియేకాంతములేనట్టియు నుత్తమపురుషుని తాను ధరించునట్టి యీబ్రహ్మాండమునకు యాధారభూతుని. అతఁడు దానినంటఁడని దానిని స్వతంత్రుఁడై పాలించునుగాని దానిచే బంధింపబడఁడని. మతములచే నిర్మింపఁబడిన సగుణదేవుఁడు (personal god) అతఁడు కాఁడు. వేదాంతుల సగుణబ్రహ్మము (Qualified Brahman) యితఁడు కాఁడు. ఇతనియందు మానుషమమానుషము (personal and impersonal) సగుణము నిర్గుణము (quality and non quality) సమానముగనుండునవి. తన స్వస్వరూపమునుండి వెలువడినది తన యావిర్భావముకొఱకై వెంటనే వినియోగించునట్టి యతీంద్రుఁడతఁడు. పూర్ణయోగబోధకుఁడు గ్రహించవలసిన విషయమిదే. ఇయ్యది సత్యమనునట్లు నాడుగా మనోప్రాణ సూక్ష్మములనుండి వైశ్వానరులయందు సృష్టి యాత్మశుద్ధపరిణామతత్త్వమునకు వెళ్ళుటకు యోగాభ్యాసమును సంపాదించుటకు మూలమని మనకుఁ దెలియుచున్నది. కాని యాసాధనము మనయోగమునకు చాలదు. సర్వాలింగనమునకుందు నాలియొకవిధానము కావలెను. మనము బహిరంగమునుండి బ్రహ్మాండవిస్తారమునుండి వైదొలఁగి యాత్మస్థితికి, యాత్మజ్ఞానబ్రహ్మమునకు జేరినట్లుగానే ప్రాణమూలముల సర్వాలింగన సామర్థ్యముగల బ్రి

హ్మముయొక్క యాత్మస్థితి జ్ఞానానందములతో నింపవలెను. ప్రపంచవిలాసముతో సంబంధములేని శుద్ధమగు యాత్మస్థితిని పొందుటే గాక సమస్తస్థితిని మనదనే పొందవలెను. కాలస్థానముల యెల్లలకు దూరమై యవకాశశూన్యమగు ననంతజ్ఞానము మనమని తెలుసుకొనుటేగాక జ్ఞానముయొక్క బహిఃప్రవాహములతో నేకము కావలెను. కాలములయందు దానిని నిర్మాణశక్తితో నేకము కావలెను. అగాధమగు శాంతిప్రశాంతముల నొందుటేగాక సమస్తవస్తువులయందు స్వేచ్ఛగల యనంతానందము నొందగలిగియుండవలెను. సచ్చిదానందబ్రహ్మనుదిగాని శుద్ధశాంతత్వముకాదు.

ఊర్ధ్వమానసస్థితికి సులభముగా మనమెక్కగలిగిన, భద్రముగా నచ్చటనుండగలిగిన, ప్రపంచమును స్వగృహస్థలిని తెలుసుకొనంజాలిన, జ్ఞానమును తన్ను తెలుసుకొనగలిగిన జ్ఞానానుభవమును నివృత్తి ప్రవృత్తివిధానములం దెలుసుకొనంజాలినయట్టి వ్యక్తిని చిక్కులపెట్టదు. కాని మనుజుఁడు మానసికుఁడుగాని యూర్ధ్వమానసికుఁడింకను కాలేదు. ఊర్ధ్వమానసస్థితులనుండి యెట్టి సహాయమువచ్చునో దానితో మానసముద్వారా జ్ఞానముకొఱకుఁ దన్ను తెలుసుకొనుటకుఁ బ్రయత్నించవలసినవాఁడు. ప్రత్యేకమున మనకుఁ దెలియవచ్చుచున్న మనస్థితిస్వభావము కాబట్టి మన యోగస్వభావము కొన్నిహద్దుల చిక్కులఁ దెచ్చిపెట్టుచున్నది. అది దైవసహాయమువల్లను లేక యెడతెగని యభ్యాసమువల్లను నిజమునకీ రెంటివల్లను జయింపఁబడుచున్నది. పరిపూర్ణజ్ఞానానుభవమునకుఁ బరిపూర్ణస్థితి సంప్రాప్తిఁగల యీచిక్కుల ముందుగాఁ జెప్పవలసియున్నది.

మానసికస్థితి విజ్ఞానస్థితియనునవి మానవస్థితి నిర్మాణమందు వేరువేరగు రెండులోకములు. ఒకటి యుత్తమమగు దివ్యము. రెం

డవది యు [illegible] మానసము. [illegible] దానికి యసం [illegible] యసంతోజ్ఞాన [illegible] గ్రహించి [illegible] దానిచేయఁ గల యు [illegible] యసం [illegible] యును [illegible] ములు దానికినాలుగు [illegible] డవదానికి మనోమయ [illegible] మయ [illegible] స్థమయములను [illegible] మానవవిషయములు [illegible] మట్టునే రెండు [illegible] గనుపించును. రెంటికి సంబంధము లేని [illegible] కానుపించును. [illegible] మానవుఁడు [illegible] లసలు [illegible] జీవితము. అది మరణము. నిత్యత్వము [illegible] పాటుపడుచున్న [illegible] చుచున్న [illegible] యతీతమగు [illegible] జ్ఞానము మానవ [illegible] పరిణామములకు [illegible] శరీర [illegible] సహాంగారము [illegible] పఁబడినది. ఇతరస్థలములకును దేహములకు సహాంగారములకును [illegible] కుఁగల సంబంధముల [illegible] మూలచే [illegible] పెట్టునది. [illegible] ము. మానవుఁడు మనోశరీర [illegible] కుఁ బ్రియ [illegible] చున్నది. కాని సంతోషము [illegible] గాంచు చున్నది. [illegible] గ్రహించు [illegible] జ్ఞానము. [illegible] చేయఁగల [illegible] నుఁడు [illegible] కొనుటచే జ్ఞానము [illegible] జ్ఞానముయొక్క [illegible] లక్షణ [illegible]

యున్నది. భిన్నమై విభజింపఁబడిన జ్ఞానవిధానము ననుసరించినట్టి భిన్నమై విభజింపఁబడు చిత్తపరిశ్రమవలన నివిభులత్వమును బొందు చున్నది. ద్వైవికమైక్యముపై స్థాపింపఁబడుచున్నది. అతీతత్వములకు వస్తుసమూహములకు బ్రిభిన్నయున్నది. మానుషము భిన్నమగు బహుళత్వముపై నేర్పడుచున్నది. విభాగశకలత్వ నమస్త్రభిన్నమైక్యము లకుఁ బ్రిభిన్నమైనను దాస్యమును బొందినది. ఈ సంకోచమున్ననొక తెర, గడియ,కలదు. అది ద్వైవికమును బొందనివ్వకుండుటే కాక తెలుసు కొననివ్వదు.

కాబట్టి మానసస్థితి ద్వైవికమును దెలుసుకొని యుండియుగుటకుఁ బ్రియత్నించినప్పుడు యీ తెరను దీసివేసి యీగడియ నెత్తవలసి యున్నది. ఇట్టికష్టమగు ప్రియత్నమందు నెరవేరినప్పుడు ద్వైవము ను దనకు చాలాపైవానిగాఁ దలచుచున్నది. తన హీనస్థితినుండి దా నిస్థితికిఁ దానెక్కవలసినదనిగాని లేక నది తన హీనస్థితికి దిగవలసిన దనిగాని తలచుచున్నది. ద్వైవికమును మిక్కిలి యుత్తమస్థితిగా భావిం చి మహోన్నతలోకముగాఁ దలచుచున్నది. దాని భావజ్ఞానానుసా రము స్వర్గములేక (సత్) నిర్వాణమని భావించుచున్నది. తనకన్న వేరగువానిగా లేక ప్రిస్తుతము తనకన్న వేరుగానున్న యేదోయొక పేరుతో ద్వైవమని పిలచుచున్నది. పౌరుషేయమనిగాని పౌరుష శూన్యమనిగాని సగుణమనిగాని నిర్గుణమనిగాని నిశ్చలక్రియాశూన్య మగు శక్తియనిగాని క్రియాభరితుఁడై పనిచేయుచున్న ప్రభువు యు పకారియనిగాని తన భావజ్ఞానములననుసరించి తలచుచున్నది. లేక దానిని యుత్తమసత్యమనిన్ని యీ యసంపూర్తిస్థితి దాని ప్రతిబిం బమనిన్ని తలచి బ్రహ్మమని యాత్మయని పిలచుచున్నది. తన భావ జ్ఞానముల ననుసరించి స్థితి స్థితిశూన్యము లేక నిహార్ శక్తి యవ్యక్త మని వివిధనామములనిడుచున్నది.

సచ్చిదానందుని మనస్సుచే గ్రహింపఁ బ్రయత్నించినపుడా మనకీ ముదటిచిక్కు రావచ్చును. అంత్యమగు సంతోషానుభవముగలిగి మనస్సు సున్నదానిగా భావింతుము. ఈయానందస్థితిగలదు. దానిని గ్రహించిన మానసపురుషునికంటె వేఱులను చెప్పఁగను. మనము దానివరకె త్తఁబడఁజాలము. దానిని మనస్థితికి దింపఁజాలము. అట్లు జరిగిన మనస్థితియొక్క ప్రపంచస్థితియొక్క మనయనుభవము దాని యానందభరిత యనంతత్వమేయగును. ఈగొప్పమహత్తులేని యభాసతమగుజ్ఞానము కల్గినలదు. కాని మన జ్ఞానముశక్తి దానికి వెలిగానుండును. దానిలోయున్నను స్వల్పమైయు అప్రమాదహీనత్వము సంపూర్ణమై ప్రపంచవిషయము లసంగమై యుండును. అనుమానించు యోగా గొప్పవస్తువుతోఁ బోలుగొన సమర్థతలేనిదిగా నుండును. ఈయనంతమగు శుద్ధమగు నానందముకలదు. కాని మనస్థితి సీమాస్వభావమునొక్క సుఖదుఃఖములకు వశమైయున్నది. దివ్యసంకల్పితమగు మంగవ్యక్తియందుఁ బనిచేయుచున్నది. ఈపరిపూర్ణజ్ఞానము చిత్తము కలదు. కాని మనజ్ఞానము విశ్వాసమగు మానసికజ్ఞానము. దేనిని తోఁ బోలుకొనఁజాలనట్టియు, దానితో నేకము కాఁజాలనట్టియు, గుంటి చిత్తమైయున్నది. ఎంతకాలము మానసమాత్రస్థితియందు శుద్ధమగునావేశము కలిగియుండునో యంతకాలము మనకంటె వేఱైయుండును. కాని మనస్థితిని మనవ్యక్తినిదించినచో మనము దానియందే పడిపోదుము. అది యదృశ్యమగును. లేక దూరమగును. అగ్రాహ్యమగును. దేవత్వమును విడచిపోవును. దివ్యత్వస్థితి యదృశ్యమగును. మనము తిరిగి మానవస్థితియొక్క యాల్పత్వమునకుఁ బ్రవేశింతుము.

ఏదోవిధముగా నీయంతరాయమునకు వంతెన వేయవలెను. మానసపురుషునకిచ్చట రెండు సదుపాయములుగలవు. ఒకసదుపాయ

మేమనఁగా గాఢనిద్రనుండి మేల్కొనఁగ స్వప్నావస్థను ప్రయత్నముచే మానసికములోనుండి యథార్థములోనికిఁ బ్రవేశించుట. ఈప్రయత్నమందు మానసము నశింపక నిలువవలెను. మఱియొకదానిలో లయము కావలెను. తాత్కాలికముగానైనను స్థిరముగానైనను జన్మించి పోగొట్టుకొనవలెను. నవమానసికలోనికిఁ బ్రవేశించవలెను. ఈపోరాటమునందు రాజయోగము మొదలగు యితరయోగములు వేరొకవిధముగను నిర్మాణార్థకమైన యావశ్యకత కల్పించుచున్నవి. ఈసమయమందు మానసము సాధారణ ప్రయోజనములు వ్యాపారములనుండి విడిపోవలెను. మొదట బహిరంగవ్యాపారస్థితి జ్ఞానమునుండి యంతరంగ మానసవ్యాపారమునుండి వేరుపోవలెను. ఇట్టి యంతరస్థితియందు మానస మాత్మసత్యముయొక్క గాని దాని విస్తృతులయొక్క గాని యనేక జ్ఞానములఁ బొందవచ్చును. కాని లక్ష్యమేమనఁగా బూర్తిగా సమానసక్తమొందుట. మనోజ్ఞానమునకుఁ బైకిపోయి జేరియుండు మానస చిహ్నములఁ జేయుచున్నవో యట్టి పూర్ణసమాధిలోఁ బ్రవేశించుట. కాని యట్టి జ్ఞానస్థితి కొందరికే కలుగును. అప్పటినుండి యోగులు తిరిగిరాఁజాలరు.

మానసవ్యక్తి మానసికపురుషుని జాగ్రదవస్థగనుక ప్రాకృతముగా మన జాగ్రత్తను యంతరమనస్సును విడువక సాధారణముగా మఱియొక దానియందది ప్రవేశించదనుట స్పష్టము. ఇదే యోగనిద్రకుఁగల యావశ్యకత. కాని యీనిద్రయందే తెగక నిల్వనుండఁజాలదు. ఎవఁడైనను పెద్దకాలమందుండుటకు పట్టుదలతోఁ బనిచేసినయెడల స్థూలజీవితమునకు సంబంధించిన యవసరములనిద్రను మేల్కొలుపవచ్చును. మానసికజ్ఞానము తిరిగివచ్చినయెడల యథాస్థితిని

తిరిగి పొందుచున్నారు. కాబట్టి పూర్తిగా నిర్వాహిత్యము మాన
సికజీవితములోనుండి సైతికపోట స్థూలమును స్థూలజీవితమును పూ
ర్తిగావిడువవలె గలుగవని చెప్పుచున్నారు. ఈవిధానమునుసరించిన
యోగికివ్వబడిన లక్ష్యమేమనగా తను స్థూలగతికమగు మానవ
సస్థితిని పూర్తిగావిడుచుట, ప్రపంచమునుండి పూర్తిగా వైదొలగు
ట, మిక్కిలి గాఢమగు యేకాగ్రతగల సమాధిలోనికి ప్రవే
శించుట, తుదకాయంతరస్థితియందే శరీరమునువిడిచి యుక్తస్థితి
లోనికి వెళ్లిపోవుట. మనస్సునకు నాశ్రయమగు యీ ఇహకారంగ కా
రణమ్యమునబట్టియే యనేకమతములు ప్రపంచమును నిషేధించి
పై స్వర్గము నిర్వాణము మొదలగువానికై యత్నించుచున్నవి.

ఇట్టిసందర్భములో ప్రశ్నము నక్కై ప్రయత్నించు మానవజీవితా
గ్రసవస్థయందేమిచేయవలెను ? ఈజాగ్రదావస్థ మనోవికారముల కీ
స్వాధీనమైనయెడల దుఃఖము భయము కోపము క్రోధమూలకమగునవ
కోరికలకే వశమైయున్నయెడల శరీరమును త్యజించునపుడు మానసి
కపురుషుని యోగనిద్రయందే కాక తను భావించినమానవుత్రిముని
పునరావృత్తిలేకుండ జీవుడుత్తమస్థితిని పొందునని చెప్పుట యుక్తము
ముకాదు. ఎందుచేతననగా మనుజుని సాధారణవ్యక్తిభాగములు గొ
లు (Chain) సని చెప్పనిగ్నప్రవాహమునకు వశమైయున్నవి. ఆటి
యింకను శక్తులు బుట్టుచున్నది. ఆశక్తులు పునర్జన్మకారణమై జీవ
త్వమునుండి తిరిగి శక్తులనుసృజించు మానసికస్థితి సంబంధించియున్న
వి. మఱియొక విషయమేమనగా స్థిరపడుచునట్టి వ్యక్తి (conscious-
ness) శరీరము కాదు. శరీరము వ్యక్తియొక్క కార్యము. మనుజుడు
సదా మానసికత్వము కలవాడు. స్థూలదేహమును విడుచుట మన
స్సును విడుచుటకాదు. ప్రపంచమునువూర్చి మిక్కిలి సమకూర్చిన

జాలదు. మానసికస్థితినిగూర్చి విరోధభావము కలిగినఁజాలదు. ఇది సహిత మఖోమానసవ్యాపార మగుచున్నది. ఉత్తమబోధ యేమనగా మోక్షాపేక్షసహితము జీవుఁడు పూర్తిగా స్వీకరింపఁడు కాక పూర్వమే విడువవలసియున్నది. కాబట్టి మానసము తనస్థితినుండి విశేషస్థితులలోనికిలేవ శక్తికలిగియుండుటేగాక జాగ్రదావస్థయందు సహితము విజ్ఞానము కలిగియుండవలెను.

ఇది మానసపురుషునకుఁగల రెండవసదుపాయము కలిగించుచున్నది. మొదటిసదుపాయము తనలోనుండి దివ్యమగు మానసాతీత ప్రపంచములోనికిఁ దన్ను లేవనెత్తుటయైన, రెండవది తనలోనికి దేవునిదింపుట. అప్పుడు మానసత్వము దివ్యవిగ్రహముగా మారును. విజ్ఞానత్వమునొందును. తాను తెలుసుకొన్నదానిని తన వ్యక్తికిసంబంధించినదానిని యోచించుదానిని ప్రతిఫలించు మానసికశక్తిచే నీపని జరుగుచున్నది. మనస్సు కేవలము ప్రతిఘటించుసాధనము. దానివృత్తులేవియు స్వయముగాఁ బుట్టఁజాలవు. సాధారణముగా మనస్సు మర్త్యస్వభావమును స్థూలప్రపంచ స్థిత్యనుసారముగాఁ బనిచేయు శక్తివ్యాపారములనుఁ బ్రతిఫలించఁగలదు. కాని యది నిర్మలమై ప్రశాంతత్వమొంది సన్యాసముచే శుద్ధిచెందినప్పుడు నిర్మలమగు యద్దమందు వాయువుచే కల్లోలముచెందని నిర్మలోదకమందాకాశము ప్రతిఫలించునట్లు దీనియందు దేవుఁడు ప్రతిఫలించుచున్నాఁడు. ఇంకను మనస్సు దేవుని వశపరచుకొనలేదు. దేవుఁడు కాలేదు. కాని దేవునిచే నావహింపఁబడినది. ఈశుద్ధనిర్మలస్థితియందుండువరకు ప్రకాశమానమగు నీప్రతిబింబముచే నావహింపఁబడినది. అది క్రియారూపకమైనప్పుడు తిరిగి కల్లోలములో మర్త్యత్వములోఁ బడుచున్నది. అప్పుడు కల్లోలమర్త్యత్వములనే ప్రతిఫలించునుగాని

జీవుని ప్రతిఫలించదు. ఈ కారణమును బట్టి ప్రపంచ శాంతిత్వము మొదట బహిర్వ్యాపారశూన్యత్వము తరువాత నంతర వ్యాపారశూన్యత్వము సాధారణముగ లక్ష్యములగుచున్నవి. ఇప్పటి సహజసము జ్ఞానమార్గావలంబకునకు నొకవిధమైన మెలకువ సమాధి (waking samadhi) యుండవలెను. ఆవశ్యకములగునవి కేవల యింద్రియ ప్రతిపాదితములై యుపరితనములైన సంభవములై యుండినను. ప్రశాంతత్వముగల మానసము వానితో సంబంధము పెట్టుకొనదు. వానిఫలములం గాంక్షించదు.

ఇది పూర్ణయోగమునకుం జాలదు. దానికిం బరిపూర్ణమార్పు యుండవలెను (positive tranasfor mation). కేవలము జాగ్రత్తునందు మానసప్రశాంతత్వమే కాదు. ఆపరిపూర్ణమార్పు సాధ్యమయునదే కాని యసాధ్యము కాదు. దివ్యలోకములు మానసికజ్ఞానము కన్నం బైనున్నను వానిలోం బ్రవేశించవలెనన్న సమాధిలో మానసమును విడువవలసియున్నను, మానసపురుషస్థానము సాధారణ మానసత్వముకన్న నుత్తమమగు దివ్యలోకములుకలవు. అవి నిజదేవలోకమును దమయందు మానుషత్వానుగుణ్యముగా మార్పొందినను నావిర్భవింపం జేయంగలవు. దేవలోకానుభవమునందును వానియందు గ్రహించవచ్చును. కాని యీగ్రహింపు మానసానుగుణ్యముగ మానసరూపానుగుణ్యముగ నుండును. వృద్ధిచెందిన మానవుడు దేవమానసలోకములలోనికి జాగ్రదావస్థయందే ప్రవేశింప వచ్చును. లేక నతండు వానినుండి యనుభవ ప్రవాహమును బొందవచ్చును. ఈ ప్రవాహముననే జాగ్రత్స్థితిని వాని స్వభావములోనికి మార్చుచున్నది. ఈ యుత్తమ మానసికస్థితులు మనుజుని పరిపూర్ణత్వమునకై ర్పడిన సన్నిహితమార్గములు, గొప్పసాధనములు. అంతరస్థానములై

యున్నవి. వేదమందు వీనిని సద గృహ ధామ పానం భూమి క్షితి యని పిలచిరి.

కాని యీలోకములఁ జేరునప్పుడుగాని వానివలన ఫల మొందునప్పుడుగాని మన మానసత్వము యొక్క హద్దులు మనల వెంటాడించుచున్నవి. మొదట మనస్సు యఖండమును గొప్పక ఖండించునట్టిదై యున్నది. దాని స్వభావమంతయు నొకవస్తువుపై నిలిచి తక్కినవానిని విడచునట్టిది. గనుక సచ్చిదానందమును సమీపించు నప్పుడు దాని సత్తునందు నిలచి జ్ఞానానందముల విడిచిపెట్టుచున్నది. స్థితికి ప్రాముఖ్యత కలుగుచున్నది. అప్పుడు ప్రశాంతుఁడగు నద్వైతి యుఁడను యనుభవము కలుగుచున్నది (Monist). లేక యది చిత్తు నందు నిలిచినప్పుడు స్థితానందముల విడచుచున్నది. శక్తికి యాధిక్యత వచ్చుచున్నది. అప్పుడు శక్తియొక్క తాంత్రిక పూజకుని య నుభవము కలుగుచున్నది. లేక యానందమందు నిలిచినప్పుడు స్థితి జ్ఞానములు పోవుచున్నవి. ఆనందము ప్రబలుచున్నది. అప్పుడు బౌద్ధక నిర్వాణాన్వేషకుని యనుభవము కలుగుచున్నది. లేక యూర్ధ్వ మానసజ్ఞానచిత్త శ్రేణులనుండి మనస్సునకు తట్టునట్టి సచ్చిదానంద దముయొక్క యేదోయొక గుణముపై నిలిచినప్పుడు సచ్చిదానందము నియనంత నిర్గుణత్వముపోయి ప్రత్యేక దేవతానుభవము (Diety) కలుగుచున్నది. ఇదే వివిధమతములకుఁ గారణము. బ్రహ్మాండ స్థితిలో నుండి యెచ్చటికో తప్పించుకొనగ పోవఁ బ్రయత్నించువారి కిదిచ్చా లును. ఈవిషయములలో దేనిపైననో మనస్సునిలిపి యాస్థితనొంది జాగ్రత్తులోనే వారుకోరిన ప్రయాణఫల మొందుచున్నారు.

కాని పరిపూర్ణ యోగసాధకుఁడు వీని నన్నిటిని సమరసత్వ మొందించి సచ్చిదానందముయొక్క పూర్ణానుభవ మొందవలెను.

ఇచ్చట మనస్సునకున్న తుదికష్టమతనికి ఘటిల్లుచున్నది. ఏకత్వ బహుళత్వముల నేకకాలమునందే తనలోనుంచుకొనుటకు దానికి శక్తి లేదు. కేవలయనంతత్వమునందే యుండి నివసించుట తత్కాలమందే జ్ఞానానందస్వరూపమగు స్థితియొక్క పూర్ణానుభవ మొందుట యంత కష్టముకాదు. మనస్సు యీ యేకత్వానుభవమును బహుళత్వమునకు వ్యాపింపఁ జేయఁగలదు. అప్పుడు దానిని ప్రపంచమందాధిక్యతకలదిగాను ప్రపంచములోని ప్రతి వస్తు శక్తికార్యములందాధిక్యతకలదిగాను జూడఁగలదు. తత్కాలమందే ప్రపంచమును దనలోఁగనిపెట్టియు, సమస్తవస్తువులను బుట్టించినట్టియు సమస్తవ్యాపారముల పుట్టించునట్టియు "స్థితిజ్ఞానానందమును" దెలుసుకొనఁగలదు. నిశ్చయముగ సకల యనుభవములనన్నిటిని కలిపి క్రమమయిన సమ్మేళన మొందించఁజాలదు. కాని సచ్చిదానందమును యేకకాలమునఁ దనలో సమస్తమును బహిర్గతముగాను సమస్థమున కంతర్భూతముగాను గలిగియుండఁగలదు. కాని యీసమస్తముయొక్క తుదియనుభవము దీనితో సచ్చిదానందముగాఁ జేర్చి వస్తు శక్తి వ్యాపారరూపము లతఁడుగాక వేఱుకాదని నిగ్రహించుట మనస్సునకున్న గొప్పకష్టము. దీనిలో నేదైనను వేరుగాఁ జేయవచ్చును. ఒకదానినుండి మఱియొకదానికి మనస్సుపోనచ్చును. ఇది హీనమని యొకదానినివిడిచి యుత్తమమని మఱియొకదానిని జేరవచ్చును. విడువకుండ నన్నిటిని నేకత్వమొందించుట, త్యజించకుండ సర్వమును బూర్ణత్వమొందించుట దానికి బహుకష్టము.

యోగసంకలనము.

26 అధ్యాయము.

క్రియానిష్క్రియబ్రహ్మము.

Passive & active Brahmam.

నిజపురుషుని ప్రపంచపురుషుని బూర్ణముగాఁ దెలిసికొనుటకు మానసికపురుషునకుఁగల కష్టమునని యాత్మవృద్ధి కేర్పడిన యీక్రింది రెండు మార్గములలో నెద్దానినైనఁ దీసుకొనుచున్నది. తాను యొకలోకమునుండి మఱియొకలోకమునకుఁ బరిణమించవచ్చును. అట్టిలోకమందు నొకటితరువాత మఱియొకటి యాయాక్రమముగా నాలోకముతో నాలోకసంబంధమైనజ్ఞానజీవుఁడు (conscious soul) స్వభావజీవుఁడు (nature soul) యనఁబడు పురుషుఁడు ప్రకృతిగాఁ దెలియబడు సచ్చిదానందముతో నేకత్వ మొందవచ్చును. పై కెక్కినకొలది క్రిందిస్థితులయొక్క వ్యాపారమును దనలోనికిఁ దీసుకొనుచున్నాఁడు. ఆత్మవిపులత్వము మార్పుయను పరిణామవిధానముచే స్థూలమును దివ్యపురుషునిగాఁ జేయవచ్చును. పురాతనఋషులయొక్క విధాన

మిదిగాఁ గనఁబడుచున్నది. ఋగ్వేదమందును తైత్తిరీయోపనిషత్తునందును దీనిభిన్నములు గాన్పించుచున్నవి. కాని మఱియొకవిధముగా సత్యము సదాసరియున్నిటికన్న మనోలోకమందు శుద్ధయాత్మస్థితిజ్ఞానమొందుటకుఁ బ్రయత్నించవచ్చును. అట్టి నిరపాయమైన స్థానమునుండి తన మానసికత్వానుగుణ్యముగ నాత్మస్థితి సర్వస్థితులెట్లగుచున్నదో జ్ఞానదృష్టిచేఁ దెలుసుకొనవచ్చును. అజ్ఞానమందు జరుగు పరిణామవృద్ధికి సంబంధించిన చిన్నరూపమగు యహంకారవ్యక్తిలోనికి దిగకుండనే యిట్లగుచున్నది. ఈవిధమున బ్రహ్మాండస్థితియందు సచ్చిదానందుని విజ్ఞానమొందిన మానసికపురుషునిగా భావించును. అంతట శుద్ధవిజ్ఞానస్థితియగు నూర్ధ్వమానసలోకమున కెక్కవచ్చును. ఈరెండవవిధానముయొక్క సోపానముల జ్ఞానమార్గాన్వేషకున కిప్పుడు నిరూపించెదము.

నేనను నహంకారము తాను మానసముతోను బ్రాణముతోను దేహముతో నాత్మయొక్క వివిధయేకీభావములనుండి వైదొలగు శక్తిసాధకుఁడు బొందినప్పుడు వాఁడభిన్నము ప్రశాంతము క్రియాశూన్యము ప్రపంచకార్యముచే నబాధ్యమగు శుద్ధనిశ్శబ్దాత్మవ్యక్తస్థితిని జ్ఞానముచేఁ దెలుసుకొనుచున్నాఁడు. ఇట్టి యాత్మకుఁ బ్రపంచముతో సంబంధమిట్టిదనగా నివృత్తిపాతముగల సాక్షివంటిది. ప్రపంచకార్యముల కంటని, వానిచే బాధింపఁబడని, వానిలోఁ జిక్కని ద్రష్టవంటిది. ఈజ్ఞానస్థితిని యింతగొంచముఁ బలపరచినయడలఁ బ్రపంచమాత్మకుఁ గడుదూరమై కాన్పించుచున్నది. ప్రపంచములోనున్న సమస్తమొక యర్థమందాయాత్మ యందున్నది. కాని యాసమస్త మందాత్మ జ్ఞానమునకుఁ దోచుటలేదు. ఆస్థితియందున్నట్లు కనుపించుటలేదు. కాబట్టి స్వప్నము భ్రమయని పిలువఁబడిన

ది. వెలిగానున్న యీయాత్మసత్యస్థితి యసంగమొక్క కేవలమాత్మగాఁ తెలుసుకొనవచ్చును. ఆత్మానుభానము లోనను భానమునహితము దానిలో లీనమైయుండవచ్చును. అప్పుడది మనస్సునకు మాత్రము తెలుసుకొనశక్యముగాని దగుచున్నది. మానసవర్గకిఁ దెలియఁబడ కుండుటచేఁ బ్రపంచస్థితితో నెట్టిసంబంధము వ్యవహారము దానికి సాధ్యముకానట్లు కనుపించుచున్నది. మానసికవ్యాపారమునకు నిరాకారశూన్యము ప్రపంచములోని వస్తుశూన్యములయ్యు యాదిసత్యమునితో చుచున్నది. ఆయతీతమునైవునకింక నేకాగ్రముగాఁ బ్రయాణము చేసినయెడల మానసస్థితిని ప్రపంచస్థితిని పూర్తిగాఁ గోలుపోదుము. అవ్యక్తములోఁ జేరిపోవుట సంభవించును.

పరిపూర్ణజ్ఞానయోగము ప్రపంచస్థితిలోనికిఁ దిగిరమ్మనుచున్నది. దాని మొదటి సోపానము: యాత్మ సర్వముగాఁ దెలుసుకొన మనుచున్నది. (సర్వంబ్రహ్మ). మొదట యాత్మస్థితినై మనస్సునిలిపి మానసేంద్రియములకందోచు సమస్తము జ్ఞానమందివ్వాను మనస్సై యున్న శుద్ధాత్మయందుండు వస్త్వాకారములని తెలుసుకొనవలెను. ఈశుద్ధాత్మస్వరూపము మనోవ్యక్తిని నామరూపములుగా సర్వము దేనియందుగలదో యట్టి యనంతసత్యత్వముగాఁ దోచుచున్నది. కేవలము యాసత్యముగాను స్వప్రయత్నముగాను భ్రమగాను గాక జ్ఞానముచే సృష్టింపఁబడినదిగాను గ్రహింపఁబడునదిగాను వస్తువుగాక పోయినను సూత్మముగాఁ దోచునదైయున్నది. ఇట్టిజ్ఞానసమత్వమందు సమస్తము స్వప్నముగాఁ గాక నిశ్శబ్దనిష్క్రియపరిశాంతత్వములు గలసాక్షియగుయాత్మయందు బొమ్మలాటగాఁ దోచును. మనయొక్క స్థితివికారము యావిధానములోని భాగమే. ఇతర రూపములతోఁ బాటు మనోదేహములయొక్క జడరూపమే (machanical). ఇతర

నామములతోఁ బాటు మనము తనంతటఁ దానాత్మయందు సంచరించుచున్న నామము. ప్రేరణము నొక్క క్రియారూపమగు జ్ఞానము మానవ్యక్తికి నిస్థితియందుఁ దోఁచుటలేదు. యోచన స్థిమితముంచింపఁబడినది. కాబట్టి మనజ్ఞానము పూర్ణముగా స్థిమితముండుటచేఁ బనిచేయుటలేదు. మనమేమిచేసిన నది జడమై తనంతటఁ దాజరుగుచున్నట్లుతోఁచును. క్రియారూపకమగు మన చిత్తజ్ఞానముల ప్రేరేపణలేకనే తనంతటఁ బనిచేయుచున్నట్లు కనుపించును. లేక భావములు గలిగినయెడల నిరంతరమునటులనే యదికూడ తనంతటనే సంభవించును. శరీరవ్యాపారమునటులనే చేష్టచేతలలో స్వభావముచేయురీతిని చిత్తప్రేరేపణలేకనే జరుగుచుండును. కారణమేమనగా నీయాత్మ చలనశూన్యమైనది. తాను ద్రష్టయై జరుగనిచ్చుచున్న వ్యాపారమునందు కలుగఁజేసుకొనదు. ఈయాత్మ సర్వమున్న యర్థమేమనగా నచలమై సర్వరూపనామములుగల యనంతద్వితీయమనుటే.

దేనియందు జ్ఞానము (చిత్) పనిచేయక ప్రశాంతమునొంది సత్ గా నొక్క శుద్ధవ్యక్తియందుఁ దదేకాగ్రతనొంది, సృష్టిముఖమై పనిచేయకుండునో యట్టి శుద్ధస్వకీయస్థితిని మనస్సు ప్రత్యేకము తెలుసుకొనుటే యీజ్ఞానమునకు మూలము. భిన్నత్వశూన్యమగు నేకస్వవ్యక్తియందున దాని జ్ఞానభాగము (చిత్) ప్రశాంతమొందినది. మార్పులేని యచలవ్యక్తియందున దానిసత్తభాగము స్థిమితమొందినది. కాని యది నామరూపముల నెరుగుచునేయున్నది. విధానమొనఁగుచున్నది. ఈవిధానమాత్మవలనఁ గలుగుచున్నట్లు కనుపించదు. దాని యంతఃస్ఫూర్తమగు నేదో స్వశక్తిచే నడచుచున్నట్లు కనుపించును. ఆత్మయందుఁ బ్రతిఫలించునట్లు తోఁచును. దీని యర్థమేమనగా మానసపురుషుఁడు గాఢమగు నేకాగ్రతచేత శక్తియుక్తమగు జ్ఞాన

భాగమును త్యజించినాఁడని. సత్యత్వమునకు దూరమైనాఁడు. అంతేకాక నన్యాఁజారశక్యము కాని గోడకట్టినాఁడు. ప్రశాంత బ్రహ్మమునకును క్రియాబ్రహ్మమునకును మధ్య గొప్పయంతరాయము నిర్మింపఁబడినది. ఆయంతరాయమునకు నటునిటు రెండుబ్రహ్మములు నిలిచియున్నవి. ఒకదానికొకటి కనుపించుచున్నవి. కానిసంబంధానురాగ సామీప్యములులేకున్నవి. కాబట్టి క్రియాశూన్యబ్రహ్మమునకు సహజ స్వభావమే క్రియాశూన్య స్వభావముగానే తోఁచును. సహజ క్రియలు తనలో లేక శూన్యముగాను విధానములు జడములుగాను (mechanical) తోఁచుచున్నవి. ఇట్టి స్థితియొక్క జ్ఞానమే ప్రాచీన సాంఖ్యశాస్త్రమునకు మూలము. పురుషుఁడు జ్ఞానస్వరూపుఁడు క్రియాశూన్యుఁడు పనిచేయనివాఁడు శుద్ధశూన్యుఁడు. ప్రకృతి (స్వభావస్వరూపుఁడు) మనోవ్యక్తులు సహా క్రియాత్మకము మాత్రమేకాదు. అదియుకాని పురుషుని యందు ప్రతిబింబించును. ప్రతిబింబముతో కేవలము పురుషుఁడు జ్ఞానప్రకాశమును దానికి కలిగించుచున్నాఁడు. దానితో నేకీభావమునందున్నాఁడనని పురుషుఁడు తెలుసుకొన్నప్పుడు ప్రకృతివ్యాపారచేష్టాక్షేపణనుండి ప్రకృతివేఱుగా విడిపించుకొనునని సాంఖ్యులు చెప్పుచున్నారు. అట్లైతే వేదాంతాభిప్రాయమునకు మూలమగుచున్నది. క్రియాశూన్యముగు బ్రహ్మమే యద్వితీయ సత్యత్వమనియుఁ దక్కినవంతయు మనోభ్రమచే దానియందు నామరూపములుగా నధ్యారోపణ చేయఁబడినదనియు నాభ్రమనుండి బాహ్యముక్త సరియైన జ్ఞానమువల్ల నధ్యారోపణనిరాకరణవల్లను తొలఁగుచున్నదనియు వేదాంతుల యభిప్రాయము. సాంఖ్యవేదాంతమతములు మాటకు మట్టుకు భిన్నముగాఁ దోఁచుచున్నవి కాని నిజమునకవి రెండొకే జ్ఞానానుభవముపై నేర్పడినవిషయములే.

అనుభవములతోఁ దృష్టి పొందినయెడల నీప్రపంచవిషయమై
రెండు సంబంధములు సాధ్యమైయుండును. ఈప్రపంచవిలాసమునకుఁ
గ్రియాశూన్యులమై సాక్షిభూతులమై యుండవలయును. లేదా వ్యక్తి
యందుఁ బాలుగొనకఁ గేవలము దివ్యవిలాసముచే జడత్వమందుఁ
బనిచేయవలెను. మొదటిసంబంధమందు మనము చేయునది యేమన
గాఁ గ్రియాశబ్దశూన్యమగు బ్రహ్మముయొక్క నిష్క్రియత్వమున
కు సాధ్యమైనంత పరిపూర్ణ సామీప్యముండవలెను. మన మనస్సు
నుఁ బ్రశాంతపరచితిమి. యోచనయొక్కపనిని హృదయముయొక్క
కల్లోలము ను లేకుండఁ జేసితిమి. పూర్ణమగు యంతఃస్థిమిత శాంతత్వ
ము జెందితిమి. ప్రాణదేహములయొక్క జడవ్యాపారమును స్థిమిత
ముండఁజేయుటకుఁ బ్రయత్నించవలెను. దానిని సాధ్యమయినంత స్వ
ల్పస్థితికిఁ దెచ్చి పూర్తిగా లేకుండునట్లు చేయవలసియున్నది. జీవిత
మును నిరాకరించు సన్న్యాసయోగముయొక్క తుదిభావమిదియే. స్ప
ష్టముగా మన యుద్దేశ్యమిది కాదు. రెండవసంబంధముచేతఁ బైకి
పూర్ణవ్యాపారములు జరుగుచుండును. లోన క్రియాశూన్యత ప్ర
శాంతమ మనస్కము రాగరహితత్వము చిత్తసంకల్ప శూన్యత్వము
లుండును.

సాధారణమానసమునకిది సాధ్యమౌతోచదు. రాగములఁబట్టి
కోరికలేనిక్రియను భావించలేము. బుద్ధిరీత్యా యోచనగలభావము జ్ఞా
నముగల యుద్దేశ్యము శక్తినిచ్చు చిత్తములేకుండ క్రియనుభావించలే
దు. కాని నిజమునకు మనయొక్కకర్మలలోఁ బెక్కుభాగము స్థావర
జంగముల యావత్తుకర్మలవిషయములేకనే జడప్రేరేపణమున జరు
గుచున్నవి. కేవల స్థూలప్రాణవ్యాపారమునకే యిదిసాధ్యముకాని
మాటలాడుట వ్రాయుట బుద్ధికిసంబంధించిన యావత్తుమానుమ

కార్యములు మొదలగు భావోద్వేగముల గూర్చిన మనోవ్యాపారము నకు సంబంధించిన సకలస్మృతులును గాని చెప్పవచ్చును. కాని యది నిజముకాదని మనము మనస్స్వభావమునుగూర్చి యొలవాట్లు దాటి ముందుకి వెళ్ళినకొలది మనకు తెలియవచ్చును. దానికి బనిచేయుచు న్నట్లు కనపించు కర్తయొక్క భావచిత్తములయందు వ్యక్తిలేని యోగములు జరిగించుచున్నవని క్రొత్తకాలపు కీర్తిగల మానసశాస్త్ర (Psychological) పరిశోధనలను గని పెట్టుచున్నవి. మన జ్ఞానేంద్రియము కర్మేంద్రియములు మనవి కాని భావచిత్తముల కుపకరణములుగ నున్నవి. మాటలాడుట సహితమట్టిదే.

నిశ్చయముగా వెలుపలకు చేయబడు కార్యమును ప్రేరేపించునది తెలివిగలచిత్తము. అది కర్తయొక్క వ్యక్తిగత చిత్తమైయుండనక్కరలేదు. ప్రస్తుతము చెప్పబడిన మానసశాస్త్రసిద్ధాంతములలో గొన్నిటియందింద్రియములు మనుష్యునియొక్క యితర చిత్తవ్యక్తులైయున్నవి. వానిలో మనకిరాని యంతరంగ ప్రదేశములో నుండెడు (Sub-conscience) మానసముయొక్క ప్రదేశాలలో తెలియుచున్నది. కాని కేవల యింద్రియవ్యాపారమును నియోగస్థితియందు సంతరయాత్ర స్థానములనుండి పనిచేయునది బ్రహ్మాండవ్యక్తి స్వభావచిత్తము. అది వృక్షాదులలో మృగపదార్థములలో జడమై పనిచేయుచున్నది. ఇప్పుడు వ్యక్తిగల నాగరికములగు ప్రాణియుక్తమగు సాధనముచే పనిచేయుచున్నది. ఇప్పుడు దానికి శేషముకలదు. ఆస్థితిలోనుండి మాట్లాడుట వ్రాయుట మొదలగు వ్యాపారములు శక్తియుక్తములై పరిశోధమానములై యుక్తియుక్తములై తప్పులేనివై మనుజుడు తన ప్రాచ్యపుసాధారణస్థితిలో నున్నప్పుటికంటె విశేషశక్తిసామర్థ్యములు కలిగియున్నవి. కాని యతండు

చూచుచునేయుండును. తనకుఁగలుగుచున్న భావములను భావించుట లేదు. అదిచేయుపనులఁ గనుపెట్టుచున్నాఁడు. కాని తనద్వారా పని చేయుచున్న చిత్తముతోఁ జాలుగాఁడు. శక్తులకు సాక్షిగానుండు నుగాని తనద్వారా పనిచేయుచున్నశక్తులఁ దనవని చెప్పకొనఁడు. ఈవిషయము సాధారణ వస్తుధర్మములకు మించిన విపరీతకార్యము కాదు. జడముగా పైకికనుపించు భౌతికకార్యమునందు రహస్యము గా పనిచేయు బ్రహ్మాండ చిత్తవ్యక్తులయొక్క పూర్ణవ్యాపకము మనము చూచుటలేదా ? ప్రశాంతి నొందిన యోగిమూలముగాని బ్రహ్మాండచిత్తవస్తువులు పనిచేయుచున్నవి. ఆ యోగి తన యజ్ఞాన స్వకీయచిత్తవ్యక్తులచే నాపనిఁ గట్టుపెట్టఁడు. వాఁడు నిశ్శబ్దబ్రహ్మమందు నివసించును. స్వభావసిద్ధముగు సాధనములద్వారా క్రియాబ్రహ్మమును బనిచేయనిచ్చుచున్నాఁడు. బ్రహ్మాండశక్తి జ్ఞాననిర్మాణముల తావలిదై యంగీకరించుచున్నాఁడు.

ఒకటితో నొకటికి సంబంధములేని యీయంతరప్రశాంత బహిర్వ్యాపారస్థితే విజ్ఞానస్వాతంత్ర్య మనఁబడుచున్నది. పనిచేయుచున్నను యోగి పనిచేయఁడని గీతచెప్పుచున్నది. ఎందుచేతననఁగాఁ బనిచేయునది యోగికాదు. ఈశ్వరునిచేఁ బ్రేరేపింపఁబడిన సర్వవ్యాపకస్వభావమే పనిచేయునది. కాబట్టి యోగి తనకర్మలకు బాధ్యుఁడుకాఁడు. అతనిమనస్సునందట్టి యంకురములుండనివ్వవు. అతని జీవునియందట్టి చిహ్నములుండనివ్వవు. అవి యదృశ్యములగుచున్నవి. నశించి పోవుచున్నవి. కార్యరూపమునఁ బరిణమించి నశించునేగాని యఖండపరమాత్మునిగాని మార్పులేని జీవాత్మనుగాని యెంతమాత్రమంటవు. కాబట్టి పైకెత్తఁబడినజీవుఁడు ప్రపంచముతో సంబంధము పెట్టుకొనదలచినయెడల యట్టిస్థితికి రావలయును. వికల్పములేని

శుద్ధత్వము పరిశాంతత్వ మాంతరనిష్క్రియత్వము బ్రహ్మాండశక్తి వివేకములచే నిర్ణయింపఁబడు బహిర్వ్యాపారము కలిగియుండవలె ను. గీత చెప్పినట్లుగా కర్మబద్ధుఁడుగాక కర్మలచే బంధింపఁబడకుండవ లెను. కర్మయోగమునందిదివరకు మేము చెప్పినట్లు యాంతరనిష్క్రి యత్వమువలన నేర్పడిన బహిర్వ్యాపారత్వము కలిగియుండవలెను.

మనమిప్పటికి తెలిసికొన్న జ్ఞానస్థితియందు పరిపూర్ణత్వ ము కలుగలేదు. క్రియా నిష్క్రియబ్రహ్మముల కలసియుండినను గ లుగలేదు. నిశ్చలబ్రహ్మత్వము విడువకుండ మనమింకను వ్యక్తితో క్రియాబ్రహ్మ స్వాధీనమొందవలెను. అంతరనిశ్చలపరిశాంతత్వ శాం తులఁ బునాదిగా నుంచుకొనవలెను. కాని క్రియాబ్రహ్మముయొక్క క్రియలకు వెలియగుటకు బదులుగా వానియందు సర్వసమానమైన యానందమును బొందవలెను. మన స్వాతంత్ర్యము పరిశాంతము పోవునను భయముతోఁ గర్మలయందుఁ జొలుపొనుటను నిషేధిం చుటకన్న సృష్టియొక్క పనిచేయుచున్నను దన నిజపరిశాంతత్వమున కుఁ గళంకములేని క్రియాబ్రహ్మమును వ్యక్తితోఁ బొందవలెను. భగవంతుఁడు సృష్టిముఖమై పనిచేయుచున్న నాపనులచేబంధింపబడి స్వాతంత్ర్యమును గోలుపోవుటలేదు.

"సత్" స్థితియందు మానసికపురుషుఁడు సత్సందు మా త్రమే యేకాగ్రతనొందుటచే నిష్క్రియ కలుగుచున్నది. అప్పుడుపుట్టు నిష్క్రియత్వమునందు నానందపరిశాంతములను లీనమగుచున్నది. కాని మానసపురుషుఁడు శక్తిచిత్తములుగాఁ బరిణమించుచిత్తపు సం తోషముగాఁ బరిణమించు నానందమునుసహితము బొందవలెను. ఇచ్చట యొకప్రమాదముకలదు. శక్తి జ్ఞానమును వశపరచుకొనుటకు బదులుగా దానిలో నతివేగముగా మనస్సుపడిపోవుచున్నది. సాధా

రణమునుజూచి మనోస్థితి యెట్టిదనగా స్వభావమునకు దిక్కులిగాఢముగా నశించుచున్నది. అట్టిపతనమువల్ల శరీర ప్రాణమానసిక వృత్తులం సమస్థితియనియు వానినివిడిచి నిష్క్రియత్వమొందుట శూన్యత్వమునకు సమీపించుటేయనియు భావించుచున్నాఁడు. క్రియాబ్రహ్మముయొక్క విలాసములందు వాఁడు పరిగణించుచున్నాఁడు. పనిచేయుచున్న యాత్మయందుమాత్రమే పూర్తిగానేకాగ్రతఁజెందిన ప్రశాంతజీవునకు సమస్తకార్యములు నానురూపములై యున్నవి కాని వానికార్యములే సత్యములై తోఁచుచున్నవి. ఆత్మ కేవల సాక్షిమాత్రమై దోఁచుచున్నది. ఒకదానియందుఁ గ్రియాశూన్యబ్రహ్మము క్రియాబ్రహ్మమునకు విలక్షణముగానుండి దానిజ్ఞానమందుఁ బాలుగొనుటలేదు. రెండవదానియందుఁ గ్రియాబ్రహ్మము నిష్క్రియాబ్రహ్మమునకు విలక్షణమై దాని జ్ఞానమందుఁ పాలుగొనుటలేదు. తన జ్ఞానమైనను బూర్తిగా నొందుటలేదు. ఈప్రత్యేకత్వమందొకటికొకటి సమాస్థితి. ఆత్మస్వాధీనరహితమై జడరూపముగు తమస్సుగాఁ దోఁచుచుండును. కాని వస్తుసారమొకపర్యాయము పూర్తిగా రుచిజూచినట్టియు, నిశ్శబ్దబ్రహ్మము యొక్క ప్రశాంతత్వమునుఁ బూర్తిగా బరిశీలించినట్టియు సాధకుఁడాయాత్మజ్ఞాన రహితమై ప్రశాంతినిపోగొట్టు నీస్థితితోను దృప్తిపొందఁడు. మానసప్రాణదేహ వ్యష్టివ్యాపారములందుఁ దిరిగి వాఁడుప్రవేశించుటకు సమ్మతింపఁడు. ఆకస్మాలమందును యజ్ఞానమందును బోరఁబడుటకిష్టపడఁడు. క్రొత్త స్థితిని చేసిని వాఁడుపొందినను దన నిజమాత్మజ్ఞానమునకును యాత్మానందమునకును యాత్మవశీకరణమునకును యావశ్యకమని తాను యిదివరకు నమ్మినదానివల్ల యాస్థితికలిగినయెడల దానితోఁ దృప్తి నొందుచున్నాఁడు.

ప్రపంచవ్యాపారముతోఁ దిరిగి యతఁడు సంబంధము పెట్టుకొనుటకుఁ బ్రయత్నించినయెడల వెనుకటి మనోవ్యాపారములోనికి తాత్కాలికముగానో కొంతమట్టుకో పైపైనఁ బ్రవేశించుటకు నవకాశముండకనుండును. ఈపునరావృత్తి రాకుండఁ జేసుకొనుటకు లేక వచ్చిన నిరాకరించుటకు సచ్చిదానందత్వమును గట్టిగాఁబట్టుకొనవలెను. అనంతాద్వితీయునియొక్క జ్ఞానము ననంత బాహ్యతత్త్వవ్యాపారములోనికి వ్యాపింపఁజేయవలెను. సమస్తవస్తువులయందున్న యద్వితీయబ్రహ్మముపై యేకాగ్రతనొంది యాతనిని జ్ఞానశక్తిగాను జ్ఞానముయొక్క శుద్ధవ్యక్తిగాను దెలుసుకొనవలెను. చిత్రమగువస్తుసారమందేగాక వస్తురూప బాహ్యతత్త్వమందు సహితము నాత్మజ్ఞానమును సమస్తమును గలిగియుండుటే గాక నిర్మాణజ్ఞానముచే సమస్తమగుట సహితమాత్మను సమస్తముగాఁ దెలుసుకొనుటే తరువాతమెట్టు. ఈజ్ఞానమువచ్చినకొలది జ్ఞానస్థితి దానిపొందవలసిన నానార్థము మారుచున్నది. నామరూపములుగలిగి ప్రకృతిమూర్త్యులతోఁ జాలుగొనక వానిని తనలోఁ గలిగియున్న యఖండాత్మకుఁడుగాఁ దత్త్వమందఖండస్థానస్థితియు, ముఖ్యస్థితిమందు మూర్త్యుత్పత్తియు మానసమునకు నామరూపములుగాఁ దోఁచి యీసమస్తస్థిత్యానుభవమును కలిగి యగుచున్నట్టియు నాత్మయొక్క జ్ఞానముండవలెను. మనోస్థూల నిర్మాణములన్నియు పురుషునియందుఁ బ్రతిఫలించు నాదానము లేగాక వెనుకటి బ్రహ్మము, యాత్మజ్ఞానవంతుండు మూలపదార్థమగుచున్నాఁడో వేటికి నిర్మాణపదార్థమగుచున్నాఁడో యా సత్యమగు రూపములే యగుచున్నవి. రూపమునకుఁ గలనామము కేవలము మనోకల్పితమే కాదు. దానికివెనుక నామము నుధరించిన జ్ఞానవంతుఁడగువాని శక్తికలదు. బ్రహ్మముయొక్క

స్వకీయమగు నిజానుభవముకలదు. అయినను దాని మార్పులయం దద్వితీయముగాను, స్వతంత్రముగాను, వానికిపైదిగాను యది యుం డును. నామరూపముల యధ్యారోపణగల సత్యత్వజ్ఞానమునకు బదు లుగా నిసంతతస్థితులనొందుచున్న నిత్యుఁడను జ్ఞానము రావలయును. యోగియొక్క జ్ఞానమునకు సమస్తస్థితు లాత్మయొక్క భావనారూప ములుగా తనయొక్క సర్వవ్యాపకస్థితియందు కలిగి తనతోనేకమై తనకన్న వేరుకాని జీవరూపములగుచున్నవి. జీవజీవితము యావత్తు మానసిక ప్రాణ దేహస్థితియావత్తు దానికి విభజింప శక్యముకాని యొక వ్యాపారముగాఁదోచును. యెల్లప్పుడు సమానమైయున్నవాని యొక్క కర్మగాఁదోచును. అఖండస్థితిగాను ఖండముగాను రెండు వైపులగల స్వరూపముగాఁ దెలియవచ్చును. ఇది మనస్థితియొక్క సర్వాధారితత్వమని గ్రహించఁబడుచున్నది.

సంపూర్ణము.